# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

OFFICIAL REPORT

*Eighty-sixth day of the first Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 19th March, 1968.

The House met at Half-past-Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS.

### INDO-JAPANESE AGRICULTURAL FARM EXPERTS

1646—

* 4724 Q.—Sri K. Prabhakara Rao (Bapatla) :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) when did the Indo-Japanese Agricultural Farm expert arrive at Bapatla and what is the purpose of their visit and what is the total amount of expenditure involved in the project or scheme for which they came and what is the State's proportion of costs in the same;

(b) what are the objects and purposes for which this venture was taken up and have they been fulfilled, and

(c) whether it is a fact that they are due to leave in May 1968 and no advantage has been taken either by the Agriculture Department or the Agriculture College or any ryot in the State; and

(d) if so, the reasons therefor ?

The Minister for Agriculture (Sri P. Thimma Reddy) :—(a) The Indo-Japanese Agricultural Farm Experts arrived at Bapatla on 24-12-1967 to visit the farm and had discussions regarding the future programme of the farm.

The following expenditure was incurred on the project during the three years of its existences.

| Year | | Expenditure incurred. Rs. |
|---|---|---|
| 1965–66 | | 47 894–45 |
| 1966–67 | | 49,463–'0 |
| 1967–68 | (upto 31–1–68) | 41,315–71 |
| | Total: | 1,38,673–66 |

In addition, a sum of Rs. 3,71,312 was spent on non-recurring items of expenditure like construction works, machinery etc. the Government of Japan has borne the cost of services of the Japanese staff, machinery, equipment, tools, spare parts and other materials required for the establishment and operation of the Farm while the State Government have borne the cost of the farm staff, supply and replacement of machinary wherever necessary, requisite buildings and farm site and suitably furnished accommodation for the Japanese staff and their families.

(b) The venture was taken up for the purpose of demonstration of new agricultural techniques in paddy cultivation by Japanese technicions and for the use of improved agricultural machinery and implements operated by manuel, animal and machine power with a view to assess their suitability and acceptability under Iddian conditions. It is reported by the Andhra Pradesh Agricultural University that the Farm did not fulfill the objectives for which it was started.

(c) and (d) The present agreement with the Government of Japan regarding the Indo-Japanese Agricultural Demonstration Farm Bapatla expires in May, '968. The A. P. Agricultural University which is in charge of the Farm considers that the primary objectives for which the Farm was started can be fulfilled by its own technicians already trained in Japanese methods of cultivation in Japan for varying periods The A P. Agricultural University put up on integrated proposal with the Japanese Farm Experts suggest ng a revised pattern where in the Farm would be managed by Indian personal supported by one or two Japansese technicians and would serve more as an extension-*cum*-demonstration centre for farmers training and have an attached workshop, so that the Japanese emplment, could be tested and redesigned to out the Indian conditions. These proposals have not been accepted by the Japanese Farm Experts and hence the discontinuance of the Farm.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—అధ్యక్షా! ఒక లక్ష 20 వేలో, 30 వేలో ఖర్చుపెట్టాము. ఆ demonstration farm లో వారు పండించిన paddy ఎంత? ఆ ప్రక్కనవున్న పొలములో పండిన paddy ఎంత?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఎంతసేపూ తూకాలు, కొలతలు వేసుకొంటే కాదు. కొన్ని methods వున్నవి. భూమిలో పంటవేసేదానికి మానవ ప్రయత్నము కాని పండేదానికి మానవయత్నము కాదని మనవిచేస్తున్నాను. వారు కొన్ని implements తెచ్చి చూపించారు. మన implements ను

కొంచెము బాగుచేసేదానికి కొన్ని పద్ధతులున్నవి De-irrigation అనేది వుంది. మనకు irrigation తెలుసును కాని పొలములో నీరుతీస్తే దాని ప్రయోజనము ఏమిటనేది మనకు అనుభవము లేదు. దీనిలో కొత్త పద్ధతులు ఇక్కడ ప్రవేశ పెట్టారు. This is a demonstrations research observation comparison farm కాని ఈ farm లో ఎన్ని బస్తాలు yield వచ్చినది అనేది ప్రశ్న కాదు. ఫలితాలు నిదానముగా తెలుస్తాయి.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—అధ్యక్షా ! వారు కొత్త రకమైన implements తెచ్చారు అన్నారు. వాటిని మనకు వదిలిపెట్టి పోయారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అవి ఇక్కడనే వుంటాయి అవి training కి, demonstration కి ఉపయోగించుకోవచ్చు అని చెప్పారు. రాజేంద్రనగర్ తీసుకు వచ్చి చూపిస్తారు. మంచిది అనుకొన్నట్లుగా వుంటే వినేదానికంటె, చదివే దానికంటె next meeting time లో వాటిని చూడడం మంచిది.

Sri A. Madhava Rao (Nellore) :—What are the objectives of this farm and why did it fail and why it could not come up to the expectations.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—Objects ఏమీ లేవు. కొత్త పద్ధతులు మన దేశానికి ఎట్లా adopt చేసుకొనడానికి వీలు వుంటుంది అనేది పాయింటు. ఒకరిద్దరు జపానుపోయి చూసివచ్చేదానికంటే బాపట్లలో వ్యవసాయ కళాశాల వున్నది students, staff, రైతులు చూసేదానికి వీలు వుంటుంది అని బాపట్లలో పెట్టారు. మనము అనుసరించతగ్గ విధానాలు కొన్ని వున్నవి.

Sri A. Madhava Rao:—What are the reasons for failure ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—Failure ఏమీ లేదు. I said 'for continuation'. We said we did not want in the manner in which it was done.

శ్రీ ఎ. మాధవరావు :—మన expectations ప్రకారము ఫలితాలు రాలేదని, fail అయినది అని చెప్పారు. ఏయే కారణాలవలన fail అయినదో చెబుతారా ?

Sri P. Timma Reddy :—I said "did not fufill the objectives for which it was started". I did not say 'failure'. చదివేదానికంటే, వినేదానికంటె అక్కడకుపోయిచూస్తే వ్యవసాయము బాగా తెలుస్తుంది. జపానువారు చెప్పినదానిలో కొన్ని మనము అనుసరించ తగ్గ పద్ధతులున్నవి. కొన్ని మనకు అసాధ్యమైనవి వున్నవి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అధ్యక్షా ! తూకము వేసు కొంటే సరిపోదు అన్నారు. రీసెర్చిద్వారా కనుక్కొన్న కొత్త పద్ధతులు మన దేశములో ప్రవేశపెట్టారన్నారు. ఆ పద్ధతులు ముఖ్యమైనవి తెలవిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—చాల వుంటాయి. చెప్పేదానికి వీలు వుండదు. Cultural practices అనేవి weeding దగ్గరనుంచి వున్నవి. మనకు నీరు 4

అంగుళాలు, 5 అంగుళాలు పెట్టే అలవాటు, ఎంత నీరు పెడితే పొలానికి మంచిది ఏ వయస్సులో ఎంత నీరుపెడితే మంచిది అనేది తెలుసుకోవచ్చు. త్రైచుంగ్ నేటివ్ heavy irrigation అయితే కుళ్ళిపోతుంది, light irrigation, dry irrigation అయితే పండుతుంది. These are all cultural practices వారి మెషీన్సు వున్నవి. ప్రపంచంలో అనేక దేశాలు అనేకవిధాలుగా thrashing కి, మిగతా పనులకు వాడడము జరుగుతున్నది. జపానునుంచి కొన్ని implements తీసుకువచ్చారు. మన అవసరాలకు ఎలాంటి implements పెట్టుకొంటే బాగుంటుందని compare చేసుకోనేదానికి పనికివచ్చినది. There is some benifit with that farm. వారు కొంతమందె వుంటే మనవారు నడుపుకొంటారని. ఇంత పెద్దస్థాయిలో అవసరములేదని అంటే అది సాధ్యముకాదని వారు అన్నారు. "అయితే మేమే చేసుకొంటాము మీరు పొండి" అని చెప్పాము.

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) :— ఇటువంటి కేంద్రీకృత పరిశోధనా విధానాన్ని అనకాపల్లి పరిశోధనా కేంద్రానికి విస్తరించే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇప్పుడు షుగర్ కేన్ పరిశోధన జరుగుతున్నది. వన్ ఆఫ్ అవర్ బిగ్ సెంటర్స్ ఫర్ రిసెర్చ్. ఏమి జరుగుతున్నదో దగ్గర వుండేవారు చూస్తూవుండండి. లోపం వుంటే నాకు చెప్పండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :—మూడు సంవత్సరాల్లో లక్షా 38 వేలు ఖర్చు పెట్టారన్నారు. ఇంత ఖర్చు పెట్టిన తరువాత రైతులు నేర్చుకొని అమలు జరిపారా, ఫలితాలు ఏమైనా కన్పించాయా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ప్రభాకరరావుగారు, నేను ఫారమ్‌ను చూశాము. మనరైతులు చూశారు. కొంత ప్రయోజనకారిగా వుంది, కొంత బాగానే వుందన్నారు. కొంత బాగా లేదన్నారు. కొన్ని వారికి నచ్చలేదు. ఇంకా ప్రారంభ దశలో వున్నాము కాబట్టి అర్థం కాని విషయాలు వుంటాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : —ప్రభాకరరావుగారు అసంతృప్తితోనే ఈ ప్రశ్న వేశారు. మొన్న కాల్ ఎటెన్షన్ వచ్చినప్పుడు లేకపోయానే అనే అనుకొన్నారు. జపాన్ కల్టివేషన్ చౌకగా జరుగుతుంది, ఎక్కువ వస్తుంది కాని అమెరికా ప్రాతినిధ్యం పోతుంది కాబట్టి వారు ఎత్తిపారేయమంటే ఎత్తిపారేస్తారా ?

శ్రీ పి తిమ్మారెడ్డి :—దానివల్ల ప్రయోజనం వుంది కాబట్టే ప్రభాకర రావుగారు వుంటే బాగుంటుందన్నారు కాని వారు కోరిన తీరు ప్రకారం కంటిన్యూ చేయటానికి వీలులేదని ఎగ్రికల్చరల్ యూనివర్సిటివారి అభిప్రాయం, ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం. దానిగురించి జనవరిలో ఢిల్లీలో మాట్లాడారు. వారి దగ్గర ఆలోచనలు కుదరక మాకు ఇది చాలు. మేము చేసుకొంటాము అన్నారు. ప్రయోజనం వుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అమెరికా ఎగ్రికల్చరల్ పాట్రన్ ఇక్కడ వుంచాలి, ఇతర దేశాల పాట్రన్ వుంచకూడదు, జపాన్ చౌకగా వస్తుంది, ఎక్కువ ప్రొడక్షన్ వస్తుంది, అయినా అమెరికా కాంపిటీషన్ వుంది కనుక ఇది తీసేయాలని ఎక్స్‌పర్ట్స్‌ను అడిగే తీసేశారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—కొన్ని పేర్లు చెబితే కొందరికి ఎలర్జి వచ్చేట్లు వుంది........

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మాకు ఎలర్జి వస్తే వారికి ఆప్యాయత వస్తుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—మన దేశంలో రష్యావి వున్నాయి, అమెరికావి వున్నాయి, జపాన్‌వి వున్నాయి. ఏ దేశం నుండి అయినా శాస్త్రీయంగా, టెక్నికల్‌గా, ఆర్థికంగా మన దేశానికి ఉపయోగపడే ఆలోచనలు కాని, సహాయం కాని తీసికొంటామని చెప్పారు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్లు):—జపనీస్ పద్ధతి చాలాచోట్ల చేస్తున్నారు, దానివల్ల ఎక్కువ ఈల్డ్స్ వచ్చిన పరిస్థితులు వున్నాయా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—కొన్నిచోట్ల మంచి ఈల్డ్స్ వచ్చాయి. నీరు, క్లయిమేట్, ఎరువు పెట్టుబడి, అన్నిటికంటె ప్రధానమైనది మనిషి, మనిషి ఉత్సాహం ఇవన్నీ వుంటే కాని ఒకటి లోపించినా పోతూవుంటాయి.

డాక్టర్ టి. ఎస్. మూర్తి:—ఇవన్నీ వున్నప్పుడు జపనీస్ మెథడ్ ఎందుకు? ఏ మెథడ్ అయినా పనికివస్తుందికదా.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—జపనీస్ మెథడ్‌లో కొన్ని బాగున్నాయి.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ):—మనం చేసే ప్రయోగంలో భూమి మనది, విత్తనం చైనాది త్రైచింగ్ నేటివ్ ఇంప్లిమెంట్స్ జపాన్‌వారివి. ఈ పద్ధతిలోనా మన పురాతనమైన వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఎక్కడ నుండి ఏవి వచ్చినా మనం అనుసరించాలి. మనం వున్నాము. మనం భారతీయులం, వేషం పాశ్చాత్యవేషం. ఆలోచన ఇంకో దేశం. సిద్ధాంతాలు ఎందుకూ పనికి రానివి, ఏం చేస్తాం?

శ్రీ డి. వెంకటేశం (కుప్పం):—ఇండో జపనీస్ ఎగ్రికల్చర్ ఫారమ్ లాగా అమెరికన్ పీస్ కోర్స్ అని వ్యవసాయాభివృద్ధి కోసం పని చేస్తున్నాయి. వాటి ద్వారా కూడా వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పటం జరిగిందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—నా దగ్గర వివరాలు లేవు. నాగార్జునసాగర్ వద్ద భూమికి సంబంధించి రిక్లమేషన్‌లో సాయిల్ కన్జర్వేషన్ పని జరుగుతున్నది. ఇంకా కొన్నిచోట్ల పని జరుగుతున్నది. I will try to get it.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం):—జపాన్ వ్యవసాయ పద్ధతికి మూడు సంవత్సరాల ట్రయినింగ్ అక్కడ పెట్టారు. అక్కడ మన ఆఫీసర్లు ఎంతమంది నేర్చుకొన్నారు? ప్రతి జిల్లాలోనూ ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— మన ఆఫీసర్లు కొంతమంది వున్నారు. సీనియర్ ఆఫీసర్స్, జూనియర్ ఆఫీసర్స్ వున్నారు. ఇకముందు రాజేంద్రనగర్‌లో వుండే విద్యార్థులు వైట డిమాన్‌స్ట్రేట్ చేస్తారు.

PEPPER CULTIVATION

1647—

* 2885 Q.—Sri P. O. Satyanarayana Raju (Yemmiganur) :—Will the hon Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that Pepper cultivation has been introduced in our State ;

(b) if so, the places where it has been introduced :

(c) the expenditure incurred for it during 1966-67; and

(d) the yield during the year 1966-67 ?

Sri P. Thimma Reddy:—(a) No, Sir.

(b), (c) and (d) Do not arise.

NYAYA PANCHAYATS

1648—

* 5206 Q.—Sarvasri P. Subbaiah (Yerragondipalem), K. Govinda Rao and S. Vemayya (Sarvepalli) :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether the Government propose to constitute "Nyaya Panchayats" in accordance with the Andhra Pradesh Gram Panchayats Act, 1964; and

(b) if so, when, and if not, the reasons therefor ?

The Minister for Panchayati Raj (Sri T. Ramaswamy) :—(a) Yes, Sir.

(b) As the constitution of Nyaya Panchayats involves huge expenditure they will be established as soon as the difficult ways and means position of the Government cases

శ్రీ కె. గోవిందరావు :— కొన్నిచోట్ల ప్రారంభం కాబడి ఫంక్షన్ చేస్తున్నాయి. అవి చూడవచ్చు కదా.

శ్రీ టి. రామస్వామి :—ఇప్పుడు ఆంధ్రలో కొన్నిచోట్ల పని చేస్తున్నాయి న్యాయ పంచాయితీలు అని కాకుండా ఆ పవర్స్ వున్న విలేజ్ కోర్ట్స్ వున్నాయి, మనకు ఎక్స్‌పీరియన్స్ వుంది.

శ్రీ సి. వి. కె. రావు :—ఇప్పుడు వుండేవి అన్యాయ పంచాయితీలా?

మిస్టర్ స్పీకర్ :— మిగిలిన సంస్థలు అన్నీ అన్యాయపు సంస్థలు అయితే ఇవి కూడా అన్యాయాలే.

శ్రీ ఎస్. వేమయ్య :—కనీసం జిల్లాకు ఒకటి రెండు ప్రారంభించవచ్చు. విలేజ్ కోర్ట్స్ ఫంక్షన్ ఎలా వున్నది.

శ్రీ టి. రామస్వామి :—దానికి నాల్గవ ప్రణాళికలో 6 కోట్ల రూపాయ లవుతుందని అంచనా. ఒక గుమాస్తా, ఆఫీసు ప్యూను వుండాలి, స్టేషనరీ వుండాలి లెక్కవేస్తే ఇంచుమించు 6 కోట్లు అవుతుందని అంచనా తేలింది. విలేజ్ కోర్ట్సు బాగా పని చేస్తున్నాయి.

శ్రీ డి. వేంకటేశం :—గ్రామ పంచాయితీ అధ్యక్షున్ని ఆనరరీ చేస్తే ఎక్స్‌పెన్డిచర్ ఎందుకు అవుతుంది? దానిలో మెంబర్సు ఎవరు?

శ్రీ టి. రామస్వామి :—న్యాయ పంచాయితీలో ఫర్ గ్రూప్ ఆఫ్ నాట్ మోర్ దాన్ 5 అండ్ నాట్ లెస్ దాన్ 3 విలేజస్‌కు ఏర్పాటు చేయాలని యాక్టులో వుంది. For a group of not more than 5 and not less than 3 villages one member to be elected from the gram panchayat of every village from among the following members of the gram panchayat other than Sarpanch thereof of other persons residing in the village who are not disqualified; one scheduled caste member and one scheduled tribe member.

శ్రీ డి. వెంకటేశం:-ఎక్స్‌పెన్డిచర్ అనేది ఎరైజ్ కాదని నా పాయింటు.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :—న్యాయ పంచాయితీలు ఏర్పాటు చేయటానికి డబ్బు అవుతుందంటున్నారు. నాలుగైదు పంచాయితీలు కలిసినప్పుడు పంచాయితీలకు వచ్చే ఆదాయంతో దీనిని మైన్‌టైన్ చేసుకోవచ్చు కదా.

శ్రీ టి. రామస్వామి :—ఆ వచ్చే దానిలో నడుస్తాయనే నమ్మకం నాకు లేదు. గుమాస్తా, ప్యూను, ఆఫీసు వుండాలంటే ఖర్చు అవుతుంది. పెట్టుబడి కావాలి.

శ్రీ పి. వెంకటరెడ్డి (కనిగిరి) :—పంచాయితీలు ఆ ఖర్చును భరించడానికి సిద్ధంగా వున్నామని చెబితే పెట్టటానికి ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి :—పంచాయితీలు ముందుకువస్తే చూస్తాము. ఖర్చు లేకుండా వస్తే చూద్దాము.

శ్రీ ఎం. వీరరాఘవరావు (పత్తిపాడు) :—న్యాయ పంచాయితీలగురించి పంచాయితీ చట్టం చేసేటప్పుడు శాసనసభ్యులు చాలామంది వ్యతిరేకించారు. క్రిమినల్ కేసెస్ విచారించే అధికారం గ్రామాలలో వున్న పెత్తందార్లకు ఇస్తే విప్లవం చెలరేగుతుంది. అన్యాయాలు జరుగుతాయని చెప్పాము. న్యాయ పంచాయితీల వల్ల సామాన్య ప్రజానీకంకు మంచి ఫలితాలు వుండవు కనుక రద్దు చేస్తే బాగుంటుంది. అది ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి :—ఇవి ఏర్పాటు చేసేటప్పుడు దృష్టిలో పెట్టుకొంటాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—న్యాయ పంచాయితీలో న్యాయం చెప్పేవారికి న్యాయం గురించి ట్రయినింగ్ ఇస్తారా లేక అన్యాయం అలాగే సాగిస్తారా?

శ్రీ టి. రామస్వామి :—అటువంటి ట్రయినింగు ఇప్పుడు ఆలోచనలో లేదు.

## RULES UNDER VILLAGE PANCHAYATS ACTS

1649—

* 2060 Q.—Sri P. Pitchaiah (Palwancha) :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) the reasons for not issuing the rules relating to the staff working in the village panchayats of Telangana area either under Section 29 of the Village Panchayats Act 1951 or under section 42 of the Panchayat Act, 1956 which were governing the administration of Panchayats in Telangana during 1-2-51 to 28-7-1956 and 28-7-56 to 1956 under Article 40 of the Constitution of India; and

(b) whether the continuance of disparity in the salaries and allownces and service conditions of the staff working in the Panchayats in Andhra and Telangana under the previous Act is legal inspite of the fact that an integrated Act applicable for both the regions has been formulated and brought into force three years ago ?

Sri T. Ramaswamy :—(a) Rules under section 29 of the repealed Hyderabad Village Panchayats Act 1951 were issued by Government in notification No. 337, dated 25-5-1953 But no rules have been issued under corresponding section 42 of the repealed Hyderabad Gram Panchayats Act, 1956. The reasons for not issuing the rules under section 42 of the said Act are not known at this distance of time.

(b) Consequent to the enactment of integrated Andhra Pradesh Gram Panchayats Act, 1964 for both Andhra and Telangana regions; draft rules governing the recruitment and service conditions of the employees of Gram Panchayats have been issued in G. O. 580; Panchayati Raj, dated 22-7-67. These rules will be confirmed after considering the suggestions received. Pending issue of the above rules the old rules issued under the repealed Act will hold good, if they are not inconsistent with the provisions of the new Act. The Pay Commission appointed by the Government for recommending revised scales of pay of Panchayati Raj Bodies has recommended common scales for both the regions (Andhra and Telangana) and the recommendations are under consideration of the Government.

(a) Repealed Hyderabad Village Panchayat Act 1951, 29 వ సెక్షను ప్రకారం Rules issue చేయడం అయింది. 25-5-1953 తేదీన. 1956 సంవత్సరం Panchayat Act, 42 Section ప్రకారంగా, Rules issue చేయబడ లేదు. Issue చేయకపోవడానికి కారణం- అప్పటికి చాలా కాలం అయింది. చాలా కాలం అయింది కాబట్టి ఇప్పుడు మాదగ్గర కారణాలు ఏమీ లేవు.

(b) Integrated Andhra Pradesh Panchayat Act అమలులోకి వచ్చిన తరువాత, two regions కు సంబంధించినటువంటి Rules, Draft Rules publish చేయడం అయింది. 22-7-67 తేదీన publish చేశారండి. Suggestions చాలా వచ్చాయి. అవి విచారణ చేసిన తరువాత Rules issue చేయబడుతాయి. ఈ Rules issue చేసేలోగా ఈవేళ Repealed Acts క్రింద ఉన్నటువంటి Rules

అమలులో ఉన్నాయి. అందుచేత ఎవరికీ ఏమీ బాధలేదండి Pay Commission కూడా ఈ రెండిటికి కూడా ఒకే Rules issue చేయాలని సిఫార్సు చేశారండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ రెండు Panchayat Rules కలుపుతామని అంటున్నారు. ఇందులో seniority ఆ పంచాయితీలకు ఉన్నటువంటి Act క్రింద నేచేస్తారా లేకపోతే మొత్తం consolidated గా చేసి seniority పోయి junior గా వచ్చేటటువంటి పద్ధతి దానిలో ఉన్నది. అది ఏమైనా ప్రమాదము. కనుక అదేమైనా ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి :— తెలంగాణాలో Mulki Certificate వుంటేనే గాని ఈ చిన్న ఉద్యోగాలన్నిటికి ఆంధ్ర ఆఫీసర్సును వేయడానికి అవకాశం లేదండి. అందుచేతనే ఇది, అది వేరుగానే ఉండాలండి.

## E. Os. TO NOTIFIED PANCHAYATS

1650—

*2060 (A) Q.—Sri P. Pitchaiah :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(a) the reasons why the Collector of Khammam District has failed to appoint so far full time Executive Officers for the notified Panchayats though one year has passed since the issue of notification dated 7-4-1966 under Government Memo No. 756/Pts. VI/65-1, dated 22-3-1965 and G. O. Ms. No. 64, dated 30-1-64.

(b) the reasons why full time Executive Officer has not been appointed for Chenchupalli Panchayat, Yellandu Taluk, Khammam District with an annual income of Rs. 40,000, and

(c) the persons responsible for the failure to collect in time Rs. 20,000 of property tax due from Singareni Collieries to the Panchayat or for any works taken up in contravention of the rules by the Pan-chayat headed by an uneducated Sarpanch who works without any remuneration?

Sri T. Ramaswamy :—(a) Out of 24 gram Panchayats notified for appointment of whole time Executive Officers under Section 30 (1) of the Andhra Pradesh Gram Panchayat Act, 1964, the posts of Executive Officers in 14 gram Panchayats have since been filled up by the Collector, Khammam and the remaining 10 posts could not be filled up by the Collector for want of qualified candidates.

(b) An Executive Officer has since been posted to Chenchupalli Gram Panchayat by the Collector, Khammam and he joined on 16-12-1967.

(c) An amount of Rs. 26,159.20 is due to the Chenchupalli Gram Panchayat from M/s. Singareni Collieries towards house tax and library cess. Necessary instructions were issued by the Collector, Khammam to M/s. Singareni Collieries to remit the said amount to the Chenchupalli Gram Panchayat immediately. But on a writ petition filed by the Collieries, the Andhra Pradesh High Court has ordered stay on 8-2-1968 in regard to the collection of the taxes. No works are reported to have been executed by the Sarpanch, Gram

Panchayat, Chenchupalli and therefore the question of contravention of rules does not arise.

శ్రీ పి. పిచ్చయ్య :—ఈ చెంచుపల్లి పంచాయితీ, సింగరేణి కాలియరీస్ area లోనే కొంత భాగము ఉన్నదండి. తక్కిన area లో పంచాయితీ లేదు. సమితి లేదు. గవర్నమెంటుకు యాజమాన్యమే లేదు. ఖాదీ వాళ్లకే యాజమాన్యం ఉన్నది. అక్కడి ప్రజలకు మంచినీళ్లుగాని, current గాని, బీద ప్రజలకు లేదు. స్థితిగలవాళ్ళేమో ఏర్పాటు చేసుకొంటున్నారు ఖాదీ వాళ్లను పట్టుకొని కారణం, చెంచుపల్లి గ్రామ పంచాయితీ collieries colony area లోనే ఉన్నది కదా మరి దీనికి పంచాయితీ యాజమాన్యం ఏమిటి. దానికి లేక పోవడం ఏమిటి? దీనిని ఆలోచించి ఏమైనా ఇది పరిష్కారం అయ్యే మార్గం చేస్తారా?

శ్రీ టి. రామస్వామి :—వేరే ప్రశ్న వేస్తే చెప్పుతానండి. ఈ ప్రశ్న అంతా Executive Officer ను appoint చేశారా, ఈ డబ్బు వసూలు చేసినారా లేదా, అనే ప్రశ్న అండి. Amenities గురించి వేరే ప్రశ్న వేస్తె చెప్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇప్పుడు, ఆ 26 వేలు బాకీపడితే High Court stay ఇచ్చిందని చెప్పుతున్నా, అసలు 26 వేలు ఎన్ని సంవత్సరాల బాకీ? అన్ని సంవత్సరాలనుంచి పంచాయితీ వాళ్లనుంచి వసూలు చేయకుండా ఎందుకు ఊరికే ఉంటున్నారు?

శ్రీ టి. రామస్వామి :—ఈ పంచాయితీకి demand notice ఇచ్చారండి. ఒకసారి కలెక్టరు stay యిచ్చారు. Collector stay vacate చేసిన తరువాత గవర్నమెంటు దగ్గరకు వస్తే, మేము stay refuse చేశాము. High Court కు వెళ్ళి stay తీసుకొన్నారండి

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అది ఎన్నేళ్లది? అన్నేళ్లు ఎందుకు ఊరుకున్నారు.

శ్రీ టి. రామస్వామి :—1964 నుండి 1967 వరకునండి.

శ్రీ వెంకటరెడ్డి :—దాదాపు రాష్ట్రములో 7 వేల పంచాయితీలు ఉన్నాయి. ఈ సర్పంచ్‌లు ఈ surcharge కట్టుకోలేకుండా ఉన్నారు అనేటటువంటి అభిప్రాయంతో ఈ surcharge కు సంబంధించిన విషయంలో ప్రభుత్వము ఏ విధంగా ఆలోచిస్తున్నది?

శ్రీ టి. రామస్వామి :—దానికి వేరే ప్రశ్న వేయాలండి.

శ్రీ కె. బుచ్చిరాయుడు(కొవ్వూరు):—ఇప్పుడు minor పంచాయతీలలో ఈ Surpanch లు ఈ House tax వసూలు చేయడంలో అవి వసూలు చేయలేక పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్లు చాలా difficulties feel అవుతున్నారు కాబట్టి ఆ surcharge పడకుండా గవర్నమెంటే పన్ను వసూలు చేసేటటువంటి policy ఏమైనా ఆలోచిస్తుందా?

శ్రీ వెంకటరెడ్డి :—7 వేలు పంచాయతీలు ఉన్నాయి. దీని విషయంలో ప్రభుత్వము గట్టి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉన్నది. దీని విషయంలో

ముఖ్యమంత్రిగారు గాని, లేక పంచాయితీ రాజ్ మినిస్టరుగారు గాని ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. రామస్వామి :—గౌరవసభ్యులు చెప్పింది నిజమే. 7 వేలు చిల్లర పంచాయతీలకు ప్రసిడెంట్లమీద surcharges ఉన్నాయండి. నా దగ్గర వచ్చిన appeals అన్నీ చాలా liberal గా view చేసి చూస్తున్నానండి. అయినప్పటికి ఒక నిర్ణయం తీసుకోవాలంటే, అది Cabinet తీసుకోవాలి.

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య :—ఇప్పుడు ఈకొత్తగూడెం, Singareni Collieries ఈ రెండుకూడా, వీళ్లకు village life లేకుండా, Civic life లేకుండా ఉన్నదండి. అది ఎవరో కొంత డబ్బు వసూలు చేయడం Collieries వాళ్లు ఏమైనా ఇవ్వకపోవడం జరుగుతున్నది, అసలు ఇదివరకు Panchayat Act ప్రకారంగా అక్కడ ఒక township ఏర్పరుస్తామని Provision creat చేశాయి. అది ఎందువల్లచేయలేదు, ఎప్పుడు చేస్తారు township?

శ్రీ టి. రామస్వామి :—Township కాదు కొత్తగూడెం colleiries లో ఒక భాగం ఈ చెంచుపల్లి గ్రామంలో ఉన్నది. దానికి మాకు పన్నులు ఇవ్వాలని వీరు అంటున్నారండి. వారు ఏమంటున్నారు అంటె, ఈ amenities మేమే provide చేస్తున్నాము. పంచాయితీ ఏమీ చేయడం లేదు. అందుచేత మేము పన్ను ఇవ్వనక్కరలేదు అని అంటున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మనము Act తయారుచేసినప్పుడు సింగరేణి, కొత్తగూడెం ఇట్లాంటి వన్నీకలిపి ఉంచుకొని township ఏర్పరుస్తామని నిర్ణయించుకొన్నారు. వాళ్లేమైనా బీదవాళ్లు. బీదలకందరికి amenities రావు. పిచ్చయ్యగారు చెప్పినట్లు కొందరిని ఏమైనా collieries వాళ్ళు దయ దలచి తీసుకొంటున్నారు. తక్కిన జనానికి మంచినీళ్లు లేవు రోడ్లులేవు, ఏమీలేవు. అందువలన అసలు పంచాయతీ township ఏర్పాటు చేయాలనేది Act లో ఏర్పాటుచేశారు అది ఎందువల్ల అమలు జరగలేదు, ఎప్పుడు అమలుజరుపుతారు?

శ్రీ టి. రామస్వామి :—ఇది ఒక part of Kothagudem అండి ఇది మొత్తము కొత్తగూడెంకు సంబంధించింది కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అంతా కాదని మాకు తెలుసు. ఒక part లోనే మీరు పెట్టారు. తక్కినది అంతా ప్రయోజనము లేకుండా పోతున్నది. ఇప్పుడు డబ్బు వసూలు చేస్తున్నప్పటికి, amenities ఇవ్వడములేదు. వాళ్లు ఇవ్వలేకుండా ఉన్నారు. అందువలన Act లోనే provide చేశారు. township ఇట్లాంటివాటిని ఉద్దేశించి మీరు objects and reasons చదవండి, తెలుస్తుంది. కనుక అది ఎందుకు అమలు జరపలేదు, ఎప్పుడు అమలు జరుపుతారు అని అడుగుతున్నాను.

శ్రీ టి. రామస్వామి :—అదిఆలోచిస్తామండి. అదేమైనా township గా constitute చేయడానికి వీలుంటుందేమో Collector దగ్గరనుంచి report తెప్పించి ఆలోచిస్తాము.

TELUGU CHAIRS

1651—

*1477 (V) Q —Sri Ch. Rajeswara Rao :— Will the hon Minister for Education be pleased to state:

(a) the number of Telugu Chairs existing in the Universities of India;

(b) the number of Chairs of other languages existing in our Universities; and

(c) whether the Government are taking steps to protect the Telugu medium schools in the neighbouring States?

The Minister for Education (Sri T. V Raghavulu) :— (a) The following 38 Universities have reported that there is no Telugu Chair nor provision for teaching Telugu. (1) S. N. D. T. Womens University, Bombay, Sardar Patel University, Birla Institute of Technology and Science, Pilani, Sivaji University, Annamalai University, India School of International Science, New Delhi, University of Udaipur, like this there are 38 Universities. In 14 Universities Telugu is offered as optional subject under Part II and Part III of the Degree Course-Madras University, Mysore University, University of Delhi, Andhra University, Utkal University, Nagpur University, Karnataka University. University of Allahabad, Bangalore Calcutta University, Banares University, Magadha University, Alighar University, Annamalai University, In Karnataka University, we have given Rs. 6,500. Andhra University-2 Chairs in Telugu.

(b) 4—2 in English—one in Sanskrit, one in Hindi in Andhra University.

(c) This is a matter for the Linguistic Minorities Commission to consider the scheme of safeguards to Linguistic minorities provided under the Constitution.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—(బి) & (సి) కి సమాధానాలు స్పష్టంగా లేవు. (ఎ) కు యిచ్చిన సమాధానంలో భారతదేశంలో చాల రాష్ట్రాలలో, తెలుగు భాషకు చాల ప్రాముఖ్యత యిచ్చినట్లు కనబడింది. దానికి ప్రత్యామ్నాయంగా reciprocation గానే మన విశ్వవిద్యాలయాలలో యితర భాషలకు యిచ్చిన chairs ఏమిటి? మహారాష్ట్రం, తమిళం, కన్నడం యితర భాషలకు ఏ స్థానం యిస్తున్నది సమాధానం సరిగా లేదు. మూడవదానికి సమాధానం అసంపూర్ణంగా అసమగ్రంగా ఉన్నది. ప్రక్క రాష్ట్రాలలో తెలుగు మాతృ భాషగా ఉన్నవారి విషయంలో వారి మాతృ భాషలో విద్యాబోధన గురించి ఏమి చర్య తీసుకొంటున్నారు? దీనికి సమాధానం ఉన్నదా?

Sri T. V. Raghavulu :—

| | Number of Telugu medium Schools Primary Schools | Secondary Schools |
|---|---|---|
| Madhya Pradesh—Dst. Rapur | 1 | nil |
| Bilaspur | 2 | nil |
| Madras | 20 | 12 |
| | | High Schools |
| Chengalpat | 110 | 9 |
| North Arcot | ?6 | 2 |
| Salem | 311 | 7 |

Orrissa, Mysore and Maharashtra figures not available.

శ్రీ సి. వి. కె. రావు :— ఈ 'Chairs' ఆక్రమించేవారు తెలుగువారా, యితర భాషలవారా ?

శ్రీ టి. వి. రాఘవులు :— తెలుగువచ్చినవారే చెబుతున్నారు. ఆచార్య పీఠము స్థాపించినప్పుడు తెలుగులో నిష్ణాతులైనవారు తప్ప యితరులు ఆ పీఠము మీద ఉండరు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— 33 యూనివర్శిటీస్‌లో ప్రొవిజన్ లేదన్నారు.

శ్రీ టి. వి. రాఘవులు :— 33 చోట్ల లేవు, 14 చోట్ల ఉన్నవని చెప్పాను.

శ్రీ ఎస్ వేమయ్య :— కొన్ని రాష్ట్రాలనుంచి భోగట్టా లేన్నారు. దర్మిలా భోగట్టా తెప్పించుకొనడానికైనా ప్రయత్నాలు చేశారా ? లేకపోతే తెప్పించి మాకుకూడ అందజేస్తారా? అది గవర్నమెంటుకుకూడ ఉపయోగం ఉంటుందేమో చూస్తారా ?

శ్రీ టి. వి. రాఘవులు :— రాజ్యాంగం క్రింద linguistic minorities గురించి safegaurds గురించి చూడవలసిన కమిషనరు ఉన్నారు. ఈ భోగట్టా అంతా వారికి తెలుసు. మేముకూడ తెప్పించుకొంటాము.

## POST-GRADUATE COURSES AT GUNTUR

1652—

* 1499 (X) Q.— Sarvasri G. Venkata Reddy (Parchur) and A. Rami Reddy (Duggirala):— Will the hon. Minister for Education be pleased to state:

(a) what are the post-graduate courses started this year at Guntur;

(b) what is the strength of students to be admitted in each course;

(c) why the Government started these courses outside as there are two full fledged colleges in Guntur?

Sri T V. Raghavulu :—(a) (i) M. Sc., in Physics, Chemistry, Botany and Zoology;

(ii) M. A. in Mathematics, Economics, English language and literature and Telugu language and literature.

(iii) M. Com.,

(b) 12 each in the departments of Physics, Chemistry, Botany and Zoology;

20 in each course of Mathematics, Economics, English Language and Literature and Telugu Language and literature and commerce.

(c) To maintain high academic standards it has been considered desirable to establish a separate centre for the Post-graduate courses instead of dividing subjects and conducting classes in different places and colleges;

శ్రీ జి. వెంకటరెడ్డి :—Post Graduate Courses start చేయడం సంతోషం. ఇది నాందిగా గుంటూరులో Residential University పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? గుంటూరు జిల్లాలో 11 కాలేజీలు, నెల్లూరు, కృష్ణా జిల్లా కాలేజీలు కలుపుకొని అయినాసరే, లేక రెసిడెన్షల్ యూనివర్శిటీ పెట్టడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ టి. వి. రాఘవులు :—పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ న్యూక్లియస్‌గా ఉంటుంది. తరువాత యూనివర్శిటీగా తయారవుతుంది.

శ్రీ టి. నాగేశ్వరరావు (మంగళగిరి) :—ఆంధ్ర ప్రదేశ్‌లో రాజకీయ, తాత్విక రంగాలలో అడ్వాన్సు స్టడీస్ సెంటర్సు ఏర్పాటుచేసే అవకాశం ఉన్నది. గుంటూరులో Asian Philosophy Research Centre వెంపొందించడానికి ఆలోచిస్తారా ?

శ్రీ టి. వి. రాఘవులు :—ఆంధ్ర యూనివర్శిటీవారు ఆలోచనచేయాలి. వారికి యీ information తెలియజేస్తాము. I take the information Sir.

శ్రీ ఆర్. మహానంద :—Admissions ఎట్లా ? ఈ కోర్సెస్‌కు సెలక్షన్ పద్ధతి ఏమిటి ? సర్వీస్‌లో ఉన్నవారికి సీట్సు కేటాయించడంలో percentage నిర్ణయించారా ?

శ్రీ టి. వి. రాఘవులు :—మార్కులు చూస్తారు. ఇది రిసెర్చికి సంబంధించినది. మార్కులు తక్కువ అయితే సీట్సు యివ్వరు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—యూనివర్శిటీ ఏరియాకు స్థలం కొనడానికి నిర్ణయించారు. స్థలం acquisition చేశారు. గవర్నమెంటు ఎంత డబ్బు యిచ్చింది.

శ్రీ టి. వి. రాఘవులు :—ప్రత్యేక ప్రశ్న పంపండి.

శ్రీ ఎ. రామిరెడ్డి :—నాలుగు మైళ్ల దూరములో నల్లపాడు కాలేజి సెంటరు పెట్టడం జరిగింది. అక్కడకు విద్యార్థులు పోవడం, రావడం, ప్రయాసకు

గురిఅవుతున్నారు. ఆ సెషన్సు కోర్టుకు లైబ్రరీస్ లేవు. వచ్చే సంవత్సరం సిటీలో పెట్టేదానికి ఏర్పాటు జరుగుతుందా ?

శ్రీ టి. వి. రాఘవులు.—అక్కడ మొన్ననే వెళ్లి వచ్చాను. 16 ఎకరాల భూమి ఎక్వైర్ చేశారు. బిల్డింగ్సుకూడ కట్టారు. యింకా కట్టుతున్నారు.

IRREGULARITIES IN AZAM JAHI INDUSTRIAL WORKERS, STORES

1653—

*4265 Q.— Dr. T. S. Murthy :— Will the hon. Minister for Co-operation be pleased to state:

(a) whether a memorandum dated 12-11-1967 has been submitted to Government by a number of workers of the Azam Jahi Mills Industrial Workers of the Staff Co-operative Stores, Warangal, alleging irregularities in the working of the society;

(b) whether it is a fact that during the last four years since its inception, no general body meeting was called or accounts rendered to the members,

(c) whether any enquiry has been made into the alleged misappropriations and huge losses sustained by this society; and

(d) if so, what action has been taken by the Government in this regard?

The Minister for Co-opration (Sri K. Vijayabhaskara Reddy):—
(a) Yes Sir.

(b) No Sir.

(c) An enquiry under section 51 of the Andhra Pradesh Co-op. Societies Act, 1964 has been ordered into its financial conditions, working etc. Enquiry is also being conducted into the allegations levelled by the members in their memorandum dt. 12-11-67.

(d) The enquiry report is awaited and on receipt of the report necessary action will be taken by the Deputy Registrar, Warangal.

డాక్టర్ టి. ఎస్. మూర్తి:—ఇందులో (బి) కి 'no' అని సమాధానం చెప్పారు ఇంతవరకు జనరల్ బాడీ మీటింగ్ పెట్టినట్లు చెప్పలేదు. ఆడిట్ అవలేదు అంటున్నారు. సరైన information వచ్చిందా? మామూలుగా సమాధానం చెప్పారా?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి:—జనరల్ బాడీ మీటింగు మూడు నాలుగు సార్లు జరిగింది. ఎలక్షన్సుకొరకు, ఎక్కౌంట్స్ పెట్టినట్లులేదు. financial position బాగుండలేదు. స్పెషల్ ఆఫీసర్ యాక్షన్ తీసుకొంటున్నారు.

శ్రీ ఎ. మాధవరావు :— ఇందులో misappropriation జరిగిందా? ఎంత జరిగింది? ఎందువల్ల జరిగింది? ఏసంవత్సరంలో జరిగింది. ఆడిట్ చేయలేదా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—ఎంక్వైరీ జరుగుతోంది. రిపోర్టు వచ్చిన తరువాత తెలుస్తుంది.

డా॥ టి. ఎస్. మూర్తి:—అందులో అప్పులువారి favorites కు యివ్వడం మిగతావారికి యివ్వకపోవడం. అప్పులపేరుమీద అవతలకు పంపడం జరుగుతుంది. దానిని గురించి ఎంక్వైరీ పెట్టమన్నారు. ఆ రిపోర్టు ఎంతతొందరలో వస్తుంది? కోఆపరేటివ్ డిపార్టుమెంటు ఆడిట్ జరిగిందా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—మెంబర్సుకు అప్పులు ఇవ్వడంవల్ల 90 వేలు లక్షా వరకు అప్పులు కనబడుతున్నవి అప్పులు రావలసినవి, యిందులో యింకా చాలా విషయాలు ఉన్నవని సెక్షన్ 51 క్రింద ఎంక్వైరీ వేసినాము. రిపోర్టు నెల, నెలా పదిహేను రోజులలో వస్తుంది. వచ్చిన తరువాతగాని యథార్థ పరిస్థితి తెలియదు.

శ్రీ పి. సుబ్బయ్య:—దాదాపు లక్ష రూపాయలు దీనిలో ఇన్‌వాల్వ్ అయినట్లు తెలుస్తోంది. ఈ ఎంక్వయిరీ ఎప్పుడు చేశారు? ఆ ఎంక్వయిరీ పైన ఇంతవరకు జరిగిన సమాచారం ఏమిటి?

Sri K. Vijayabhaskara Reddy:—Sir, the action has been taken in 1967 and the report of the Officer who is enquiring into it will be brought to the notice of the Deputy Registrar very soon.

శ్రీ పి. వెంకటరెడ్డి :— ఏదన్నా మిస్‌ఎప్రోప్రియేషన్ జరిగినపుడు కోపరేటివ్ సొసైటీ యాక్టు సెక్షన్ 51 క్రింద ఎంక్వయిరీ జరగాలి. అదిలాంగ్ ప్రొసెస్. దానిని సింప్లిఫై చేసి ఏదన్నా మిస్‌ఎప్రోప్రియేషన్ జరిగినపుడు వెంటనే ప్రభుత్వం చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తుందా?

Sri K. Vijayabhaskara Reddy :-We eel that Sec. 51 is essential and statutory enquiry is very necessary though it takes little time. We are not contemplating any change at this juncture.

MAGISTERIAL ENQUIRY INTO TIRUPATHI TRAGEDY

1654—

* 2828 Q.—Sarvasri P. Subbaiah, A. Easwara Reddy, K. Butchirayudu, G. Siviah (Puttur), Ch. Vengaih (Marapur), and Smt. J. Eshwari Bai (Yellareddi) :— Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether the Government are in receipt of the report of the magisterial enquiry conducted into the Tirupathi tragedy held by the Sub-Divisional Magistrate, Chandragiri; and

(b) if so, whether copy of the same be placed on the Table of the House ?

The Minister for Endowments (Sri R. Ramalinga Raju):— (a) Yes, Sir.

(b) A copy of the report will be placed on the table of the House after Government have examined it.

(ఎ) అందింది. (బి) నివేదికను ప్రభుత్వం పరిశీలించిన పిమ్మట దాన్ని సభా సమక్షంలో ఉంచబడుతుంది.

శ్రీ పి సుబ్బయ్య:—అది ఎపుడు అందింది? చర్య ఎంత త్వరలో తీసుకొంటారు? ఆ రిపోర్టులో ఉన్న ప్రధాన అంశాలు ఏమిటి?

శ్రీ ఆర్. రామలింగరాజు:—సెప్టెంబరులో అందింది. త్వరలోనే చర్య తీసుకోబడుతుంది. రిపోర్టులో ఉన్న అంశములు పరిశీలనలో ఉన్నవి. పరిశీలించిన తర్వాత సభాసమక్షంలో ఉంచబడుతుంది.

శ్రీ పి. సుబ్బయ్య :—రిపోర్టు వచ్చిన తర్వాత రహస్యం ఏమీ లేదండి. ఆ రిపోర్టులోవారు ఇచ్చిన ప్రధాన అంశములు ఏమిటి?

శ్రీ ఆర్. రామలింగరాజు.—అన్ని అంశాలతో కూడిన ఆ రిపోర్టు సభా సమక్షంలో ఉంచటానికి ఏర్పాటు చేశాము.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—ఎంక్వయిరీ జరిగింది అన్నారు. ఎంత మంది సాక్ష్యులను విచారించారు? ఆ నాడు తొక్కిసలాటలో ఉన్న యాత్రికులను కూడ విచారించారా?

శ్రీ ఆర్. రామలింగరాజు:—విచారణ జరిగింది. అక్కడ ఉన్న పోలీసు వారిని, డాక్టర్స్‌ను ఇంకా కొంత మందిని చాలా విపులంగా విచారణ చేశారు. వారు కూడ ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు కూడ పరిశీలనలో ఉంది. సాధ్యమైనంత త్వరలో సభాసమక్షంలో ఉంచబడుతుంది. యాత్రికులను కూడ విచారణ చేశారు.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :—ఒక కమిటీ రిపోర్టు ప్రభుత్వం ముందు వచ్చిన తర్వాత అది పబ్లిక్ డాక్యుమెంటు అవుతుంది. ఆ డాక్యుమెంటులోని ముఖ్యాంశములు వెలిబుచ్చమంటే మంత్రిగారు వాటిని మభ్య పరుస్తున్నారు. ముఖ్యాంశములు చెప్పటానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ ఆర్. రామలింగరాజు :—అభ్యంతరం ఏమీ లేదు. సాధ్యమైనంత త్వరలో సభాసమక్షంలో పెట్టటానికి సంసిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—మంత్రిగారు అసలు ప్రశ్నకు జవాబు చెప్పకుండా దాటవేస్తున్నారు. రిపోర్టు వచ్చింది. అది ఇక్కడ టేబుల్ మీద పెట్టవచ్చును. కాని అసెంబ్లీ 27 వ తేదీతో క్లోజ్ అవుతున్నది. ఇది అతి ముఖ్యమైన విషయము.

Mr. Speaker:—'The report has been recieved. We were examining the report. After the exmination is over it will be placed on the Table of the House.' That is the answer of the Minister. Before the examination is over and before they take a decision in the matter, they are not prepared to place it on the Table of the House. I suppose it is very clear.

Sri P. Subbiah :—This isvery important, Sir. Because by 27th our Assembly is going to be closed.

Sri C. V. K. Rao :—What is the substance? Why should he not divulge it?

శ్రీ పి. సుబ్బయ్య :—ప్రభుత్వానికి రిపోర్టు అందింది. ఆ రిపోర్టు యీ అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేలోపల— 27 వ తేదీ లోపల టేబుల్ మీద పెడతారా?

శ్రీ ఆర్. రామలింగరాజు :—ఈ లోగా సాధ్యం కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రిపోర్టు రెండు రకాలు ఉంటుంది. ఫైండింగ్స్, రికమెండేషన్స్, ఇంప్లిమెంట్ చేయటంగురించి గవర్నమెంటు ఆలోచన చేయవచ్చును. ఫైండింగ్సు చెప్పమనండి. ఫైండింగ్సుకూడ మార్పుచేసి ఇస్తారా? ఫైండింగ్సు రహస్యంగా ఉంచవలసిన అవసరం ఏమి వచ్చింది. ఫైండింగ్స షెల్వ్ చేయటానికి ఉద్దేశించారా? వారి అభిప్రాయం ఏమిటో చెప్పటానికి సిద్ధంగా ఉన్నారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—ఇంకా ఇపుడు పరిశీలన ఉంది. పరిశీలన అనంతరంగాని చెప్పటానికి సిద్ధంగా లేము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు ఫైండింగ్స కూడ పరిశీలిస్తున్నారా?

Mr. Speaker:—What I say is if there is any provision in the rules under which they can disclose the contents of the report, you can certainly compel the Minister. But if there is no provision under which we can compel the Minister, I cannot do it. It is entirely a matter of discretion which rests with the concerned Minister. If he wants he can do it but if he does not want, nobody can compel him. The only provision under which you can compel him to place it on the Table of the House is if he relies on any portion of the report. Then I can compel him to place it on the Table of the House.

శ్రీ కె. గోవిందరావు :—రేపు 27 వ తేదీతో యీ అసెంబ్లీ సమావేశం అవుతుంది. ఈలోపల మంత్రిగారి పరిశీలన పూర్తి అవుతుందా? ఈలోపల అది టేబుల్ మీద పెడతారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—డెఫినిట్ గా చెప్పలేను. సాధ్యమైతే అందించటానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గవర్నమెంటుకు ప్రమాదమైన ఫైండింగ్సు ఏవైనా అందులో ఉన్నవా ? అందువల్ల దానిని మార్చటానికి ఆలోచిస్తున్నారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—అటువంటిది ఏమీ లేదండి

ఒక గౌరవ సభ్యుడు :—ఆ రిపోర్టు ఎన్ని పేజీలు ఉన్నవి ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—అది వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

### REMOVAL OF HEREDITARY TRUSTEES OF SEETHARAMANJANEYA SWAMI TEMPLE, BHIMAVARAM

1655—

* 4731 Q.— Sri Vavilala Gopalakrishnayya :— Will the hon. Minister for Endowments be pleased to state ;

(a) whether it was a fact that the hereditary Trustees of the Sri Seetharamanjaneya Swamy temple of Bhimavaram, Sattenapalli taluk. Guntur district were removed; and

(b) if so, when and the reasons therefor ?

Sri R. Ramalinga Raju :— (a) There is no hereditary trustee to the temple. Hence the question of removal of hereditary trustee does not arise.

(b) Does not arise in view of the answer to clause (a).

(ఎ) ఆ దేవాలయానికి వంశపారంపర్యా ధర్మకర్తలు లేరు. అందువల్ల ధర్మకర్తల పదవినుండి తొలగించుట ఉత్పన్నము కాదు.

(బి) (ఎ)—జవాబు దృష్ట్యా యీ ప్రశ్న ఉత్పన్నము కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అక్కడ హెరిడిటరీ ట్రస్టీ ఉన్నాడు. అసలు హెరిడిటరీ ట్రస్టీయే లేడంటే ఎట్లా ? ఇప్పుడు లేడు నిజమే. మీరు తొలగించకపూర్వం అతడు హెరిడిటరీ ట్రస్టీ.

శ్రీ ఆర్. రామలింగరాజు :—ఎప్పుడూ లేడండి. హెరిడిటరీ ట్రస్టీ డిప్యూటీ కమీషనర్ దగ్గర యీ యాక్టు ప్రకారం ఎవడైతే తాను హెరిడిటరి ట్రస్టీ అని రుజువు చేసుకొంటాడో, ఆయన మాత్రమే హెరిడిటరీ ట్రస్టీ. ఈయన గారు ఎపుడూ హెరిడిటరీ ట్రస్టీగా గుర్తించబడలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కమీషనర్ దగ్గర ప్రూవ్ చేసుకోమంటారేమిటి? ఆయన హెరిడిటరీ ట్రస్టీగా ఉండి ఆ దేవాలయం నిర్వహించడం వంశపారంపర్యంగా అమలు జరుగుతున్నది. ఆయన కమీషనర్ దగ్గరకు పోయి నేను హెరిడిటరీ ట్రస్టీ అని చెప్పుకోవాలా ? కమీషనర్ కాదని వ్రాస్తే సరిపోతుందా ? ఈయనకు దానిమీద వంశపారంపర్యంగా పెత్తనం ఉన్నదా ? లేదా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—లేదండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎట్లా లేదని చెబుతున్నారు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—వారు రుజువు చేసుకోవాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎవరు రుజువు చేసుకోవాలి ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—వారే.

ఒక గౌరవ సభ్యుడు :—గవర్నమెంట్ స్వాధీనం చేసుకొని ధర్మకర్తను వేయకపూర్వం దానికి అసలు ట్రస్టీ ఉన్నాడా ? లేదా? ఆ ట్రస్ట్రీ ఆ దేవాలయం యొక్క ఆస్తిని ప్రభుత్వానికి సంక్రమింపచేశాడా లేదా ? వారి పరిపాలనక్రింద, వారి ఆధ్వర్యం క్రింద లోగడ ఉన్నదా ? లేదా ? ఈ విచారణ అయినా చేయకుండా ప్రభుత్వం ధర్మకర్తలను ఏర్పాటు చేశారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—అక్కడ ఒక దేవాలయం ఉంది ఆ దేవాలయానికి కొంత భూమి ఒకరు వ్రాశారు. ఆ భూమి ఆ వ్రాసినవారి ఫేమిలీయే

చాలాభాగం అనుభవిస్తున్నారు. ఇపుడు వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పిన వారి పేరు చండేశ్వరరావుగారు. ఆ చండేశ్వరరావుగారు స్వయంగా అనుభవిస్తున్నారు. ఎప్పుడూ ఒక రూపాయి దానినిమిత్తం ఆదాయం గాని. లెక్కలు గాని డిపార్టుమెంటుకు సబ్‌మిట్ చేయలేదు. సబ్‌మిట్ చేయమని కోరినప్పటికి వారు సబ్‌మిట్ చేయలేదు. ఒక రూపాయి దానిమీద ఆదాయం తీయలేదు. దానికి వారు తగిన యాక్షన్ తీసుకోలేదు. వారిని ఎప్పుడూ కూడ ప్రభుత్వం ట్రస్ట్రీగా రికగ్నైయిజ్ దగ్గర పిటీషన్ పెట్టుకొని తాము హెరిడిటరీ ట్రస్ట్రీ అని రుజువు చేసుకొంటే—వారు హెరిడిటరీ ట్రస్ట్రీగా ఉంటానికి మాకు అభ్యంతరం లేదు.

ఒక గౌరవ సభ్యుడు :—వారు భగవంతుడికి సబ్‌మిట్ చేశారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—లేదండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు లెక్కలు చేయకపోతే చర్య తీసుకోమనండి. అన్నవరం దేవాలయంలో డబ్బు అంతా మిగిలితే వారిని తొలగించటానికి వీలులేదు అన్నారు. ఆయన హెరిడిటరీ ట్రస్ట్రీ కాబట్టి తొలగించటానికి వీలులేదు అన్నారు. కారణం—అక్కడ ఆయన కమీషనర్‌గారి మేనల్లుడు కనుక ప్రూవ్ అయినాడు. ఇక్కడ ఈయన ఎవరికి సంబంధంలేదు కాబట్టి ప్రూవ్ కాలేదు మంత్రిగారు జవాబు చెప్పకపోతే ఎట్లా ?

శ్రీ కె. గోవిందరావు :—ఈ దేవాలయానికి ఆస్థి ఏమైనా మిగిలిఉన్నదా ? తలుపులు తీసి ఉన్నవా ?

శ్రీ ఆర్. రామలింగరాజు:—18 ఎకరాలు ఆ దేవాలయానికి వ్రాయబడి ఉంది. తనకు తానే ట్రస్ట్రీగా వ్యవహారింపబడేవారు—ఒక రూపాయి ఆదాయం తీయలేదు. దానికి ఒక ఫిట్ పర్సన్‌ను కూడ వేశారు. ఆ ఫిట్ పర్సన్ వేలం వేసి 1500 రు. పైబడి ఆదాయం వచ్చేటట్లు చేశారు. దానిమీద యీ చండేశ్వరరావు గారు జాయింట్‌కమీషనర్ దగ్గరకు అపీల్‌కు వెడితే అది కూడ త్రోసివేయబడింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—చండేశ్వరరావు గారిని రక్షించటం కాదు. మీకు అనుకూలంగా ఉన్నచోట్ల డబ్బు కాజేస్తే ఉంచారు. ఇక్కడ డబ్బు కాజేసి మీకు భాగం ఇవ్వలేము గనుక ఈయనను తొలగించారు.

Mr. Speaker:—There is no point in making allegations and comparing with other institutions. There is a procedure laid down in the Act under which if a man claims to be hereditary trustee, he has to follow that procedure. Let him follow that procedure and prove. The burden of proof lies upon him.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆయనను ప్రూవ్ చేసుకోటానికి చోటు ఇస్తే కదా.

Mr. Speaker :—What it might be the onus lies upon that man to prove that he is the hereditary trustee. There is a procedure laid down under the Act. Let him follow the procedure.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇపుడు వేములవాడ సంగతి అందరికి తెలిసిన వ్యవహారమే. Why did they removed the hereditary trustee ?

Mr. Speaker:—I do not know about Vemulavada, I do not know about Annavaram ? Why do you bring them here ? ఒక ప్రొసిజర్ లేడవున్ చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఒక ప్రొసీజర్ ఉంటే—ఆ యాక్టు ప్రకారం జరుగుతున్నదా లేదా అని వారు చెప్పుకొన్నప్పుడు యీ యాక్టు క్రింద రాదని మొదట త్రోసివేసి మీరు నిర్ణయం తీసుకొన్నారు. మేము అన్నవరం దేవాలయం సంగతి అడిగితే........

Mr. Speaker:—Why do you bring in Annavaram and Vemulavada ? We do not know what is happening there ? That question is not here before this House ?

Sri Vavilala Gopalakrishnayya:—No, it is not a question of this Hou e, Sir. I am giving a simile.

Mr. Speaker.—Very good.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—హెరిడిటరీ ట్రస్టీగా ఒక చోట ఉంచారు. ఒకచోట తీసేశారు.

శ్రీ ఆర్. రామలింగరాజు :—అన్నవరంలో ఇప్పుడు ఉన్నవారు హెరిడిటరీ ట్రస్టీ అని అనేకసార్లు నిర్ధారణ కాబడింది దానిని గురించి ఇప్పుడు ప్రశ్న రాలేదు. ఇపుడు గౌర. సభ్యులు చెప్పినవారు ఎప్పుడూ హెరిడిటరీ ట్రస్టీగా వ్యవహరించబడలేదు. వారు ఆ విధంగా రుజువు చేసుకోలేదు. వారికి హెరిడిటరీ ట్రస్టీ హక్కు ఉంటే, వారు తప్పకుండా రుజువుచేసుకుని ఆ పదవి వారు స్వీకరించవచ్చును. ఎవరికి ఏమీ అభ్యంతరం లేదు

శ్రీ వి. సి. కేశవరావు :— వీర్ను heriditary trustee కాదు, Government appoint చేసిన trustee కాదు మరి దేవాలయానికి సంబంధించిన ధనాన్ని ఏవిధంగా దుర్వినియోగం చేస్తున్నారు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—ఉంటాగండి. కొంతమంది అలాటివారు వుంటారు. పల్లెటూళ్ళలో తమంతట తామే తయారై కొంతమంది ఇలాంటివన్నీ చక్కబెడుతూ ఉంటారు.

శ్రీ పి. సుబ్బయ్య :—దేవుడిని దేవళాలను ద్రమింగేవాళ్ళపైన ఎలాంటి చర్య లేదా ?

మిస్టర్ స్పీకర్ :-ఎంతోమంది మహానుభావులు ఉన్నారులెండి.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ :—అసలు దేవుడు అంటే నమ్మకంలేని కమ్యూనిస్టులు యిలాంటి ప్రశ్నలు వేయవచ్చునా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నేను ప్రశ్న వేశాను. నేను కమ్యూనిస్టును కాదు.

శ్రీ పి. సుబ్బయ్య :—దేవుడు ఉన్నాడా లేదా అనే సమస్య వేరు. దేవుని పేరు చెప్పి దేవునికైంకర్యం చేయకుండా exploitation చేసి misappropriation చేసే వారినందరిని expose చేసి public తెలియచేయడం మంచిది కాదంటారా? దేవుడు ఒకవేళ ఉంటే మెచ్చుతాడు అంటారా, లేదు అంటారా ?

Mr. Speaker : –Are you raising any point of Order ? (Laughter) Then you won t get a ruling on that.

Sri C. V. K. Rao:—I am raising a point of order, Sir. దేవుడు అంటే నమ్మకంలేని వాళ్లు అని అనడం సభ్యమైనటువంటి మాట కాదని అంటున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :-ఇప్పుడు దేవాలయాల Trustess appointments లో heriditary trustees, non-heriditary trustees అనే పద్ధతి ఒకటి ఉన్నది. కాని క్రొత్త Act ప్రకారం non-heriditary trustee ని appoint చేయడానికి అవకాశం ఉన్నప్పటికి కూడ heriditary trustee వున్నప్పుడు manage trustee అవుతాడు. అందువల్ల non-heriditary trustee ని appoint చేసినా ఉపయోగం కనబడడంలేదు. ఇదివరకు వున్న పద్ధతి యేమంటే—heriditary trustee, non-heriditary trustee ఇద్దరు వున్నప్పుడు వాళ్ళను majority ఎన్నుకుంటే manage trustee గా వచ్చేవారు. ఆ పద్ధతి ప్రవేశపెట్టడానికి Act ను amend చేయడానికి ప్రభుత్వం ఏదైన ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :-ఇప్పుడు అదేమి ఆలోచనలో లేదు. సమయం వచ్చినప్పుడు ఆలోచన చేస్తాము.

### INSTRUMENTS FOR IRRIGATION WELLS

1656—

*4449 Q.—Sri M. Ch. Nagaiah (Prathipadu) :— Will the hon. Minister for Agriculture be pleased to state .

(a) whether the Government owns any instruments to indicate water resources for digging of irrigation wells ;

(b) if so, whether they are being utilised; and

(e) if so, the results thereof ?

Sri P. Thimma Reddy :— (a) No, Sir.

(b) & (c) Do not arise.

అటువంటిది ఏమిలేదు.

శ్రీ సి హెచ్. నాగయ్య :—ఈ రోజులలో అధికాహారోత్పత్తి సందర్భంలో నీటి వనరుల గురించి ఎంతో కృషి చేస్తున్నాము అని చెప్పుకుంటున్నాము. ఈ విషయంలో తగిన శ్రద్ధ తీసుకుంటూ మిషనరి వ్యవహారాలలో నీటి వనరుల కొరకు పవర్ టిల్లర్ మిషన్స్ ఎక్కువ తెప్పించి అన్ని జిల్లాలకు supply చేసి త్వరగా రైతులకు ఉపయోగ పడే పద్ధతులలో చేయగలరా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ప్రశ్నలో ఉండేది—నీరు కనుక్కొనే దానిని ఏమి మిషన్‌లు ఉన్నాయి ? మన దగ్గర లేవు. Power tillers ఏమిటేమిటో తరువాత చూస్తాము. నీరు కనిపెట్టే దానికి గవర్నమెంటువారు మన state లో కొంత investigate చేస్తున్నారు. విశ్వవిద్యాలయం నుంచి electrical impulses అని ఏవో క్రొత్త instruments ఉన్నాయి. వాళ్లు చేస్తున్నారు. Andhra University నుంచి కూడ, వారి దగ్గర ఏవో కొన్ని implements ఉన్నాయి వాటితో కూడ చేస్తున్నారు. ప్రభుత్వం దగ్గర ఏమి లేవు అని మనవిచేస్తున్నాను.

శ్రీ వై. వెంకటరావు :—మన state కు water deirners ఉన్నారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఎవరో ఉంటారులెండి, పుల్లలు పట్టుకొని చూచే వారు.

GRANTS FOR RESEARCH IN OILSEEDS

1657—

* 2545 Q.— Sri Dhanenkula Narasimham (Udayagiri) :— Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether any grant has been given to the Oilseeds Research Centre, Kadiri during 1967-68; and

(b) if not, the reasons therefor ?

Sri P. Thimma Reddy :—(a) Yes, Sir.

An amount of Rs. 49,200 has been allotted by the Andhra Pradesh Agricultural University, under whose control the Research Centre is functioning at present. Of this amount Rs. 43,300 will be paid by the Indian Council of Agricultural Research and Rs. 5,900 will be met from the Govornment grant to the University.

(b) Does not arise,

(ఎ) Yes. S r.

49.200 రూపాయలు ఈ scheme కు Agriculture University వారు యిచ్చినారు. దీనిలో 43 వేల రూపాయలు భారత ప్రభుత్వంవారు Research Ving నుంచి యిచ్చినారు. మన ప్రభుత్వం 5,900 రూపాయలు ఖర్చు పెడు తున్నది.

(బి) ఉత్పన్నం కాదు.

శ్రీ ధనేంకుల నరసింహం :—నూనెగింజల పరిశోధన కేంద్రం వారు ఎంత డబ్బు కావాలని ప్రభుత్వాన్ని అడిగారు ? ప్రభుత్వం ఎంత grant చేసినది ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఎంత అడిగినారు, ఆ వివరాలు లేవు. మనకు పని ప్రధానం యిక్కడ. ఇచ్చిన డబ్బుతో వారు మంచి పని చేసినారు. 150 రకాలు. వేరుసెనగకు సంబంధించి ప్రపంచంలో అన్ని ప్రాంతాల నుంచి మనదేశంలో అవన్నీ connect చేసి వాటి trials అన్నీ చూచినారు. తరువాత రైతుల పొలాలలో బాగాపండి ఉండే చెట్లు తీసుకొని 3,414 single plants తీసుకొని

వాటికి ఎట్లా కాస్తాయని అవి చూచినారు వీటన్నిటి ఫలితంగా మూడు రకాలు మంచివి అని నిర్ణయం చేసినారు. ఆముదాలలో కూడ 160 single plants అంటే పొలాలలో బాగా కాసే చెట్లు. 23 అంతర్జాతీయంగా ఏ ఏ రకాలు ఉన్నాయని అవి తీసుకువచ్చి పరిశోధన చేశారు. కొంత మంచి ఫలితాలు వచ్చినాయి.

శ్రీ టి. జి. ఎల్. తిమ్మయ్య (ఆదోని) :—అనంతపురం town లో oil research centre ఒకటి ఉన్నది కాకినాడ. కదిరిలో ఉన్నది. అక్కడ ఏమి పరిశోధన చేస్తారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—కదిరిలో production కు సంబంధించి ఉన్నది. చెట్లు, గింజలు తీసి ఏవి బాగా పనికివస్తాయి, ఏమి ఎరువు వేయాలి అనేది. అనంతపురంలో వుండే దానిలో నూనెలు. నూనె యొక్క గుణాలు ఏమి ? అవి దేనికి పనికివస్తాయని చూస్తున్నారు. నూనె ఎంత percentage వస్తున్నది. ఏ రకం గింజలలో ఎంత percentage వస్తుందని చూచే laboratory అనంతపురంలో ఉంది. కదిరిలో ఉండేది Feild research.

శ్రీ ఆర్. మహానంద : — నువ్వుల విషయంలో research చేయించడానికి ఏదైన అవకాశం ఉన్నదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ప్రతి దానికి అవకాశం ఉన్నది. చూస్తాము.

ANSWERING OF AUDIT OBJECTIONS IN VILLAGE PANCHAYATS

1658—

* 1971 Q.—Sri R. Mahananda :— Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether the Government consider to place the responsibility on the Extension Officer for Panchayats for answering the audit objections of the village panchayats; and

శ్రీ సి. వి. కె. రావు.— అధ్యక్షా, మన రాష్ట్రానికి నూతన గవర్నరు గారు వస్తున్నారని పేపరులో చదివాము. ముఖ్యమంత్రిగారు కోరుకొన్న గవర్నరు గారు వచ్చారా లేదా? ఏదైనా వివరణ చేస్తారేమో అని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:— క్రొత్త గవర్నరుగారు వస్తారు.

PRESENTATION OF A PETITION

re: CONDITIONS OF FORM LABOUR ETC.

Mr. Deputy Speaker:--- Sri. Vemayya will present the petition.

Sri S. Vemayya:— Sir, under Rule 210 of the Andhra Pradesh Assembly Rules, I beg to present this great petition signed by about 4 to 5 lakh people. అధ్యక్షా, దానిలో regarding అనివుంది Contents ఇవి. ఇది మహా విజ్ఞాపన పత్రము. భారత దేశానికి స్వాతంత్ర్యము వచ్చి 20 సంవత్సరాలైనది. అయినను ఈ ప్రభుత్వపాలనలో సమాజములో అన్నివిధాల అట్టడుగున పడివున్న వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, ఇతర పేద ప్రజల పరిస్థితులు దుర్భరముగా వున్నవి. కండలు కరిగించి, కష్టించి పనిచేసి, తినడానికి తిండి, కట్టడానికి గుడ్డ, వుండడానికి ఇల్లు లేక బాధపడుతున్నాము. ఆహార సమస్య పరిష్కారము కావాలన్నా, వ్యవసాయిక, పారిశ్రామిక సంక్షోభము నుంచి బయట పడాలన్నా మొట్టమొదట ఈ దేశములో నిజమైన భూసంస్కరణలు అమలుజరపాలి. బంజరు భూములను పంపకము చేయాలి. వ్యవసాయ కార్మికుల, ఇతర పేదవర్గాల పరిస్థితులు చక్కదిద్దాలి. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రములోవున్న బంజరుభూములను వ్యవసాయానికి ఉపయోగమైన ఫారెస్టు బంజరులను, పోరంబోకులను, బంచరాయి,

ఖాజీజ ఖాతా వగైరా భూములను వ్యవసాయ కార్మికులకు, పేదలైన బంజరు భూముల సాగు దారులకు పంచి, పట్టాలు ఇవ్వాలి. పేద సాగుదారులను భూములనుంచి తొలగించరాదు. వ్యవసాయ కార్మికులకు న్యాయమైన కనీస వేతనాలు నిర్ణయించి అమలు జరపాలి. జీవితావసర వస్తువుల ధరలు తగ్గించి, గ్రామాలలో చౌక డిపోలద్వారా పేదలకు తిండి గింజలు సప్లైచేయాలి. పనులు కల్పించాలి. వ్యవసాయ కార్మికులకు ఇండ్లస్థలాలు మంజూరు చేయాలి. గిరిజనులకు ప్రత్యామ్నాయ జీవనాధారము కలిగేవరకు పోడు వ్యవసాయాన్ని అంగీకరించి, ప్రభుత్వోద్యోగుల భూస్వాముల అక్రమాలను అరికట్టి, వారి జీవన పరిస్థితులను మెరుగు పరచడానికి ప్రత్యేక కృషి జరగాలి. పేదలైన బంజరు సాగుదారులకు, వ్యవసాయ కార్మికులకు ఋణాలు మంజూరు చేయాలి. పన్నులు రద్దుచేయాలి. ఈ సందర్భములో సుమారు 20 వేల మంది వ్యవసాయ కార్మికులు ఈ రోజు తెల్లవారువరకు సిటీకి వచ్చారు. వారు ఊరేగింపుగా బయలుదేరి శాసనసభవరకు వస్తున్నారు. కాబట్టి ఈ మహా విజ్ఞాపన పత్రాన్ని తమకు అందజేస్తున్నాను.

(The petition was presented to the Deputy Speaker.)

MR. DEPUTY SPEAKER :—PETITION PRESENTED.

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, రెవెన్యూ మంత్రి గారు ఇక్కడ వున్నారు. కడప జిల్లాకు చెందిన కాంగ్రెసు వర్కరుపై వెంకటరెడ్డి అనే ఆయన 4, 5 రోజుల నుంచి మన శాసన సభా గేటువద్ద నిరాహారదీక్ష పూనివున్నారు. ఫిబ్రవరిలో నిరహార దీక్ష పూనినపుడు వ్యవసాయ శాఖ మంత్రిగారు సలహా చెప్పినందువల్ల విరమించుకొనడం జరిగింది. వారికి తహశీల్దారు యిచ్చిన 6 ఎకరాలు వీరు అనుభవిస్తూవుంటే ఈ భూములు మిలిటరీ వారికి అని కలెక్టరు రద్దు చేయించారట. వేరే 300 ఎకరాలు వుంది. అవి మిలిటరీ వారికి ఇవ్వవచ్చు ఈ ఎకరాలు అతనికి దక్కించే మార్గము ఏర్పాటు చేయించాలని చెప్పుకొన్నా జవాబు లేనందువల్ల నిరాహార దీక్షపూని చాల బాధపడుతున్నారు. అందువల్ల రెవెన్యూ మంత్రిగారు వెంటనే చర్యతీసుకొని అతని ప్రాణాలు కాపాడాలని మనవిచేస్తున్నాను.

Sri C. V. K. Rao :—Are the petitions going to be presented to the Committee?

Mr. Deputy Speaker :—Yes; they will be referred to the Petitions Committee.

Sri G. Siviah :—There is a great procession by the toiling masses of Andhra Pradesh. I will be glad if you will permit all of us to witness the process by adjourning the House for ten Minutes.

Mr. Deputy Speaker :—I do not think that is possible. Those members who desire can have the privilege of going and seeing the procession.

శ్రీ పి. సుబ్బయ్య.—శివయ్యగారు చెప్పింది జస్ట్ డిమాండ్. రాష్ట్రంలోని 20 జిల్లాల నుండి 20 వేల మంది వ్యవసాయ కార్మికులు వచ్చారు. అట్టడుగు సమాజంలో కష్టపడుతూ నికృష్ట జీవితం గడుపుతున్నవారు వచ్చినప్పుడు హౌస్‌ను ఎడ్జర్న్ చేయడం న్యాయం. ఈ న్యాయమైన కోర్కెను తమరు అంగీకరించాలి.

Mr. Deputy Speaker :—If members feel the importance, they can go and if there is no quorum the House will be adjourned automatically. (LAUGHTER)

శ్రీ ఆర్. మహానంద :—1937 వ సంవత్సరంలో రాజాజీ మంత్రి వర్గం వున్నప్పుడు శ్రీకాకుళం నుండి రైతులు పాదయాత్ర చేసి వస్తే వారు రిసీవ్ చేసుకొని వారి కష్టములు విని సలహా ఇచ్చారు. వారి కష్టాలు విని వారికి సరైన వాక్యాలు చెప్పడం అవసరం అని గమనించాలి.

Mr. Deputy Speaker :—Now call attention notices—

శ్రీ జి. లచ్చన్న :—సభాధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రితో సహా శాసన సభ్యులందరు వెళ్లి వారి నుండి మెమొరాండం పుచ్చుకొంటే మంచిది.

Mr. Deputy Speaker :—If members by themselves want to go, they can go and if there is no quorum the House will be adjourned.

శ్రీ కె. గోవిందరావు :—లీడర్ ఆఫ్ అపోజిషన్‌గారు చెప్పింది న్యాయం. మన చరిత్రలో మొదటిసారిగా వ్యవసాయ కూలీలు ఈ విధంగా ప్రదర్శన చేస్తున్నారు. అన్ని మూలల నుండి వచ్చారు. మనమందరం వెళ్లి వారికి స్వాగతం చెప్పడం చాలా మంచిది.

Mr. Deputy Speaker :—I cannot by myself give that leave.

Sri C. V. K. Rao :—Please allow us for about ten minutes.

Mr. Deputy Speaker :—I cannot by myself adjourn the House for that.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ముఖ్య మంత్రిగారు వెళ్లి. రిసీవ్ చేసుకొంటారా ?

Mr. Deputy Speaker :—If he so desires, he alone can go. If members feel, they can go. I cannot adjourn the House myself.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దానితో పాటు స్పీకరుగారు కూడ వచ్చి రిసీవ్ చేస్తే ఇంకా బాగుంటుంది

Mr. Deputy Speaker :—That is all right.

Sri G. Siviah :—Thousands of workers are coming peacefully. I request the Legislators and the Chief Minister to look into their grievances It is a very peaceful procession. They have their problems and want to see us. They want us to solve their problems in a peaceful manner. I think it will be just if you will be pleased to adjourn the House.

Mr Deputy Speaker :—I cannot adjourn the House; that is definite

శ్రీ పి. సుబ్బయ్య :—వారు ఎక్కడ్నుంచో వచ్చారు. ముఖ్యమంత్రి గారితో పాటు స్పీకరుగారు కూడ వెడితే డిగ్నిటి ఆఫ్ ది హౌస్. కనుక ఇది ఎడ్జర్న్ కావడం న్యాయం.

Mr Deputy Speaker :—He is there. You can go and make a request. I cannot.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇక్కడ లేబర్ మినిష్టరుగారు వున్నారు. లేబర్ డిమాండును వైండప్ చేస్తూ పది రోజుల లోపు ఫారమ్ లేబర్స్ యొక్క రేట్స్ రివైజ్ చేస్తూ స్టేట్‌మెంట్ చేస్తానని చెప్పారు. It is quite fitting and just that our hon. Minister for Labour has to make a statement revising the rates.

Mr. Deputy Speaker :—Now we will take up other work.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :—నిరహార దీక్ష గురించి మంత్రిగారు ఏమీ చెప్పలేదు. నెల రోజుల నుండి చేస్తున్నారు.

Mr. Deputy Speaker :—He has heard and made no statement. Why should I press him to do that ?

An hon Member :—He has been struggling for the last one month here.

Mr. Deputy Speaker : —How can he be compelled to do anything which he is not pleased to do?

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

*re :* ALLEGED THEFT OF ELECTRICITY ENERGY COMMITED TO THE TUNE OF Rs. 6000/- IN TALLAREVU VILLEGE EAST GODAVARI DISTRICT, AND SEEKING OF NEW CONNECTION WITHOUT PAYING THE FINE

Sri G. Siviah :—I have received a little information and also a press note that Mr. M T. Raju, the Chief Secretary to the Government of Andhra Pradesh, has used electric energy to the tune of Rs. 6000/- and above in a village known as Tallarevu in East Godavari District and I congratulate one of the Engineers of the Electricity Board who was able to catch him and fine Rs. 6000/-. I believe, the Chief Secretary has only paid Rs. 2,000/- towards that and the rest he has not paid and he is still using the energy, perhaps, by abusing his position. In this connection, Sir, I may submit I have been fined twice because I had not paid electricity charges from my little house at Puttur town. Consequently, electricity was cut down and I could not even read papers. When I committed a small negligence, I was

visited with that punishment. When a person as above has committed such things, I think, the Government should not tolerate because it is a theft and he is liable for criminal prosecution and other liabilities. I request the Chief Minister to take stern action in this case so that this will set an example to everybody and they will perfect themselves in future.

Thank you.

Sri C. V. K Rao :—On a point of order, Sir. We have given short notice questions also on this and what would be the fate of those things ? Will they come up ?

Mr Deputy Speaker :—How is this a point of order ? It is only a clarification. It cannot be point of order.

Sri C. V. K. Rao :—It is a clarification.

Mr. Deputy Speaker :—After these are over, he can ask that.

Sri K. Brahmananda Reddy :—All these short notice questions etc , were converted into Matters under Rule 74 and I was asked to make a statement.

Sir, a licence number 1409 of 66-67 was granted by the Collector, East Godavari, under the Rice Milling Act to Sri P. P. V. L N. Raju for a rice mill in Polakuru village and according to the information furnished by the Superintending Engineer, Vizagapatnam, the mill was constructed on a land belonging to Sri Kumara Varma, son of Sri M. T. Raju. An electric connection was given to the rice mill in August 1966 in the name of Sri M. T. Raju, but the actual consumer is Sri P. P. V L. N. Raju, the licensee of the mill. On 23-12-1967, the Assistant Engineer (Detection of Pilferage of Energy) Rajahmundry inspected the industrial service of the rice mill at Polakeru village and noticed the following defects :

(1) The middle element of the three amps meter was found reserved connected.

(2) The main seals were also found tampered with. Meter No. 25004 of 3 x 100 amps capacity.

(3) The three motors said to be of 15 horse power used for 2 coals and one sheller have no name plates and the sanctioned load was only 35 HP.

(4) The terminal cover was also found tampered with. Service was therefore disconnected on 27-12-1967. A notice was served on him on the mill on 26-12-67 making a provisional assessment of Rs. 6,543-28 for the estimated loss of energy and requiring payment of Rs, 3,431-64 for restoration of supply. Under the Board's instructions, in all such cases, reconnection is to be given on payment of 50% of the provisional penalty plus supervision and reconnection

charges. An amount of Rs. 3,431-64 was paid by the mill-owner and reconnection was given on 29-12-1967 on such payment. An appeal has been filed by Sri P. P. V. L. N. Raju before the Supsrintending Engineer Operation (Visakhapatnam). The appeal filed by Sri P. P. V L. N. Raju was received by the Superintending Engineer Operation (Visakhapatnam) on 3-2-1968. In his appeal, he has narrated that he is the holder of the rice milling licence and he had purchage the motors and other equipment and that he had been running the huller part of the mill since November 1966. He has also stated that he has paid the amount of Rs. 3,431-64 and obtained reconnection. He has also stated that he made efforts to get the service retransferred to his name and that he was asked to apply in the prescribed form after the transformer was erected. He has denied the allegations made by the inspecting staff and protested that he was not aware of the inspection at all and has asked for the refund of Rupees 3,431-64. The appeal is under consideration of the Superintending Engineer Operation (Visakhapatnam) and the later will have to decide whether or not the appelant Sri P. P. V. L N· Raju is entitled to the relief asked for.

It would appear from this that the person actually involved is Sri P. P. V. L. N. Raju, the licensee of the mill, and not Sri M. T. Raju in whose name the service connection stands.

శ్రీ ఎ. మాధవరావు: —Enquiry చేశారా?

Sri K. Brehmananda Reddy:—No disscussion, Sir.

శ్రీ ఎ. మాధవరావు: — Enquiry చేశారా, statements ఏమైనా చేశారా? లేకపోతే ఋనట్లయితే బినామి transactions ఏమైనా ఉన్నాయా అని enquiry చేశారా. ఊరికే statement చదివితే, దానివలన ఏమి లాభం లేదు.

Mr. Deputy Speaker --After all, if there should be a discussion, the whole thing will have no end. Generatly, under 74, the person who has given notice will make a brief speech and the statement of the Minister is read out.

శ్రీ టి.నాగిరెడ్డి(అనంతపురం): —ఈStatement Chief Minister గారు చేసి, last sentence లో అయిన ఒక మాటలో culprit కాదని ఒక decision ఇచ్చేశారు. That is the most inportant part of the statement. I would like to ask the Chief Minister whether.

Mr. Deputy Speaker —Could you under Rule 74 have a debate?

Sri T. Nagi Reddy:-When a damaging statement has been made by the Chief Minister, as against the culprits, who is the real culprtd. Then I cannot understand how this administation can be run on proper lines. A charge has been made. It has to be enquired in to and

properly enquired in to, if possible, by the Anti-corrnption Department which should go to into (he whole csse. But the Chief Minister comes and says that he is not at all involved as though —

Mr. Deputy Speaker:—Under Rule 74 how do all..

Sri T. Nagi Reddy:—Under 74 he could have said the whole thing, but not given credit to the particular officer. Why was he so interested to say that thatparticular officer is not at all involved and nothing is done by him or he knows nothing about it.

Mr. Deputy Speaker:-I feel there should be no discussion about it.

Sri C. V. K. Rao.-There can be a discussion.

Mr.Deputy Speaker:-There cannot be (Interruptions).

Sri T. Nagi Reddy:-It is a benami transaction (Interruptions)

Sri C. V. K. Rao:-Disscussion can be had on this.

Mr. Deputy Speaker:-There is no such provision.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — Rule 74 క్రింద discussion చేయకూడదని అన్నారు, బాగానే ఉన్నది. ఒక issue మేము House ముందు పెడుతున్నాము. దానిలో ఒక officer involve అయినప్పుడు, అందులో ఆయన పేరు ఉన్నప్పుడు, he is responsible for it.

Mr. Deputy Speaker :— No, no procedure ప్రకారం notice ఇచ్చి పెట్టండి. నాకు అభ్యంతరం లేదు.

శ్రీ టి. నాగిరెడ్డి :— ఈ procedure పేరుతో జరుగుతున్నటువంటి దుర్మార్గాన్ని ఇలాంటి corruption ను మనము బాటిచేయాలన్నట్లయితే-నాకేమీ objection లేదు. My point is since the highest officer of the State has been involved in this case,for the Government without even giving the details of the whole thing to come and say that it is perfectly all right is the most dangerous thing that can happen. It need not have been said here. I would wish even now a departmental enquiry is made by the Anti-Corruption Department.

Sri C. V. K. Rao :— It is a serious matter. The Chief Minister has been trying to shield the particular officer. That is my charge.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అధ్యక్షా, ఊరికే నలుగురు లేచి ఏదో ఒక cloud పెట్టాలని ప్రయత్నం చేయడం మంచి విషయం కాదు. దాని వల్ల ఏమి ప్రయోజనం కూడాలేదు. ఉన్నటువంటి విషయం ఏమిటంటె, ఇది ఎవరినీ shield చేయాలని కాదు. Shield చేయాలనుకొంటె, అసలు Assistant Engineer అక్కడికి పోయే వాడే కాదు అది కాదు point. It is not the point It is not the question of shielding. నేను ఒక మనవిచేసేది ఒక Rice Mill కు connection ఉన్నది. ఆ Rice Mill దగ్గర tamper అయిందని ఆయన తెలిపాడు. Rice Mill owner ఫలానా ఆయన ఉన్నారు. ఇది prima facie గా మనకు ఉన్నటువంటి facts.

శ్రీ ఎ మాధవరావు :— ఈ రోజులలో కావలసినన్ని బినామి transactins ఉన్నాయంటె, ఉండవచ్చు. ఆయన కూడా owner అవుతాడు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— మీరు పెద్ద లాయరు ఇక్కడ ప్రతిదానికి Law తీసుకురావలసిన అవసరం లేదు. ఉన్నటువంటి విషయం ఏమిటంటే. factual గా Collector నుంచి, S. E. నుంచి మనకు వచ్చిన information చదివి It wood appear from this - from the statement that I have made, from the information just now gathered - that the person actually involved is Sri P P. V. L N. Raju, who is the actual owner of the mill. The theft of energy took place with regard to the mill and the owner of the mill is Sri P.P.V L.N. Raju.

Sri C.V.K. Rao :—Where is the mill situated ?

Sri K. Brahmananda Reddi :—I have read that also. The mill is situated on the land of so, son of so and so.

Sri C.V.K. Rao :—What is the relationship of this particular man ?

Sri T. Nagi Reddy:—Why was the conection given in Sri M.T. Raju's name ? So, there is somethiug very fishy fishy about it. Why not make an enquiry when the high st officer is involved ?

Sri K. Brahmananda Reddy:—Whether an enquiry is called for is not a matter for consideration. The point is from the information some cloud is proposed to be thrown on the highest officer of the State.

Sri T. Nagi Reddy :—No, Sir.

Sri C. V. K. Rao :—That matters very little. Here is a serious allegation. We want to go into the whole thing. That all, but you want to whitewash the whole bussiness.

శ్రీ టి నాగిరెడ్డి :— Chief Minister గారు జ్ఞాపకం పెట్టుకోనవలసింది. మీ statmentలో M T. రాజుగారి పేరుతో connectionఇవ్వబడిందని చెప్పారు. అంటె అర్థం ఏదో ఒక transaction జరుగుతున్నటువంటి సందర్భంలో, ఆ connection తెచ్చుకోడానికి గాను M. T. రాజు గారికి చాలా సంబంధం ఉంటే తప్ప M. T. రాజు గారి పేరట factory కి connection రాదు. అసలు ముందే ఆ భూమికి సంబంధించినటువంటి విషయము కన్పడుతున్నది. మీరు చదివి నటువంటి దాంట్లో. కాబట్టి మొత్తంగా doubtful case గా ఉన్నప్పుడు. ఇది మొత్తంగా Anti-Corruption Department కు పంపించి enquiry చేయించ వలసిన అవసరం ఉన్నప్పుడు మీరు ఆ last sentence లో ఆయనను cover చేయాలని ప్రయత్నం చేయడం అనేది that is the most dangerons thing that can happen. Please do not cover anybody. It should not be allowed.

Sri K. Brahmananda Reddy :— There is no question of Anti-Corruption here point ఏమిటంటె, Rice Mill ఫలానా ఆయనది అది. ఈ

వేళది కాదుగా, అది 1966 సంవత్సరంలో ఇచ్చినటువంటి Rice Mill This Rice Mill.. is situated or erected on a land belonging to theon of Sri M. T. Raju.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— Chief Minister గారు ఒక వైపు purely legalistic గా చెప్తున్నారండి కాని, ఒక బాధ్యత గల ఆఫీసరుకు దూరపు సంబంధం ఉన్నటువంటి అనుమానం ఉన్నప్పుడు, బాధ్యత వహించి పరిశీలన చేసి ఆయన మీద ఏమీ బాధ్యత లేదని, నిర్దోషి అని రుజువుచేయవలసిన పరిస్థితులు ఉన్నాయన్నమాట. అది చేయకుండా, ముఖ్యమంత్రిగారు వచ్చి, అది prima facie అని purely legalistic గా మాట్లాడు తున్నారే అది పనికిరాదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అదికాదండి. అయ్యా, తమరు ఏమిచేసినారు Rule 74 క్రింద అడిగినారు. ఇప్పుడున్న information మాకు వచ్చిన సమాచారము చెప్పవలెను కదా! ఇప్పుడు Coll ctor నుంచి, S. E. నుంచి తెలుసుకొని ఇప్పుడు ఉన్నటువంటి సమాచారం ఏదో చెప్పవలెను కదా.

శ్రీ టి. నాగిరెడ్డి —సమాచారం చెప్పవచ్చును కాని ఆయనను cover చేయడానికి మీ opinion ఎందుకు చెప్పారు. You could have stopped with the news.

Sri K Brahmananda Reddy:—Theie is no Prima facie case.

Sri T. Nagi Reddy;—Prime facie he is invo'ved. There is no doubt about it

Sri K. Brahmananda Reddy:—I have said "it would appear from this statement......

శ్రీ జి. లచ్చన్న :—నాది ఒక మనవి. Rule 74 మీద సమాచారం చెప్పడం సబబే, కానివారు ఇచ్చిన సమాచారములోనే, మరొక స్పష్టంగా సందేహ పడవలసిన పరిస్థితి ఏర్పడింది. భూమి రాజుగారి కొడుకుది service రాజుగారిది, మిల్లు మరొకరిది అవి మూడు అంశములు విషయం ముఖ్యమంత్రిగారుఇచ్చినదే. ఒకేభూమి మీద ముగ్గిరి పేరట ఈ మూడు వ్యవహారాలు ఎందుకు జరిగినాయి. అది విచారించగలరా అని సభ్యులు అడుగుతున్నారు. విచారించగలమని చెబితే, అప్పుడు సందేహాలు నివృత్తి అవుతాయిగాని ఏమి ఫరవాలేదు అనిచెబుతూఉంటే, ముఖ్యమంత్రిగారికి కూడా ఇందులో ఏదో జోక్యముఉన్నదనే అనుమానంవస్తుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అట్లా సందేహపడడం అనవసరం. ఇప్పుడు దీనిలో furtherగా తెలుసుకోవాలనేది ప్రభుత్వముతప్పకుండా విచారిస్తుంది. నేను మనవిచేసేది, you unneccssarily try to rush to some conclusion of suspicions and things like that. That is not proper. ఇంకొకటి ఆలోచించండి. నేనేమీఒకరిని save చేయడంకాదు, ఒకరిని ఇరికించడంకాదు. ఇప్పుడేవో భూములు అందరికి ఉంటాయి. ఇక్కడ ఉద్యోగాలు చేస్తున్నాము. లేకపోతే M. L As. గా ఉన్నాము. వారు ఏదో కట్టుకొంటామంటే permision ఇచ్చి ఉండవచ్చును.

ఇప్పుడు వాళ్లుdirectly, not indirectly, నేను చెప్పేది, అసలు vicarious responsibilty, అసలు direct responsibility malafide గా ఉంచేటటువంటి responsibility, ఇవన్నీకూడ ఆలోచించకుండా ఊరికేమనము conditions కు rush కాకూడదండి. Certainly మీరందరు కూడా ఏదో చెబుతున్నారు కాబట్టి I can get it proved into. దానికేమి పెద్ద విషయం కాదు. But unuecessarily please don't cast any cloud. Pleasr don'e rush to conclusions don's create suspitions అని చెప్పుతున్నాను.

శ్రీ మాధవరావు :—ఎవరిపేరనయితే connection ఉండి theft జరుగుతుందో Electricity Act క్రింద—that man in whose name it is standing is liable to be prosecuted. Why action has not been taken? What are the reosons for it? What is the course of action that is being contemplated when you go against a poor man?

Sri K. Branmanauda Reddy :-No poor man, no strongman, Sir. ఇప్పుడు మాధవరావుగారి కారు ఉన్నదనుకోండి, అది వేమయ్యగారు తీసుకొన్నారు, accident జరిగింది. Car owner మాధవరావుగారు, దారిలో technical responsiblity ఎంతవరకు ఉన్నదనేది వేరు, moral culpabiility ఎంతవరకు ఉన్నవనే విషయం వేరు.

Sri G. Sivayya:—As a lawyer, you know very well how many persons are prosecuted on mere technical grounds? The Government wants us to co-operative with it to put down corrupntion. We are doing it.

Sri K. Brahmananda Reddy:—Mr. Sivayya also is a part of this Government.

Sri G. Sivayya True, I agree. In order to co-operated with the Government I have brought certain things to your notice and I am sure if you go deep into the matter, there is a lot of things. I request you with some responsibility to bring it to the anti-corruption Department's notice.....

Sri Ch. Rajeshwara Rao :—Mr. Sivayya is not part of the Government.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—యమ్. టి. రాజుగారి సంగతి యివాళ కాకుండ సంజీవరెడ్డిగారు కాంగ్రెసు ప్రెసిడెంటుగా వెళ్లేముందు విశాఖపట్టణంలో తమ యిల్లు యింకొకరికి power of attorney యిచ్చి వారికి అమ్మమని చెప్పినప్పుడు ఆ డాక్యుమెంట్సు....

Sri K. Brahmananda Reddy :—These allegations Mr. Gopalakrishnayya has been making consistantly against Mr. M. T. Raju for the last several years.

Sri Vavilala Gopalakrishnayya :—I have already brought this to the notice of....

Sri K. Brahmananda Reddy :—I am protesting. If he wants to make anything by way of an allegation, please put it in writing. I do not want ...

[Sri Vavilala Gopalakrishnayya rose in his seat]

K. Brahmananda Reddy :—What is the use? I request that these things should be expunged. A Member cannot raise off hand and go on making all sorts of allegations. If he wants, let him put it in writing and I am prepared to answer. If at random, people go at a tangent and go on making allegations, that is an unfair method.

(Again, Sri Vavilala Gopalakrishnayya rose in his seat)

Sri K. Brahmananda Reddy :—I Want to protest, Mr. Speaker. That is an unfair method and if we allow this, everything will go on, That is not the proper thing. Please give it in writing and give notice. and I am prepared to answer.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— ఈ విషయం సంజీవ రెడ్డిగారు యిక్కడ చీఫ్ మినిష్టరుగా ఉండగా డాక్యుమెంట్సుతోసహా తీసుకువచ్చి యిక్కడ పెట్టేశాను—తాను కాంగ్రెసు ప్రెసిడెంటుగా వెళ్లుతున్నాను, తెప్పిస్తాను అన్నారు. చీఫ్ సెక్రెటరీగారు ఏమన్నారంటే—వారికు యిదివరకే వేసి ఉంది, పర్మిషన్ యిచ్చాము అన్నారు. మళ్ళీ యిది జరుగుతోంది.

Sri K. Brahmananda Reddy :—No, he cannot offhand raise up here and make all sorts of allegations against everybody. If he has got anything special, let it come in writing; put it in writing. I am prepared to answer. If this kind of thing is allowed, nobody is safe and it is my responsibility to protect the officers.

Mr. Deputy Speaker :—Let me make it clear. Since ten minutes I have not been allowed to see anything; but all the members, by themselves, are raising in their seats and making all sorts of observations and replying to themselves. That itself shows that the House is not in order. You have been carrying on. You stand by yourself and you would like to make all observations that you want. That is not the method that we should follow. I am sorry for all these things. Number of times I was not allowing discussion. I never allowed discussion. I said there was no provision for debate; but still nobody is hearing and members stand up and begin to speak. When I said that was not allowed, you stand up and carry on all by yourselves.

Sri Ch. Rajeswara Rao :— A clarification.

(Some other hon. members also stood up)

Mr. Deputy Speaker :— No clarification. One after another.

Sri K. Brahmananda Reddy :— Let us close this here. The point is, all these allegations which Mr. Gopalakrishnayya is just now trying to make, they must be off the record. If he wants, certainly, whatever he wants to say, let him give notice and I am prepared to answer it. The second thing is the very fact that I have mentioned all the particulars, necessary particulars. I am not trying to hide

any fact. Whatever facts are brought to our notice by Collector, by the Superintending Engineer, I have put them before the House. It is not as if anybody is trying to shield anybody from the facts. The facts are there. Therefore, you cannot merely rush to the coneusion that somebody is trying to shield. There is no question of shielding.

(Mr. Speaker in the chair)

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— కలెక్టరు యిచ్చిన facts యిక్కడ పెట్టటంతో సరిపెట్టితే అది తప్పకుండ shield చేసినట్లు అర్థం వస్తుంది. పొలిటికల్‌గా బాధ్యత నిర్వహించవలసినా, అనుమాలు వచ్చినా, తగిన విధంగా పరిష్కరించడానికి బాధ్యత తీసుకోవాలి. Facts యిక్కడ పెట్టాము అంటే సరిపోదు. ఏ విధంగా ఎంక్వైరీచేసి, పరిష్కారం చేయాలో ఒక నిర్ణయానికి రావాలి. సూచనలు యివ్వాలి.

శ్రీ కె గోవిందరావు :— ఇది సామాన్యమైన వ్యక్తిని గురించికాదు. ఈ వ్యక్తి చాల ముఖ్యమైనవారు. చీఫ్ సెక్రటరీగా ఉన్నవారిని గురించిన సమస్య యిక్కడ వచ్చినప్పుడు, కొన్ని సందేహాలు కలుగతున్నప్పుడు, ముఖ్య మంత్రిగారు serious గా తీసుకొని సరైన ఎంక్వైరీ చేయడం వారికీ మంచిది, ఈ సభకూ మంచిది, మనందరకూ మంచిది.

Mr. Speaker :— I am not allowing any discussion. The member who has given notice of this matter is one Mr. Sivayya. Let Mr. Sivayya speak, whatever he wants to speak. I am not allowlng any discussion on this matter. If any member has made any remarks or observations regarding the conduct of any officer without the permission of the Speaker, all those things will be expunged from the record. I have been making a request to everybody : please do not make any statement without the permission of the Speaker. If you make any statement or any kind of allegations against anybody without the permission of the Speaker, without the matter being before the House, I told, you, that those things will not form part of the record. What I am saying is the matter is one under Rule 74 in which Sri Sivayya has given notice drawing the attention of the Chief Minister regarding alleged theft of electricity to the tune of Rs. 6,000 committed by the Chief Secretary or whatever it may be. Now Sivayya con certainly make a statement. After that I will ask the Chief Minister what he has got to say. I am not allowing any discussion on this matter. Every one of you have got a right to make any kind of allegations against any officer or any member of the House or any Minister. Please certainly put it in writing. send it to the concerned authority so that he may take necessary action against it. At random, indiscriminately, every member cannot get up here on the floor of the House and make all sorts of allegations and say that so and so is corrupt and so and so is dishonest. Thar is too much. This kind of making wild allegations against responsible people ....

(Sri Vavilala Gopalakrishnayya rose in his seat)

Mr Speaker :— I have been telling you, not once, but every time. If you feel that the present Ministry headed by the Chief Minister Sri K. Brahmananda Reddy is trying to shield any dishonest officer, you have got a right to bring a vote of non-confidence against this Government.

Sri C.V.K, Rao :—That is an ultimate question. In the meantime, we have got to bring to the notice of the Minister concerned he cannot shield. We are in the process of asking him not to shield and while in that process we cannot be considered that we are going out of the way.

Mr. Speaker :— Mr. Rao, I have been telling you. Simply because you have got the right of freedom of speech in this House and speak whatever you want, it will not be fair and you will not be justified in making wild allegations against persons outside who are not in a position to defend themselves.

Sri C.V.K. Rao :— We are not making any allegations.

శ్రీ టి. నాగిరెడ్డి :— ఈ రోజు జరిగింది అంతా ఒక్కటే. చీఫ్ మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారు ఆ విధంగా అన్నారు. వీటన్నింటిని బట్టి ఎం. టి. రాజుగారికి దీనితో సంబంధం లేదని అనిపిస్తున్నది అని ఒక స్టేటుమెంటు చేశారు. అసలు వారు చదివిన దానిలోనే ఎం. టి. రాజుగారికి సంబంధం ఉన్నదని తెలిపోతుంటే — ఆ జనరలైజేషన్ చేసినందు వల్ల తక్షణమే మేము లేచి — యీ జనరలైజేషన్ చాలా ప్రమాదకరమైనది; వారు ఇచ్చిన స్టేట్‌మెంటులోనే ఎం. టి. రాజుగారికి సంబంధం ఉన్నదని తెలుస్తున్నది కాబట్టి మీరు షీల్డ్ చేయవద్దండి అని చెప్పవలసిన అవసరం ఏర్పడింది అది మేము ఇక్కడ చెప్పకుండా నో-కాన్ఫిడెన్స్ మోషన్ కొరకు వెయిట్ చేసేటట్లయితే — Then we need not be here at all and allow the Chief Minister to make that statement and go away. The whole point was, a statement was called for by Sri Sivayya's call-attention motion. In that statement, the Chief Minister has made a generalization in which he has placed a particular thing that he is not involved, wherease this statement itself says that he is involved. That is where the crux of the problem arose and we have to ask him and very calmly at that: "Please don't shield him. It is no good. If it is necessary, make an enquiry into it. When it is a big officer that is involved in such a matter as this, it is much more necessary in the interests of democracy that an enquiry should be made, without making any general statement, giving full scope to run away with a good certificate. That is not proper". That is exectly what we are saying and nothing more.

Mr. Speaker :—This is a matter regarding levy of fine of Rs. 6,000 on Mr. Raju for theft of electricity or whatever it may be

Now while speaking on this issue I am only asking one thing :— Whether members will be justified in making all kinds of allegations, besides the point ?

Sri C. V. K. Rao :—Nothing of the sort is being done.

Mr. Speaker :—Whatever it may be, with regard to consumption of electricity either legally or illegally or regularly or irregularly, the Chief Minister can make a statement and if you are not still satisfied with it, it is a different matter. But taking this as an occasion, will members be justified in making a number of other allegations against him which are not connected with this matter.

Sri C. V. K. Rao :—Nothing of that sort is being done. The whole issue is this :

Mr. Speaker :—If I have got ears and if I heard clearly, did not Mr. Gopalakrishnayya make allegation ? Don't try to justify. If you have committed a mistake, the most graceful thing will be..

Sri C. V. K. Rao :—The whole issue is this. It is a matter connected with the integrity of administration.

Mr. Speaker :—Mr. Rao, you are not in any way concerned with this matter. I am telling .

Sri G. Sivayya :—I have given a short notice question, and this matter I have raised in the initial stages; it has croped up and the House is seized about this particular thing.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా ప్రతితడవా వోట్ అఫ్ సెన్సార్ సంగతి మాకుచెప్పటం న్యాయంకాదు. ఎందుకంటె మేము ఫైనల్‌గా తీసుకువచ్చేది అదే. ఆ స్థితికి పోవటం కాదు.

Mr. Speaker :—I am telling one thing : You might commit a mistake. I might commit a mistake. But when you are convinced that you committed a mistake, the most graceful thing will be to withdraw the wrong statement made by you, or if you have comitted a mistake, you regret you have committed a mistake. What I am saying is, either from this side or from that side I do not like members making allegation without any basis,—wild allegations If you have got material, please put it in writing and you can even bring a vote of censure against that particular officer for those reasons.

(Sri Vavilala Gopalakrishnayya rose in his seat)

Mr. Speaker :—Mr. Gopalakrishnayya, because you have got the right of freedom of speech, can you speak anything against any officer,—whatever you want ?

Sri Vavilala Gopalakrishnayya :—I have brought all the records in the Assembly when Sri Sanjiva Reddy was the Chief

Minister. It was all on record; and I have given the records. It is already in the records and it is with the Government.

Mr Speaker :—Mr. Sanjiva Reddy is not here; we do not know what you have done· nor was I there, nor any of the members is aware of that. What is the use of your saying that "I brought these things to the notice of the Chief Minister ?" We do not know what things were brought to his notice and whether he knows about it. It was Sanjiva Reddy who had to reply to that, not myself nor the....

Sri Vavilala Gopala krishnayya :—I have given the records.

శ్రీ జి. శివయ్య :— అధ్యక్షా, తమరు ఎలిగేషన్సు తీసుకురాకూడదు అని అన్నారు....I am new to this Assembly.

Mr. Speaker :—New to this Assembly ? You are one year old.

Sri G. Sivayya :—Only one year old, Sir.

Mr. Speaker :—What I said was . .

Sri G. Sivayya :—My submission is, I dare not submit certain things outside, because I know the law. I only feel that I have got the freedom at least on the Floor of the House.

Mr. Speaker :—Mr. Sivayya, please understand me correctly. If you have got material, you are at perfect liberty to make any kind of allegation. I do not want you to spare any Minister or officer if he is corrupt, provided you have got the material; otherwise, simply do not make wild allegations that this man is corrupt, that man is corrupt etc. That would not be proper. I do not want you to spare anybody. I want you to be vehement.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, తమరు చాలా సమర్థవంతంగా సమాచారం చెప్పారు. అందులో సందేహం లేదు బాధ్యతారహితంగా అమాంతంగా కొన్ని అభాండాలు వేయటం మర్యాదకాదు. ఈ సందర్భంలో ఆ ఉద్దేశ్యంతో యీ అవకాశం ఉపయోగించుకొని ఒక ప్రత్యేకమైన అధికారిపైన అమాంతంగా అభాండాలువేసే ధోరణిగాని, ఆ పద్ధతిగాని జరగ లేదని మనవిచేస్తున్నాను. శివయ్యగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రిగారు కలెక్టర్‌గారు అక్కడి అధికారులు ఇచ్చిన వివరాలు చెప్పారు. అందులో యీ సభవారికి అర్థం అయింది ఏమిటంటే—ఇందులో ఏ అధికారి ప్రసక్తి అయితే వస్తున్నదో ఆ అధికారికి చాలా దగ్గరగానే సంబంధం ఉన్నట్లుగా కనబడుతున్నది. స్పష్టంగా ద్యోతకమవుతున్నది. అటువంటి పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు ఆఖరున వచ్చి సమాచారానికి సంబంధించిన బాధ్యతలు

పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు ఏమాత్రం పట్టనట్లుగా లీగల్ స్టిక్‌గా చూస్తే ప్రైమా ఫేసీ కేసు లేనట్లుగా చెప్పారు. దానితో చర్చ బయలుదేరింది

Mr. Speaker :—Let us not have any more discussion.

Sri G. Sivayya :—In the statement he said that an enquiry would be made.

Mr. Speaker :—Don't create more heat when everything is cooling down.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మేము ఎప్పుడూ హీటెడ్‌గా మాట్లాడటంలేదు. మేము ఏదైతే ఉన్నదో, అది బయటపెట్టినపుడు చిక్కు వస్తున్నది

Mr. Speaker :—You have got that right, but the only thing is, అనవసరంగా, వైల్డ్‌గా చేయవద్దని చెబుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మేము వైల్డ్‌గా చేయమండి. ఆ ధోరణిలో ఒక అంగుళం కూడ ముందుకుపోము

Mr. Speaker :—We shall take up the next motion.

*re* : Alleged harassment and coersion resorted to by the Revenue officials in the matter of collecting land revenue in several parts of the State.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, నేను యీ కాల్ ఎటెన్షన్ మోషన్ 13వ తేదీన ఇచ్చాను ఈ సందర్భంలో నాకు ప్రతిరోజు టెలిగ్రామ్స్, టెలిఫోన్లు వస్తున్నవి. దరిమిలా వచ్చిన కొన్ని కంప్లెయింట్స్, రెవిన్యూ అధికారుల ఇరెగ్యులర్ అండ్ హై హేండెడ్ చర్యలు గురించి 15వ తేదీ గౌ. మంత్రి గారికి ఉత్తరం వ్రాశాను. అనేకరకాలైన అక్రమాలు, అరాచకాలు జరుగుతూ ఉన్నాయి.

Mr. Speaker :—I do not want to interrupt you and stand in your way. You can take whatever time you want. The only thing is please remember that I have got still 5 other call-attention motions and you can take whatever time you want and I do not stand in the way of any member. The only thing is you do not have the opportunity of discussing on other demands. Please bear that in mind.

శ్రీ జి లచ్చన్న :— అధ్యక్షా, నేను అనవసరంగా ఒక క్షణం అయినా యీ సభా కాలం వృధాపుచ్చనని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారుకూడ ఇక్కడ ఉంటే మంచిదని నా ప్రార్థన. నిన్ననే నాకు ఒక టెలిగ్రామ్ వచ్చింది ఒక స్త్రీపైన జరిగిన సంగతి—చీరాలనుండి వచ్చిన టెలిగ్రామ్ తమకు చదివి వినిపిస్తాను.

" On 16-3-68, Chirala Revenue authorities misbehaved with Madala Mahalakshmamma of Edigalapadu ( Stop ) Authorities without assigning reason removed forcibly 5 cloth pieces from shop Mahalakshmamma pleaded her husband is away authorities not caring pushed her aside. Villagers intervned and requsted proper behaviour with lady. Authorities changed tneir version and demanded land revenue on from her. For mere intervention on her behalf, false cases reported against 5 persons. Villagers agitated. Pray immediate intervention. "

The following telegram I received from Mr. Simha Jagannadham this morning :—

" Tahsildar, Tekkali, harassing ryots for land revenue. Pair of bulloks of Erramala Suranna, Danta village, Tekkali and trucks attached illegally by Revenue Inspector of Kannamavalasa Firka and Deputy Tahsildar, Tekkali on 18-3-68. "

Petition of Kanaparti Lakshmayya and Kanaparti Ramajogayya, Gandray, Jaggayyapet Taluka, Krishna District regarding attachment of seeds without replying to the objections raised by the ryots and without giving the minimum stipulated time for attaching after issue of form No. 6

Petition by D R. Gogineni, Peddanandipadu village, Bapatla Taluk, Guntur District, regarding illegal attachment of paddy of Sri Nallamuthu Basavayya in his absence by using force on his wife and also arresting him after the later hour at night at 9 p. m. on 12-3 68.

Another petition by Sri Dalina Lakshmikanthayya, President Chilakalurpet Constituency, Swatantra Party, Eddanapudi, Guntur District, regarding the attachment of 5 she buffaloes by using force on the wife of Sri Muddana Subbarao in his absence and threatening them with arrests etc. on 11-3-68 at 4 p. m.

Another petition by Khaza Subbarao s/o Veerabhadrayya, Chevuru, Kaikaluru Taluk, regarding the attachment of his property even though he paid Rs. 200 towards land revenue leaving a balance of only Rs. 100 for which requested time of two or three days. Further his second son Sri Veerabhadrarao was also arrested on 9-3-68 and taken away to somewhere.

Another petition by Sri N. Venkataswamy, Krishna District Swatantra Party President regarding the arrest of Mandava Bhaskara Rao of Monna village by falsely alleging that he used force on the Revenue authorities and also on some others who were not living in that village.

(Mr. Deputy Speaker in the chair)

ఇవన్నీ కూడ దరిమిలా వచ్చినటువంటి information నేను ఆ రోజున మన privilege motion తో ఇచ్చినవి ఏమిటంటే—సోంపేట తాలూకా జింకిభద్ర గ్రామంలో 16-2-68 వ తేదీన ఒక ధాన్యపు పాతర ఇంటూరు అ:ప్ర.వి. భూమిలో

పాతిపెట్టిన grain pit జబరదస్తీగా వచ్చి, notice యివ్వకుండానే, ఆ pit త్రవ్వించి పట్టుకు వెళ్ళడం జరిగింది. తరువాత మరొక రోజు ఇచ్ఛాపురం తాలూకా బెజ్‌పుటుకు, జగతి మాణిక్యపురం గ్రామాలలో నోటీసులు ఇవ్వకుండా జబరదస్తీగా వచ్చి, వసూలు చేయడం జరిగిన సందర్భంకూడ యిందులో తెలియజెయడం జరిగింది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం తాలూకా కామన పల్లిలో, టెక్కలి తాలూకా వజరపుగత్తులోను అక్రమమైన జప్తులు గుంటూరు జిల్లాలో మన ముఖ్యమంత్రిగారి తాలూకా, నరసరావుపేట తాలూకా కామవర పల్లిలో శిస్తులు తప్పనిసరిగా కట్టాలి అంటే జప్తులు చేసుకోండి మేము అభ్యంతరం చెప్పాము, కోర్టు తీర్పు వచ్చేవరకు మేము ఆగుతాము అని స్పష్టంగా చెపితే— కాదు, ఈ లోగా కట్టాలి అంటే. చట్టానికి అనుకూలంగానే. ప్రభుత్వ ఉద్యోగుల అధికారాన్ని ధిక్కరించకుండా జప్తు చేసుకోమంటే జప్తు చేయకుండా పద ముగ్గురు రైతులను fire case ఒకటి సృష్టించి arrest చేయడం జరిగింది. కైకలూరు తాలూకా విషయం తమకు మనవిచేశాను. గొల్లపూడి గ్రామంలో సుమారు 20 బఱ్ఱెలు జప్తుచేసి తీసుకువెళ్ళి బందిల దొడ్డిలో పెట్టడం జరిగింది. ఏదైన ఆస్థి జప్తు చేస్తే స్థానికంగా పెద్ద మనుష్యుల పరంగా ఉంచాలి. 5 రోజులలో చెల్లించకపోతే ప్రభుత్వ ఉద్యోగులకు వేలం వేసే అధికారం ఉంటుంది. అట్లా కాకుండా పాలు తీసుకుంటున్న బఱ్ఱెలను తీసుకుపోయి బందిల దొడ్డిలో పెట్టడం జరిగింది. కృష్ణా జిల్లా మొవ్వలో మండప బలరామయ్య అనే ఆయన యింటికి, ఆయన యింట్లో లేనప్పుడు వెళ్ళారు. 20 ఏళ్ళు 10 ఏళ్ళు వయస్సు గలిగిన యిద్దరు ఆడపిల్లలు, 60, 70 ఏళ్ళ వయస్సు కలిగిన ముసలమ్మ యింట్లో ఉన్నారు మా నాన్న ఊరు వచ్చిన తరువాత రమ్మంటే. ఆడపిల్లలను త్రోసుకొని ఇంట్లో వెళ్ళి మంచం తీసుకుపోయి attach చేయడం జరిగింది. ఇదేమి అన్యాయం? తండ్రివస్తే ఎక్కడికైనా పారిపోతాడా? వస్తాడు అంటే కొట్టవచ్చినారని చెప్పి false case create చేసి వాళ్ళమీద criminal చర్య తీసుకోడానికి ప్రయత్నించడం. ఇట్లాంటివి జరుగుతున్నాయి. గొల్లపాలెం, సుల్తానగరంలో అసలు భూమికి ఏమి సంబంధంలేని మనిషి. అన్నగారిపేర భూమి ఉన్నది. అన్న ఎప్పుడూ కడుతూనే ఉన్నాడు తమ్ముడు దుకాణం పెట్టుకంటే notice లేదు ఏమిలేదు. ఆ కిరాణా దుకాణంలో అమ్ముకునే త్రాసు జప్తుచేయడం ఆయన అమ్ముకుంటున్న సామాను, బస్తా గింజలు జప్తుచేయడం జరిగింది. కపిలేశ్వర పురం గన్నవరం తాలూకాలో కూడ మగమనిషి లేకుండా భార్య వున్నప్పుడు యింట్లో జొరబడి రేడియో వగైరాలు జప్తుచేయడం జరిగింది. ఈ విధంగా చేస్తూ ఉంటే మొన్న revenue demand లో నేను మనవి చేసినట్లుగా ప్రభుత్వం తాను చేసిన చట్టాన్ని—ప్రభుత్వం పన్నులు వసూలు చేసుకోడానికి హక్కు లేదని నేను అనను, తమకుకూడ తెలిసే ఉంటుందని నా విశ్వాసం. ఈ నెల 7వ తేదీతో ఈ 1967 వ చట్టానికి సంబంధించి High Court లో 10 పైగా రిట్‌లు పడడం అవన్నీ High Court వారు పూర్తిగా విచారణచేసి judgement ఈ వారం

లోనో వచ్చే వారంలోనో వస్తుందనే సంగతి ప్రభుత్వానికి అందరికీ తెలిసినటువంటి నగ్నసత్యం judgement రాబోతున్న సందర్భంలో—తమకు తెలిసినదే. 62వ చట్టం High Court రద్దు చేసినా ప్రభుత్వం Supreme Court కు appeal పెడితే Supreme Court ఖాయపరచడం అదనంగా వసూలు చేసిన డబ్బు వాపసు యివ్వమని order యిచ్చినా యివ్వకుండా దానిని చలామణి చేసుకోడానికి 67 వ చట్టం తెచ్చారు. అందువల్ల రైతులకు, డబ్బు మనం కట్టేస్తే తిరిగి ప్రభుత్వం దగ్గరనుంచి రాదు. మనకు వాపసు కాదు. ఎందురా రాదు అనేది యీ రోజున ప్రత్యక్షంగా ఋజువు అయింది. ప్రత్యక్షంగా చెపుతున్నాము. ఇందులో రహస్యం లేదు. High Court త్వరలో నే తీర్పు యివ్వబోతున్నది. గవర్నమెంటుకు కట్టిన డబ్బు మాత్రం, హై కోర్టు యిది అక్రమం అని చెప్పినా తిరిగి మనకు దక్కుతుందనే నమ్మకం పోయింది. కాబట్టి తొందరపడి శిస్తులు చెల్లించవలసిన అవసరంలేదు. కాని అధికారులను ప్రభుత్వం ఒత్తిడిచేసి రెచ్చగొడుతున్నది. అందువల్ల వారు తప్పకుండా వసూలుకు రాకతప్పదు అధికారులతో తగాయిదా అక్కరలేదు. జప్తులు చేసుకుంటాము అంటే జప్తులకు ఆస్తులు యివ్వమని చెపుతున్నాము. యివ్వవద్దని మేము చెప్పడం లేదు. జప్తులకు ఆస్తులు అప్పజెప్పండి గాని తొందరపడి డబ్బు కట్టవద్దని మేము వారికి సలహాలు యిస్తూ ఉన్నాము. Decent Democratic Government చేయవలసిన కనీస ధర్మం ఏమిటంటే—కోర్టు తీర్పు యివ్వబోతున్న సందర్భంలో ఎందుకు తొందరపడాలి ? తీర్పు యిచ్చిన తరువాత మనం గెలుచుకొంటే రైతు చచ్చి పోయినా ఆ రైతుల తాలుకు వారసులు పోయినా ఆ భూమిని ఆక్రమించుకొనే అధికారం ఎప్పటకీ ప్రభుత్వానికి ఉన్నది. రావలసిన డబ్బు రాబట్టుకోడానికి ఎప్పుడూ ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. అటువంటి సందర్భంలో ఆ మర్యాద పాటించక పోవడం సరేగదా, తాము pass చేసిన చట్టంలో నిబంధనలు, 7వ సెక్షన్‌లో 2వ clause ప్రకారం 1వ ఫారం ఇవ్వాలి. మూడవ clause ప్రకారంగా వచ్చిన ఆక్షేపణలమీద orders జారీ చేయాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇది call attention. ఈ సందర్భంలో Act. Sections ఎందుకు ? ఆ instances గురించి చెప్పండి.

శ్రీ జి. లచ్చన్న :—ఆ instances, ఉన్న అరాచకం ఏదో మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తయారు చేసిన చట్టంలోవున్న ధర్మాలు ప్రభుత్వోద్యోగులే పాటించడానికి సిద్ధంగా లేనప్పుడు యింక దేశంలో అరాచకాన్ని ఎవరు రెచ్చకొడుతున్నట్లు ! అధ్యక్షా, ఈ సందర్భంలో యింకొక విషయం కూడా చెప్పాలి. న్యాయ స్థానంలో ఒక విషయం వున్నప్పుడు యీ ప్రభుత్వం తొందరపాటుగా ఎందుకు వ్యవహరిస్తూ వుంటుందో నాకు అర్థం కావడంలేదు. శిస్తులు వసూలు చేయడంలేదని కొందరు తహసిల్దారను అన్యాయంగా అక్రమంగా బదిలీలు చేస్తున్నారు. నంద్యాలలోను, తెనాలిలోను జరిగిన సంఘటనలను గుర్తు

చేసుకోవలసిందిగా చెబుతున్నాను. శిస్తులు చెల్లించనివారినుండి జప్తులు విపరీతంగా అక్రమంగా చేస్తున్నారు. ఇది చాలా దారుణమైన పరిణామాలకు దారితీస్తుందని మనవి జేస్తున్నాను. దీనిపై మంత్రిగారు కలెక్టరుచేత డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధంగా వున్నారా? అని అడుగుతున్నాను మేము అంతా బాగానే చేస్తున్నాం అని చంకలు గుద్దుకోవడం మంచిదికాదని చెబుతున్నాను. డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ జరిపించండి; విచారణలో నీరు అక్రమమైన జప్తులు చేయడంలేదని prove అయినట్లయితే నేను మీరు యిచ్చే తీర్పుకు తలవంచుతానని మనవి జేస్తున్నాను. ప్రభుత్వం తాను చేసిన చట్టానికి లోబడతానని ప్రవర్తించటం లేదని మనవి జేస్తున్నాను. ఇది మంచిది కాదు. ఈ విధంగా యిక ముందు కూడా చేస్తువున్నట్లయితే, ప్రజలను వారి గతికి వారిని వదిలివేసినట్లయితే ప్రజలే వీటికి సరియైన సమాధానం చెప్పగలరని మనవి జేస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, వీరికి యీ information అంతా ఎక్కడనుండి వస్తున్నది? స్వతంత్ర పార్టీ ఆఫీసునుండే వస్తున్నదా; మరెక్కడనుండయినా వస్తున్నదా?

శ్రీ జి లచ్చన్న :— ఎక్కడనుండి వస్తున్నదో వారు కాస్త బయటకు వచ్చి చూస్తే ప్రజలు ఏరకంగా వున్నారో తెలుస్తుంది. ఈ ప్రభుత్వం ఎన్ని అక్రమాలను చేస్తున్నదో చెప్పడానికి మాటలుకూడా చాలవు జప్తులు చేయడం, బెదిరించడం ఆడవాళ్లపై చేతిపై చెయ్యివేసే దౌర్భాగ్య స్థితి యీ ప్రభుత్వానికి వచ్చిందంటే యింక వీరు పాతాళ లోకానికి పోయినా పాపంపోదని మనవి జేస్తున్నాను.

శ్రీ వి. బి రాజు :—ప్రతిపక్ష నాయకులు, గౌతులచ్చన్నగారు చర్చలో ఆయన stock లో వున్న phraes అన్నీ వుపయోగించేశారు. ఎన్నో విషయాలు కూడా involve చేశారు మంచిదే. ఇది ఏదయినా రాజకీయ ప్రయోజనానికి వుపయోగిస్తే నేను దానిని కాదనను.

శ్రీ జి. లచ్చన్న :—ఇది తొందరపాటు సమాధానం. ఈ విధంగా సమాధానాలు చెప్పడం మంచిది కాదని చెబుతున్నాను. అడిగిన దానికి సరిగ్గా సమాధానం చెప్పండి ఎంక్వయిరీ పెట్టండి. ఇందులో ఏదయినా అబద్ధమని వారు ఋజువు చెయగలిగితే నేను సభాపతి యిచ్చే శిక్షకు సిద్ధంగా వున్నానని చెబుతున్నాను. దీనిపై వారు సిద్ధంగా ఉన్నారా? అని అడుగుతున్నాను. ఊరికే ఇటువంటి పక్కదాటు సమాధానాలవల్ల ప్రయోజనం లేదని చెబుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, కోపంకూడా ఒక బలహీనత. కేసు strong గా లేనప్పుడు—

శ్రీ జి. లచ్చన్న :—నవ్వుతూ గొంతుకలుకోసే సమాధానాలు చెప్పకుండా కాస్త వారు—

శ్రీ వి. బి. రాజు :—మనం కోర్టులలో చూస్తూ వుంటాము. తన కేసు గట్టిగా లేనప్పుడు కాగితాలు బల్ల కేసి గట్టిగా కొట్టడం, జరుగుతూ వుంటుంది.

శ్రీ జి. లచ్చన్న :—ఇది బండి ముందు, గుర్రం వెనుక కట్టే సమాధానం; గుర్రంతోక పట్టుకుని వేలాడే పద్ధతి. ఇదంతా అనవసరం. నేను చెప్పినట్లుగా ఆయా గ్రామాలలో జరుగుతున్నదో లేదో చెప్పమనండి.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, వారి point కు నేను సమాధానం చెబితే వారు సమాధాన పడతారా ?

శ్రీ జి. లచ్చన్న :—నేను పబ్లిక్ ఎంక్వయిరీ కోరుతున్నాను. గంప్లెయి నెంట్ కి నోటీసు యిచ్చి జరపమనండి. దానికి వారు అంగీకరిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, ఇది లచ్చన్న గారి పొరపాటు కాదు. వారు ఎవరో పంపించిన వార్తలపై ఆధారపడి మాట్లాడుతున్నారు. వారికి వచ్చిన వార్తలను, అసలు పరిస్థితులు ఏ విధంగా వున్నాయో వెరిఫై చేసుకోవడం మంచిది.

శ్రీ జి. లచ్చన్న :—వెరిఫై చేసి చెబుతున్న విషయాలే. నేను మూడు రోజులు కృష్ణాజిల్లా తిరిగాను, మొవ్వ వెళ్లాను. బందరు వెళ్ళాను, గుడివాడ వెళ్లాను.

శ్రీ వి. బి రాజు :— లచ్చన్నగారు, నాకు యింతకు ముందు వ్రాసిన ఉత్తరాన్ని కూడా కలెక్టరుకు పంపించాను. పరిశీలించమని చెప్పాను. ఇందులో ప్రభుత్వమేమీ పొరబాటుగాని, జాప్యంగాని ఏమీ చెయ్యలేదు. నేను ఒక విషయం వారి దృష్టికి తీసుకువస్తున్నాను. లచ్చన్నగారు 13 వ తేదీన వ్రాశారు 12—3—68 నుండి land revenue collect చేయబడుతున్నది అన్నారు.

శ్రీ జి. లచ్చన్న :—అది మార్చి కాదు, ఫిబ్రవరి గొప్ప తప్పే పట్టు కున్నారు.

శ్రీ వి. బి. రాజు :—లచ్చన్నగారు, చెప్పారు కాబట్టి దీనిని అక్కడనే వదిలేస్తాను ఇంక, యిది ఏ కలెక్షను? అనేకరకాలైన కలెక్షన్సు వున్నాయి. దీని క్రింద. వారిని కాస్త వెరిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా. ప్రతి కలెక్షన్‌కు సంబంధించి ఎంక్వయిరీ జరపాలంటే, అది సాధ్యమయ్యేదేనా? గవర్నమెంటు అన్ని instructions వారికి ఎప్పటికప్పుడు యివ్వడం జరుగుతూనే వున్నది. నోటీసులు యివ్వకుండా, అబ్జెక్షన్స్ వినకుండా తొందరపడి వస్తూలు

చేయడమనేదేమీ లేదు Income tax, excise మొదలైన collections అనేకం వున్నాయి.

శ్రీ వి. బి. రాజు:—నేనేమి అబద్ధం చెప్పడం లేదు. ఆ ఆఫీసరు ఎవరో-తహశీల్దారు ఎవరో, డెప్యూటీ తహశీల్దారు ఎవరో నాకూ తెలియదు—వారికీ తెలియదు. ఇప్పుడు వారు చెప్పిందంతా వేదం, నేను చెప్పిందంతా అబద్ధం, పురాణం అంటే ఎట్లా ?

శ్రీ జి. లచ్చన్న:—నేను చెప్పింది వేదం కాదు, వారు చెప్పింది సత్యం ఎన్నటికీ కాదు. అది లోకానికంతకూ తెలుసు. కాని, నేను మనవి చేసేది....... let us get to truth. అప్పల తాలూకు బాకీల గురించే ఏయే జప్తులు జరిగాయని చెబుతారా ?

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, నేను ఒకటి మనవి చేస్తున్నాను. ఇవన్నీ ఇండివిడ్యువల్ కేసులు, ఖమ్మంలో జరిగింది, బోధన్‌లో జరిగింది, శ్రీకాకుళంలో జరిగింది అనేది—ఎక్కడైనాసరే, ఎవరైనా ఆఫీసరు ప్రత్యేకంగా ఇటువంటి అత్యాచారం చేసి, లాకు విరుద్ధంగా చేశాడంటే—ఆ పార్టీని ఆ ఆఫీసరుమీద ఒక డెఫినిట్ కంప్లయింటు యివ్వమనండి, టైము యివ్వమనండి, అప్పుడు నేను ఎంక్వయిరీ చేయించకపోతే... ....

శ్రీ జి. లచ్చన్న:—తేదీలు, ఊరు, మనిషి పేరు—అన్నీ డెఫినిట్‌గా యిస్తున్నాను కదా ?

శ్రీ వి బి రాజు:—ఈ తేదీలతో ఏమి అవుతుంది ? నేను కలెక్టరులకు పంపించాను. 13 వ తేదీని యిచ్చి 19వ తేదీకల్లా తెమ్మంటే ఎట్లా ? జనరలు ఎలిగేషన్సు చేస్తే ఎట్లా ? సెక్రటేరియట్‌లో నేను విచారించాను. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లా కలెక్టరులను కూర్చోపెట్టి అడిగాను. వారికి కంప్లయింట్సు లేవు. మరి వారు, కలెక్టరు దగ్గరకు ఎందుకు పోలేదు ? Collector is accessable to each and every body.

శ్రీ జి. లచ్చన్న:—వారు జనరలుగా సమాధానం చెబుతున్నారు. నేను 13వ తేదీన యిచ్చిన కాల్ అటెన్షను మోషనులో నం. 1 చింకిబద్రలో దినగ దండాధికారియొక్క పాతర 16-2-68 వ తేదీన త్రవ్వ బడిందని వ్రాశాను. ఇది అబద్ధమంటారా ?

శ్రీ వి. బి. రాజు:—మాణిక్యాపురం—Land Revenue is being collected after serving the requisite notice.

శ్రీ జి. లచ్చన్న:—చింకిబద్ర సంగతి చెప్పండి అది నం. 1, దానిని గురించి చెప్పమనండి,

Sri V. B. Raju:—"Revenue Officials have been resorting to methods of coersion in the house of Sri Zangi Dandadhikari, grain pit was opened forcefully . . . . :

ఫోర్సిబ్లీ అంటే గ్రెయిన్ పిట్—పాతర—గడ్డపార పెట్టి త్రవ్వకపోతే ఎట్లా వస్తుంది? ... ... and 10 bags of paddy were taken without serving requisite notice.

శ్రీ జి. లచ్చన్న:—గ్రెయిన్ పిట్ మీదే గడ్డపార వేశాము కాని మనిషి మీద వేయలేదని వారికి తృప్తా ?

శ్రీ వి. బి. రాజు —వారి ఎలిగేషను ఏమంటే—నోటీసు యివ్వకుండా పది బస్తాల ధాన్యం అలాట్ చేసి తీసుకుపోయారు అని ఒకవేళ అలాట్ చేసి వుండవచ్చు ......

శ్రీ జి. లచ్చన్న:—నేను అడిగినదానికి సమాధానం చెప్పమనండి. అది జరిగిందో లేదో చెప్పకుండా డొంకతిరుగుడు సమాధానం చెబితే ఎట్లా ?

Mr. Deputy Speaker :— He wants full information. Have you got it ?

శ్రీ వి. బి. రాజు:—వారు వ్రాసిన కేసులలో నిజంగా ఎంక్వయిరీ చేయాలంటే 6 నెలలు పట్టుతుంది.

Mr. Deputy Speaker:—So, in one sentence, you have yet to get the information.

శ్రీ వి. బి. రాజు:—ఈవిధంగా యిస్తే It cannot be got. ఆ వూరిలో అయింది, యీ ఊరిలో అయింది అంటే... ....

Mr. Deputy Speaker:—He has given a specific instance.

శ్రీ వి. బి రాజు:—అధ్యక్షా, నేను యివన్నీ కలెక్టరుకు పంపిస్తున్నాను. I am sending all these to the Collectors concerned.

Mr. Deputy Speaker:—You could have said that today the informati n cannot be given.

శ్రీ వి బి. రాజు:—ఆ ఒక్క మాటతో తృప్తి పడితే—

Sri G. Latchanna:—" No, No". 27 వ తేది వరకు టైము తీసుకున్నా నాకు అభ్యంతరం లేదు. నేను అడిగినవాటికి సమాధానం మీరు చెప్పించుతారో లేదో నాకు చెప్పండి.

Sri V. B Raju:—I am going to get replies for all the allegations he has made.

Mr. Deputy Speaker:—Then, again, answer ?

Sri V. B. Raju:—There is no question of making another reply. I am required to make a statement: I am making the statement.

శ్రీ జి. లచ్చన్న:—నేను ఫాక్ట్స్ అండ్ ఫిగర్స్‌తో మాట్లాడుతూ వుంటే రిప్లయిస్ తెప్పించుకోకుండా జనరలు ఉపన్యాసం రాత్రి వదుకొని ఆలోచించి తెచ్చి యిక్కడ చెబితే ఎట్లా ?

శ్రీ వి. బి. రాజు:—లచ్చన్న గారు చేసినది జనరల్ ఉపన్యాసము కాక పోతే ఏమిటి ?

శ్రీ జి. లచ్చన్న:—నేను చేసినది జనరల్ ఉపన్యాసమా?

శ్రీ వి. బి. రాజు:—వారే ఒక మాట అన్నారుకదా. జప్తు చేస్తే చేయ నివ్వండి, మీరు పట్టుకు డబ్బు యివ్వవద్దు అని వారు చెబుతున్నారు. నేను బాధ్య తతో చెబుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—నేను యిక్కడే చెబుతున్నాను. జప్తుకు యివ్వండి, డబ్బు కట్టవద్దు అని చెబుతున్నాను యీ సభాముఖంగా కూడా. దోపిడి వ్యవ హారం జరిగిపోతూ వుంటే ఎవరైనా డబ్బు యిస్తారా ?

శ్రీ వి. బి. రాజు:—స్వతంత్ర పార్టీ వారిది టు ప్రాంగ్డ్ ఫ్రంటు. ఒకటి, మమ్ములను కోర్టులో ఎంగేజి చేయటం, రెండు, మైదానంలో పన్నులు వసూలు చేయకుండా చేయడం. ఈ టు ప్రాంగ్డ్ ఫ్రంటులో పెట్టారు, ఇందులో బాధపడు తున్నాము. అయినా, మేము మాత్రం బాలెన్సు పోగొట్టుకోవడం లేదు.

శ్రీ జి. లచ్చన్న :—బాలెన్స్‌డ్‌గానే వుండి గొంతుకలు కోస్తున్నారు. నాది జనరలు ఉపన్యాసమంటే కొట్టేయమనండి, వారి జనరలు ఉపన్యాసంకూడ రద్దు చేసుకోమనండి. కాని, నేను అడిగినదానికి ఏ తేదీకి సమాధానం తెప్పించి యిస్తారు ?

శ్రీ వి. బి. రాజు :—వారు అన్నవి వారిని విత్‌డ్రా చేసుకోమనండి, నేను అన్నవి నేను విత్‌డ్రా చేసుకుంటాను.... ...

శ్రీ జి. లచ్చన్న :—నా ఉపన్యాసము వారి చిట్టాలో రద్దు చేసుకుంటే, వారి ఉపన్యాసం నా చిట్టాలో రద్దు చేసుకుంటాను.

శ్రీ వి. బి. రాజు :—ఇండివిడ్యువల్ కేసెస్ తెచ్చారు. నేను వీటిని కన్సెర్న్డ్ కలెక్టరులకు పంపించి, ఎంక్వయిరీ చేయమని గవర్నమెంటునుంచి ఉత్తరువు పంపుతాను. తక్కినవన్నీ—చెప్పినవి విత్‌డ్రా చేసుకోమనండి, నేనూ చేసు కుంటాను,

శ్రీ జి. లచ్చన్న :—నేను యిప్పుడు యిచ్చిన ఎలిగేషన్సుకు అన్నిటికీ ఏ తేదీలోగా జవాబు యివ్వగలరు ?

శ్రీ వి. బి. రాజు :—నేను తేదీ చెప్పలేనుగాని ఎమర్జంటుగా తెప్పిస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఈ సమావేశం ముగించే ముందు వస్తుందా ?

శ్రీ జి. లచ్చన్న :—ఇది అధ్యక్షులు అలౌ చేసిన కాల్ అటెన్షన్ మోషను. సమాధానం రావాలి.

శ్రీ వి. బి. రాజు :—వల్లూరు దగ్గర వంగిపురంలో మూలపల్లిలో యింట్లో సంగతి కనుక్కోమని చెబితే ఎల్లా ? టైము తీసుకుంటా......

శ్రీ జి. లచ్చన్న :—ఎక్కడో, మారుమూల పల్లెల్లో వున్న—రాత్రి టెలిఫోనుమీద తెచ్చుకొని పడపగలిగిన మంత్రివర్యులకు యీ సమాచారము తెచ్చుకోవడం చేత కాదా ?

శ్రీ వి. బి. రాజు :—నేను కమిట్‌మెంటు యిచ్చాను ప్రభుత్వ పక్షాన. లచ్చన్నగారి వాక్యం అంటే వేదవాక్యంగానే మేము భావిస్తాము. Leader of the Opposition is a part of the Government also.

శ్రీ జి లచ్చన్న :—నా కాల్ అటెన్షను మోషనులో యిచ్చిన సంగతు లన్నిటిమీద యీ శాసనసభ సమావేశం పూర్తి అయ్యేలోగా సమాధానము తెప్పించాలని నా ప్రార్థన. మీరు అలౌ చేసిన కాల్ అటెన్షను మోషను యిది.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, ఒక మాట చెప్పిన తరువాత తప్పకూడదు అది. శాసనసభ పూర్తి అయ్యేముందు వస్తే ఇక్కడ చెబుతాను. లేకపోతే, ప్రత్యేకంగా లచ్చన్నగారికి—వారి అడ్రసుకు పంపిస్తాను.

శ్రీ జి. లచ్చన్న : అటువంటి ఇన్‌ఫర్మేషనుతో లాభం లేదు నేను పబ్లిక్ ఎంక్వయిరీ అడగను, డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ—కంప్లయినెంటుకు నోటీసు యిచ్చి ఎంక్వయిరీ పెట్టించమనండి. అది మినిమం కర్టెసీ. డెమొక్రసీలో పిటిషను పెట్టుకున్న వారికి నోటీసు యిచ్చి ఎంక్వయిరీ చేయడం మినిమం కర్టెసీ.

శ్రీ వి బి. రాజు :—వారు కోరినప్రకారం యిది కలెక్టరులకు పంపించి ఎంక్వయిరీ చేసి వారి నిష్పాక్షికమైన ఒపీనియను.......

శ్రీ జి. లచ్చన్న :—డొంకతిరుగుడు సమాధానం........

Mr. Deputy Speaker :—All that he wants is that before the session concludes. .

Sri V. B. Raju :—How can you hold me responsible if the information does not come, Sir ?

శ్రీ జి. లచ్చన్న :—ఢిల్లీలో పార్లమెంటులో మూడు రోజులలో ఇన్‌ఫర్మేషను తెప్పిస్తారు. రామేశ్వరంలో జరిగినదానిగురించికూడ సమాచారము తెప్పించుతారు అక్కడ.

శ్రీ వి. బి. రాజు :—వారి దగ్గర వున్న రికార్డ్సు కాపీ అందజేసి—ఒరిజినల్స్ అయినా అన్ని రికార్డ్సు నాకు యివ్వమని చెప్పండి. కన్సెరన్డ్ కలెక్టరులకు పంపించి ఎంక్వయిరీ చేసి తొందరగా పంపించమని—ఎమర్జంటుగా—పంపిస్తాను.

శ్రీ జి. లచ్చన్న :—నేను అన్నీ యిచ్చాను. కాల్ అటెన్షను మోషనులో నేను రెయిజ్ చేసినదానికి సమాధానం మంత్రిగారు యిస్తారో, లేదో తమరు నిర్ణయించాలి, యిది తమరు అలా చేసినటువంటిది

శ్రీ వి. బి. రాజు :—నేను ఎంక్వయిరీకి పంపిస్తాను అంటేకూడ....

శ్రీ జి. లచ్చన్న :—ఈ సమావేశంలో సమాధానం రావాలి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—కాల్ అటెన్షన్—ఒక గ్రామములో యీ ప్రకారం జరిగింది. జరిగిందా, లేదా విచారణచేసి ప్రత్యుత్తరం యివ్వాలి—స్టేట్‌మెంట్ ఆఫ్ ఫాక్ట్. అది ఎప్పుడు చెబుతారు ?

శ్రీ వి. బి. రాజు :—నేను ఇక్కడనుంచి యివేళ వెళ్ళగానే ఆఫీసునుంచి పంపిస్తాను. సమాధానం రాగానే ఇక్కడ పెడతాను.

Mr. Deputy Speaker :—So, get it atleast on the last day of the meetings.

శ్రీ జి. లచ్చన్న :—ఆ షరతులు యిక్కడ వద్దు.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, ఇవి చాల వున్నాయి, 15 యిచ్చారు.

శ్రీ జి. లచ్చన్న :—కావలసివస్తే లక్షలకొలది భోగట్టాలు సంపాదిస్తారు. రూపాయలు కాదు. ఎన్ని అయినా భోగట్టాలు సంపాదించగలరు.

శ్రీ వి. బి. రాజు :—తప్పకుండా. I am sending it. I will try to get the information as early as humanly is possible.

Sri G. Latchanna :—It is not a complete answer. I would request you to fix another day and let him give a statement then.

Sri V. B. Raju :—Nothing else can be done. If he wants, let him put a question.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—అయితే, యీ కాల్ అటెన్షను మోషను పోస్ట్‌పోను చేద్దాము.

శ్రీ వి. బి. రాజు .—ఎట్లా పోస్ట్‌పోన్ చేస్తారు ?

శ్రీ జి లచ్చన్న :—పోస్ట్‌పోన్ చేయండి. ఇది కంప్లీట్ ఇన్‌ఫర్మేషను కాదు. నాకు ఫుల్ సమాచారం యివ్వడంకోసం పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ వి. బి. రాజు :—రూల్సులో .. ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—రూల్సులో మంత్రిగారు ఆన్సర్ చేసినాడు యీ కాల్ అటెన్షను వస్తుందని వున్నది.

Sri V. B. Raju :—I have answered it

Sri G. Latchannna :— From today onwards I am going to the hon. Minister's residence and take up hunger strike, Sir.

Sri V. B. Raju :— I will go to his room, Sir.

Mr Deputy Speaker :— Both of you come to my house and commence hunger strike.

Sri G. Latchanna : - I will go to his House That is not the way to answer on the floor of the House Let me have the answer through this House.

Mr. Deputy Speaker : - He said he has already answered it. I cannot again press him under any other procedure.

Sri G. Latchanna :-- Is this final? I want a direction of the Chair ?

Sri V. B. Raju : - The attention of the Government is drawn, and I have made a statement. It is not a question of answer.

Mr. Deputy Speaker : – He wants full information.

Sri G. Latchanna :— I want that all the allegations should be answered on the floor of the House before the session is closed.

Sri V. B Raju :– It is not a question and answer. It is a call attention matter and government made a statement.

Sri G. Latchanna :– Statement of facts....

Sri V. B. Raju :— Statement contains that the government, is sending all these allegations made by the hon. Members to the collectors for immediate and urgent enquiry and for sending the information.

Sri G. Latchanna :– Whether the points raised by me in my call attention motion are true or not, let the hon. Minister give a statement.

Sri V. B. Raju :– How can I state whether they are true. It is impossible.

Mr. Deputy Speaker :– He has made a statement that he will send all the things to the Collectors. You can again raise it under any other rule.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా. తమరు అద్యేషులుగా ఆయన చెప్పినదే స్టేటుమెంటు. దీనికి పెండింగు లేదని రూలింగు యిస్తే రూలింగును ప్రశ్నించే అధికారం లేదు గాని రెండో మార్గం లేదు కాబట్టి సరాసరిగా మంత్రిగారి యింటి గుమ్మం దగ్గర కూర్చొనక తప్పదు. ఈ అన్యాయాన్ని భరించలేను. ఈ యిన్సల్టును యెవరూ భరించలేరు. ఈ కృత్రిమ యుక్తులను భరించడానికి వీలు లేదు. ఫైనలుగా చెప్పండి. ఇది సహించడానికి వీలులేదు. It is a deliberate insult. I cannot agree.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వినండి కలెక్టరు దగ్గరకు పంపించి సమాచారం అందిన తరువాత దానిని వివరాలతో చెప్పగలను అంటున్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి :—నేను మిమ్ములను కోరేది యేమిటంటే కాల్ ఎటెన్షను మోషను నోటీసు యిచ్చినారు. 18 వ తేదీన ఇస్తే యీ రోజుకు యింతవరకు 19 వ తేదీ వరకు రిప్లయి కలెక్టరు దగ్గరనుంచి యిన్ఫర్మేషను తెప్పించుకోలేకపోయారంటే కాలెటెన్షను మోషను నోటీసు యిచ్చిన సభ్యుని తప్పా? లేక అధికారంలో ఉన్న మంత్రివర్గం తప్పా? ఎక్కువ అడగలేదు. నేను యిక్కడనుంచి వెళ్లిపోయే లోపల తెప్పించి చెబుతారా అని అడుగుతున్నారు. దానికి కూడా సరియైన సమాధానం చెప్పకుండా తప్పించుకు తిరిగితే యీ హౌసులో ఉన్న సభ్యుల హక్కు యేమి కావాలి? అసలు కాలెటెన్షను మోషను యివ్వడంలో ఉద్దేశ్యము ఏమిటి? To bring to the notice of the Government certain injustices that are being done by the Administration in certain places of the country. అయినప్పుడు మిస్టేక్సును రెక్టిఫై చేయడానికి యెంత త్వరగా వీలయితే అంత త్వరగా సమాచారం తెప్పించితేనే కాలెటెన్షను మోషను యొక్క విలువ ఉంటుంది. ఈ సమావేశం ముగిసేలోపలనైనా పూర్తి సమాచారం యిస్తారా అని లచ్చన్నగారు అడిగితే దానికి మంత్రిగారు సరియైన సమాధానం యివ్వడం లేదు.

M. Deputy Speaker :—He has given you on 15th is it not? As many as you can ...

శ్రీ వి. బి. రాజు :—నాగిరెడ్డిగారు చెప్పినది యేమిటంటే యెంత తొందరగా వీలయితే అంత తొందరగా హ్యూమన్లీ పాజిబులయినంత తొందరగా తెప్పించండి అంటున్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి :— అది కాదు. నోటీసు యిచ్చి 7 రోజులైనది. పూర్తి ఫోగట్టా యివ్వలేదు. మనం 28 వ తేదీన వెళ్లిపోతున్నాము. కాబట్టి ఆ ఫోగట్టా 24 వ తేదీన గాని 25 వ తేదీన గాని హౌసులో పెట్టాలి.

Sri V. B. Raju:—It is very difficult to get this information.

Sri T. Nagi Redd :—Why is it so difficult?

శ్రీ వి. బి. రాజు :—కలెక్టరుకు పంపితే ఆయన సబ్ కలెక్టరు దగ్గరికి పంపిస్తారు నోటీసులు యివ్వాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: —వారు యిన్ఫర్మేషను అడిగారు.

శ్రీ వి. బి. రాజు :—ఇది యింక్వయిరీ, సర్.

Mr Deputy Speaker :--I don't think it is enquiry. He wants detailed information.

Sri V. B. Raju ·—How can that be information ? He has made allegations that forceful collections have been made. That has to be enquired into.

శ్రీ జి. లచ్చన్న :—ఇప్పుడు నేను స్టేటుమెంటు యిచ్చిన విషయాలు నిజమని వారికి యిన్ఫర్మేషను వస్తే చర్య తీసుకోవాలి. అవి నిజం కాదు అబద్ధమని డిపార్టుమెంటు చెబితే డిపార్టుమెంటువారు చెప్పింది అబద్ధము, మేము చెప్పింది నిజము అంటున్నాము కాబట్టి నిజానిజాలు తెలుసుకోవడానికి తరువాత ఎంక్వయిరీ కండక్టు చేయవలసి ఉంటుంది సుమా అని మనవిచేయడమే నా ఉద్దేశ్యం. కాలెటన్షను మోషనుకి సంబంధించి నంతవరకు కాలెటన్షను మోషనులో చెప్పిన సంఘటనలు నిజమా అబద్ధమా అని మంత్రిగారు స్టేటుమెంటు ఆఫ్ ఫ్యాక్ట్సు యిస్తారు. అవి అబద్ధమని అంటే నేను యెంక్వయిరీకి సిద్ధమని మనవిచేస్తున్నాను. కాని దానికికూడా తప్పించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు.

Sri. V. B. Raju:–I repeat the statement of the government Government will send all these complaints to the Collectors and will ask them to enquire into immediately and s nd their findings. It is not a thing that is done by the Collector. It is done by the subordinate officers. The collector is competent and he is the senior authority to go to into the matter. There is no public enquiry in this matter.

Sri G.Latchanna:- Tnat is not the proper and required statement on Call Attention motion.

Mr. Deputy Speaker:– Meanwhile detailed information will be furnished to the members.

Sri V B. Raju:-- Information of the findings of the Collector will be given to Mr. Latchanna.

శ్రీ జి. లచ్చన్న:—ఇది ఒక క్రొత్త సాంప్రదాయాన్ని ప్రవేశపెడుతున్నారు. కాలెటన్షను మోషనుకు యింతవరకు శాసనసభలో సాంప్రదాయం ప్రకారం యెవరైనా ఒక విషయం తీసుకు వస్తే యింతకుముందు ముఖ్యమంత్రి గారు ఒక ఎలక్ట్రిసిటీ దొంగతనం గురించి అడిగితే సంగతులు

అనుమానపడవలసిన అవసరం లేదు అని ఒక అభిప్రాయంతో సమాధానం చెప్పారు.

(Mr. Speaker in the Chair)

ఇప్పుడు యీ కాలెటన్షను మోషనులో చెప్పినటువంటి సంగతులు అబద్ధమా నిజమా అని చెప్పకుండా ఉండడం కాలెటన్షను మోషను ప్రక్కకు నెట్టివేయడం తప్ప న్యాయం యివ్వడం కాదని మనవిచేస్తున్నాను. ఈ రోజున యిన్ఫర్మేషను లేకపోతే శాసనసభ అయ్యేలోగా నయినా సరే యిన్ఫర్మేషను తెచ్చి స్టేటుమెంటు ఆఫ్ ఫ్యాక్ట్సు అబద్ధమా, నిజమా అని చెప్పవలసిన అవసరం ఉంది. అందుకు మాకు అవకాశం కలిగించవలసినదని కోరుతున్నాను.

Sri C. V. K. Rao:—This has arisen under Rule 74 of the Rules, which reads like this: A member may, with the previous permission of the Speaker, call the attention of a Minister to any matter of urgent public importance and the Minister may make a brief statement or ask for time to make a statement at a later hour or date. ఇక్కడ మంత్రిగారు చిన్న స్టేటుమెంటు చేశారు. మిగతా యిన్ఫర్మేషను యిస్తానని చేశారు. ప్రతిపక్ష నాయకులు కోరినటువంటిది యీ హౌసు కాలం అయ్యేలోగా మిగతా యిన్ఫర్మేషను యివ్వమంటే ఆయను కొంచెం తప్పించుకుంటున్నారు. దానివలన గందరగోళం వచ్చింది. తమరు యీ హౌసు కాలం అయ్యేలోపున యిన్ఫర్మేషను యిప్పించాలని మా కోరిక "or ask for time to make a statement at a later hour or date." Before closure of the meetings, he can get all the information. Such information is at his dispopal Sir.

శ్రీ టి. నాగిరెడ్డి.—అధ్యక్షా, నాది చిన్న మనవి. సాధారణంగా యిటువంటి నోటీసు గవర్నమెంటుకు యివ్వడం అలవాటు. తమకు జ్ఞాపకం ఉండే ఉంటుంది, గత సెషనులో ఫోర్సుబులుగా కలెక్షన్సు చేయడం గురించి నోటీసు యిస్తే చాలా త్వరగా యిన్ఫర్మేషను తెప్పించుకున్నారు. According to them they were true. According to us, they were not. But atleast they can get the information. There are several methods to get the information within the shortest possible time when the session is meeting now. Otherwise what is the use of call attention motion of this type especially when we are alleging that forceful collections and that too through illegal methods are being made in all places. నా చేతులలో వుంది ఒకటి అసలు నోటీసులేకుండా, time ఇవ్వకుండా అప్పటికప్పుడు నోటీసు జారీచేసి 5 నిమిషాలలో collect చేయడమే కాకుండా, ఇంటిలోనికి వెళ్లి ధాన్యము తీసుకునిపోయారు అనే సమాచారం నా దగ్గరవుంది. నేను కూడఇద్దామని అనుకొంటున్నాను. వారు తక్షణమే ఎంక్వయిరీ చేయకపోతే, దీనిని control చేయగలుగుతారా అనేది నా ప్రశ్న.

Why do we bring these things to your notice? It is only to see that such illegal methods are not adopted by the Government in the collection of land revenue. If you are not prepared to take action immediately, then what is the use of these notices? It is our request that by the 25th inst. you give us information. If you can get the information according to the Government's opinion, then it is good.

Sri V. B. Raju :— I am taking the hon. Member's suggestion. Immediate action will be taken and I will ask the Collectors to enquire into the matter and send the information immediately and I hope it will come. If it does not come, I don't want to actually commit myself and fail. We have got hardly one week's time. In fact I am not taking this matter lightly. I have addressed the Collectors on the allegations of the hon'ble Members and they wrote letters; the Markapur case also was there. These things have come up in a call-attention motion. If you want me to commit to furnish information before the 26th it may be difficult for me. This is a question of calling attention of the Government to make a statement and I have made a statement which contains this aspect. Probably these collections might have been the arrear collections.

శ్రీ జి. లచ్చన్న :— అదే వచ్చిన ప్రమాదము. ఒక specific allegation చేస్తున్నప్పుడు అలా కాదు. అలా అయివుంటుందేమో అని బాధ్యత గల మంత్రి గారు సమాధానము చెప్పడము న్యాయమా?

Mr. Speaker:— The hon. Member gave notice on the 14th making a number of allegations with regard to the irregularities in the matter of collections of land revenue in Srikakulam, Krishna, East Godavari, Guntur, Nizamabad, etc. districts. There are as many as 15 allegations. The notice was served on the same day, the 14th. Naturally all these allegations perhaps need a detailed enquiry. Perhaps you are not in a position to make a full statement. Now, the House will be dispersing on the 26th, the next Tuesday and perhaps we may be meeting somewhere in June or July-we have no idea Number of serious allegations have been made with regard to the irregularities in collections of land revenue. Try as far as possible to collect full information before the 26th. If you are in a position to make a detailed enquiry and furnish full information it is well and good. Otherwise to the extent possible on the 26th you can inform.

Sri V B. Raju :—I have committed myself to that.

Mr. Speaker :— The Minister is giving an assurance that he will immediately contact the Collectors and collect full information and give use information on the 26th.

శ్రీ జి. లచ్చన్న .— ఏ information వారికి వచ్చినదో అది వ్రాసి ఇచ్చితే చాలు.

Mr. Speaker :— If it is still necessary, on the 26th evening or the 27th we can have one or two hours' discussion.

శ్రీ జి. లచ్చన్న :— 27th న మనకు ఏమీ business లేదు 27th న మనము ఇక్కడ వుంటాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— తమరు చెప్పారుకదా 27th న discussion ఎందుకు అని మనవిచేస్తున్నాను. లచ్చన్నగారు మొట్టమొదటి చెప్పినట్లు complainants కి నోటీసులు యిచ్చి ఎంక్వయిరీ అనేది సాధ్యముకాదు కలెక్టరును contact చేసి, వారు enquiry చేసి, లేక డిప్యూటీ కలెక్టరు enquiry చేసి సేకరించి information honest గా, sincere గా సాధ్యమైనంత వరకు 26 వ తేదీ లోపల తెప్పించడానికి ప్రభుత్వము సర్వవిధాల ప్రయత్నము చేస్తుంది.

Mr. Speaker:—On the 26th to the extent possible the information which the hon. Minister for Revenue would have collected may please be placed it before the House.

*re*: Scarcity of drinking water in certain Villages in Pithapuram Taluk

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :- అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం తాలూకా మెట్ట ప్రాంతమైన గ్రామాలలో త్రాగే నీరు కరువయినది. అక్కడ త్రాగే నీటిని సప్లై చేసే విషయములలో కావలసిన పరికరాలు తొందరగా పంపించి ప్రజలకు ఏ విధమైన నీటికరువు లేకుండా చేయాలని కోరుచున్నాను.

శ్రీ టి. రామస్వామి .—అధ్యక్షా, 4-1-68 తేదీన కలెక్టరు పంపించిన ప్రపోజల్సును ratify చేశాము. పంచాయతీ సమితి దగ్గర, జిల్లా పరిషత్తు దగ్గరవున్న డబ్బు యావత్తుకూడ ఖర్చుపెట్టి మంచినీటి కొరకు బావులు లోతు చేయడము, క్రొత్త బావులు త్రవ్వడానికి పెర్మిషన్ ఇవ్వడము జరిగింది. ఇంకా 50 వేల రూపాయలు divert చేయడానికి కలెక్టరుకు అధికారమిచ్చాము. 2 లక్షల రూపాయలు కూడ మంచి నీరు తెచ్చేటట్లు లారీల మీద సప్లై చేయడానికి అందరి కలెక్టర్ల చేతులలో పెట్టడము జరిగిందని రెవెన్యూ బోర్డు వారు అన్నారు. గౌరవ సభ్యులు చెప్పిన గ్రామాలలో కన్నెపూడి తప్ప మిగతా గ్రామాలలో మంచినీటి బావులున్నవి. కన్నెపూడికి నీరు లేదు. దానికి తగిన ఏర్పాట్లు కలెక్టరు చేస్తున్నారు.

*re*:—Non-Completion of Punoor-Pasumerru road in Narsaraopet Taluk.

శ్రీ కె. బుచ్చయ్య (చిలకలూరిపేట) :—అధ్యక్షా, ఈ రోడ్డు 1959 లో ప్రారంభించబడినది. ఇంతవరకు పూర్తి కాలేదు. అప్పుడు 6 గ్రామాలు కలసి జాయింటుకమిటీగా ఏర్పడ్డాయి. ప్రజలడబ్బు 60, 70 వేల రూపాయలు ఖర్చుపెట్టి

కొంతవరకు పూర్తి చేశారు. ఆ రోడ్డు వేసిన భూములకు నష్టపరిహారము ఇవ్వలేదు Alienation proposals పూర్తి చేయలేదు. ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియదు. దీని సంగతి వివరముగా చెప్పాలని కోరుచున్నాను.

శ్రీ టి. రామస్వామి :—ఇది 1958 లో ప్రారంభము చేశారు 50% contribution ఇచ్చే పద్ధతిన 2 లక్షల 30 వేల రూపాయలు ఖర్చు అయ్యేరోడ్డు takeup చేశారు. జాయింటు కమిటీ ఫారమ్ అయి 50% contribution ఇస్తామని వాగ్దానము చేశారు Highways Department వారు takeup చేసి కొంతవరకు పూర్తి చేశారు. 9 మైళ్ల 2 ఫర్లాంగుల రోడ్డు వేయడము జరిగింది. అంతవరకు రు 59,768.47 పై ఖర్చు అయినది. తరువాత జిల్లా పరిషత్తువారికి transfer చేసి రు. 1017.56 పై ఖర్చు పెట్టడము జరిగింది. పంచాయతీ తాలూకు జాయింటు కమిటీ వారు రూ. 62507 లు వసూలుచేసి 28 వేలు మాత్రమే జిల్లా పరిషత్తుకు జమ కట్టడమైనది. మిగతా డబ్బు స్టేటు బ్యాంకులో వారిపేర వుంది' అడిగినప్పటికి వారు జమకట్టడము లేదు 5007 రూపాయలు ఖర్చు అయినది అని చెబుతున్నారు. తరువాత వారికేమీ interest లేదు జాయింటు కమిటీ చైర్మన్ resign చేశారు ఇంకా జాయింటు కమిటీ చైర్మన్ elect కాకపోవడము జరిగింది. తరువాత Government of India కొంత money allot చేసినప్పటికీ కూడా వారు ఇచ్చే 50% contribution ఇవ్వక పోవటంవల్ల తీసికోటానికి అవకాశం లేకపోయింది. వారు contribution ఇస్తే తీసికోటానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎం. సి హెచ్. నాగయ్య :—ఈ స్కీములు ఆంధ్రప్రదేశ్ లో మూడో, నాలుగో తీసికొన్నారు. దీనివల్ల ఏ ఒక్కరైనా లాభం పొందేవారా? ముందు 50% contribution తీసికోవాలని వుంది కాని కంపల్సరీగా ప్రజల నుండి వసూలు చేయాలని దీనిలో లేదు. ఈ రోడ్స్ మైన్టెనెన్స్ జిల్లా పరిషత్తులో ఎగ్జిక్యూషన్ జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :—నాగయ్య గారూ, మీరు మంత్రిగారిని కలుసుకొని విషయాలన్ని మాట్లాడటం. ఏదో విధంగా పనిపూర్తి అయ్యేట్లు చూడమని చెప్పండి.

శ్రీ ఎం. సి హెచ్. నాగయ్య:—ఫలానా time అని చెబితే వెళ్లి కలుస్తాను.

మిస్టర్ స్పీకర్ :—మీ కెప్పుడైనా వెళ్ళి కలుసుకోవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఓల్డ్ గ్రామ పంచాయతి యాక్టు ప్రకారం జాయింట్ కమిటీలు ఏర్పాటుచేశారు. రిపంచాయితీలో కలిపి ఏర్పాటు చేశారు.

Mr. Speaker :—Please see that something is done. Try to get over all these hurdles.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రైతులు స్పెషల్ పన్ను వసూలు చేసి ఇచ్చారు. పంచాయితీ రి ఆర్గనైజేషన్ చిక్కువచ్చింది.

*re* :—Defect in the bridge over Nallamada drain in Guntur Dt.

శ్రీ వై. వెంకటరావు :—గుంటూరు నుండి పర్చూరుకు పోయే రోడ్డు పురాతనమైనది, ప్రధానమైనది. పెదనందిపాడు 18 మైలు 6వ ఫర్లాంగు వద్ద 95 సంవత్సరాల బ్రిడ్జి కూలిపోయింది, సంవత్సరం క్రితం. అక్కడ చెక్కలతో ఒక బ్రిడ్జివేశారు. ఎడ్లుదాటుతూ ఆ డ్రయిన్ పడి చనిపోవటం జరుగుతున్నవి R.T C. బస్సులు ఆగిపోయి అటు ప్యాసెంజర్స అటు, ఇటు వారు ఇటు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం దానిని వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాను.

(The Minister for Communications) Sri J. V. Narsing Rao:—The existing bridge at M. 18/7 across Nallamada vagu on Guntur-Parchur road (old Madras road) at Pedanandipadu is an old masonary arched bridge built several decades ago, having a 5 spans of 28 feet each with 14 feet roadway. A portion of the bridge collapsed during floods on 26 7-1966. Two spans of the bridge collapsed as the pier supporting the two spans partially tilted out of its position and moved down stream due to undermining of its foundation. The pier also sank due to scouring of foundation soils and was overturned The pier towards Parchur side developed cracks. The two vents on Pedanandipadu (Guntur) side were partially covered by silt and these vents are not discharging flood fully. The bridge is located in a wrong position on account of which the vents on Parchur side are scoured and those on Pedanandipadu get blocked by silt deposits.

As soon as the bridge collapsed, the Executive Engineer, (R & B) Ongole made immediate temporary arrangements to restore pedestrian traffic by providing a footpatch bridge and making turning arrangements for the buses and other vehicular traffic. The bridge actually requires 160' lenial water way to pass flood discharge against 140' now existing.

As the utilisation of the existing bridge by making temporary improvisation is not desirable in view of the further development of the cracks in the existing structure, the Superintending Engineer, Roads and Buildings, Eluru has proposed re-construction of a bridge, 270 feet downstream of the existing collapsed bridge with 4 spans of 40 feet each at an estimated cost of Rs. 5 75 lakhs. After examining the proposal, the Chief Engineer (R. & B.) was requested to consider its inclusion in thePlan programme for 1968-69, since it is not possbile to take upthe work of reconstruction of the bridge during the course of the current year due to paucity of funds. The Chief Engineer, however, reported that there was no scope of its inclusion in the Plan programme of 1968-69 since the plan ceiling for 1968-69 does not suffice even for spill-over works of the 3rd plan amounting to

Rs. 652 lakhs. In view, however, of the commercial importance of the road on which the bridge is situated, the Government had proposed to treat the work as a Non-Plan work to be taken up as a Part II scheme during 1968-69. But this was not possible for want of funds. The possibility of its inclusion in 1968-69 programme will again be considered.

శ్రీ ఎం. సి హెచ్. నాగయ్య :—మేము కాల్ అటెన్షన్ నోటీసు ఇచ్చేటప్పుడు మాకు అంతా తెలియాలనే ఉద్దేశంతో ఇస్తాము. మంత్రిగారు ఇంగ్లీషులో చదువుతుంటే మేము follow కాలేకుండా వున్నాము. కనుక తెలుగులో చెబితే బాగుంటుంది.

శ్రీ జె. వి. నరశింగరావు :—Reconstruct చేయటానికి 5 లక్షల 75 వేలు కావాలి సాధ్యమైనంత తొందరలో చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చీఫ్ ఇంజనీర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ 1968-69 ప్రోగ్రాంలో చేర్చటానికి పిలవుతుందా లేదా అనేది ఎగ్జామిన్ చేశారు. డబ్బు కొరతవల్ల సాధ్యం కాదన్నారు. నాన్ ప్లాన్ స్కీముగా దానిని treat చేసి పార్టు II స్కీముగా తీసికోటానికి ప్రయత్నం చేశాము. అదీ సాధ్యం కాలేదు. డబ్బు కొరత వుంది. అయినప్పటికీ ప్రయత్నం చేస్తున్నామని చెప్పాను.

*re*: NON-PAYMENT OF OLD AGE PENSIONS

శ్రీ ఎన్. రాములు (టెక్కలి) :—ఓల్డేజ్ పెన్షన్స్ కొరకు అనేక మంది దరఖాస్తులు పెట్టారు. కొన్ని. శాంక్షన్ చేసి కొన్ని నిలిపివేశారు. దేవుడు వరం ఇచ్చినా పూజారీ వరం ఇవ్వనట్లు ప్రభుత్వం శాంక్షన్ చేసినా ఉద్యోగులు pay చేయటంలేదు. మార్కాపురం తాలూకాలో 400 మంది దరఖాస్తులు పెడితే 58 మందికి శాంక్షన్ చేశారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి తాలూకాలో 300 మంది దరఖాస్తులు పెడితే 15 మందికి శాంక్షన్ చేశారు. గుడిసె వుందని, బెగ్గర్స్ అని రిజెక్టు చేస్తున్నారు. ఈ రీతిగా జరుగుతుంటే ప్రభుత్వ ఉద్దేశానికి వ్యతిరేకం అవుతుంది. కనుక వెంటనే ప్రభుత్వం వీటినన్నిటిని పరిష్కరించటానికి ఉత్తర్వులు జారీచేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :—If I remember correct, during the course of his reply on the general discussion he made a statement regarding the payment of old age pensions.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :—ఇదివరకు మా నియోజకవర్గంలో కమ్యూనిస్టు సభ్యుడుగా వుండేవాడు ఇప్పుడు నేను ఎన్నికైన తరువాత కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికైన పిదప ఓల్డేజ్ పెన్షన్స్ పోయాయని ప్రచారం చేస్తున్నాడు. కనుక నేను తప్పనిసరిగా మాట్లాడాలి. నేను చెప్పింది పేపర్లో పడితే మా వెంకటనారాయణ, కాంగ్రెస్ మనిషి వచ్చాడు, ఓల్డేజ్ పెన్షన్ వచ్చాయి అని ప్రచారం చేసుకోటానికి అవకాశం వుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—ప్రచారం కోసం మాట్లాడతానంటారా ?

శ్రీ ఎస్. వేమయ్య :—ప్రచారంకోసం అని open గా చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :—Openగా చెబుతున్నారు కనుక తప్పక మాట్లాడండి.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—ఒక నున్నా తేడాగా జనంవస్తే 20 వేల మంది వచ్చారని పత్రికలో వ్రాస్తున్నారు. అది ప్రచారం కాకపోతే ఏమిటి? భూములు ఇస్తామని కాగితాలమీద వ్రాసి పంచిపెట్టటం ప్రచారం కాదా?

శ్రీ ఎస్. వేమయ్య :—ప్రచారంకాదు. ఇది డిమాన్‌స్ట్రేషను.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—మీరు చేసేదంతా చౌకబారు ప్రచారం. మేము చేసేది hard గా వుంటుంది. అధ్యక్షా, గత సంవత్సరంనుండి ఓల్డేజ్ పెన్షన్ రావటంలేదు. ప్రతినెలా 20 రూపాయలు పొందినప్పుడు ఆ రోజుల్లో ముసలివారు బ్రహ్మానందం పొందారు. ఇది అతిశయోక్తి కాదు. కాంగ్రెసు అత్యధికబలంతో వచ్చి కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడటానికి కారకులు ముసలివారే. వారు వృద్ధులు. వారు బ్రహ్మానందరెడ్డి ప్రసాదం ఈ సంవత్సరం నుండి రావటంలేదు. కారణం ఏమిటని ఆందోళనపడుతున్నారు దానికి ప్రతిపక్షాల వారు దుష్ప్రచారం చేస్తున్నారు. వృద్ధులకు వృద్ధులైన అరిగే రామస్వామి గారు వుండి కూడా రావటం లేదని వారు బాధపడుతున్నారు. కనుక వాటిని వెంటనే పంపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య:—Point of orders Sir, ప్రతిపక్షాల వారు దుష్ప్రచారం చేస్తున్నారని వారు అన్నారు. మేముకూడా ఓల్డేజ్ పెన్షన్స్ ఇవ్వాలనే చెబుతున్నాము. కనుక సభ్యులు ఆ పదం withdraw చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ప్రతిపక్షాలు దీనిమీద చెడ్డ ప్రచారం చేస్తున్నారని అన్నారు. అందరుకూడా ఇవ్వమనే చెప్పుతున్నారు. ప్రతిపక్షాలు దీనిమీద వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. చెడ్డగా అని వారు వాడారు. అది మంచిదికాదు. అందరుకూడా interested old people కు ఇవ్వాలని. అందువల్ల వారు, వెంకటనారాయణగారు చెడ్డగా ప్రచారం చేస్తున్నారని అనడం అది తప్పు, అది వారు withdraw చేసుకోవాలని, తమరు సెలవివ్వాలని. Old age pensions కు మేము వ్యతిరేకంగా ఏమి ప్రచారం చేస్తున్నామండి ప్రతిపక్షాలు అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :—అది కాదండి వారు చెప్పేది, అదివరకు కమ్యూనిస్టు మెంబరుగా ఉండేవారు. ఆ constituency నుంచి ఇప్పుడు congress వారు మెంబరు అయినారు. మీరు వచ్చిన తరువాత మాకు old age pensions పోయినాయని చెప్పుతున్నారు. అంటె కమ్యూనిస్టులు. కాబట్టి దీన్ని గురించి వారు ఆ విధంగా చెప్పారు.

శ్రీ ఎస్. వేమయ్య :—కాని ఆ పదము వాడారు. ప్రతిపక్ష సభ్యులు ఈ విధంగా ప్రచారం చేస్తున్నారు అని, నా నియోజక వర్గంలో నిజంగా చాలా మంది ముసలివాళ్లు దరిద్రంలో మునిగిఉన్నారు. ఈ old age pensions అన్యాయంగా తీసుకోనివాళ్లకు ఇంకా దొరుకుతూనె వుంది. న్యాయంగా

నిజమైన వాళ్లకు నా నియోజక వర్గంలో చాలా మందికి ఈ old age pensions దొరకడంలేదు. నేను స్వయంగా ఇంటింటికి తీసుకొనిపోయి చూపించినానండి Deputy collector or somebody, he came and personally. Inspite of hat, no action has been taken. I just want to bring it to the notice. of the Government through you, Sir.

The Minister for Social Welfare (Sri A. Ramaswamy) :— The Government received information that the scheme of old age pensions which is a social security measures is extensively misused as a matter of patronage and a lot of impersonation has set in.

The Government has a reason to believe that undeserved persons are taking advantage of the assistance. In view of the large-scale irregularities involved in the implementation of the scheme. The Government have reviewed the position and withdrawn the power to sanction old age pensions from the Panchayat Samithis and Revenue Divisional Officers, Sub-Collectors and entrusted the same to the District Collector. The Revenue Divisional Officer, the Sub-Collector are required to scrutinise all the old age pension cases including the old cases personally and forward them to the District Collector far sanction. The Divisional Officers will be held personally responsible for the correctness of the representation made by them. The genuine cases are being sanctioned and it is incorrect to say that persons who satisfied the conditions were sanctioned or denied. During the current year, that is to say, 1957-68, an amount of Rs. 1,81,76,000 only is provided in the budget for the scheme, out of which an amount of Rs. 27,19,000 only at the rate of Rs. 1,35,950 for each district has been released to the District Collector in the first instance. The position obtaining with regard to this scheme as at the end of January 1968 is as follows : Number of cases reinvestigated by the Revenue Divisional Officers, etc. 18,655 number of cases sanctioned-7,803 ; number of cases rejected, returned or covered by deaths as the case may be-4,992 : Number of cases pending with the Collectors for sanction-5,86 : Number yet to be required by Revenue Divisional Officers etc.—43,422. Thus it will be seen that the Collectors are taking expeditious action to get the cases re-enquired into and disburse the old pension including arrears pensioners provided their cases are found to be genuine.

## PAPERS LAID ON THE TABLE

### THE MUNICIPAL CORPORATION OF HYDERABAD (DEVELOPMENT PLAN) RULES, 1967.

The Minister for Municipal Administration & Forests (Sri N. Chenchurama Naidu) : —Sir, I beg to lay on the Table a copy of the Rules entitled the Municipal Corporation of Hyderabad (Development Plan) Rules 1967 under sub-section (1) of Section 585 of the Hyderabad Municipal Corporation Act, 1966 (Hyderabad Act II of 1956) as required by sub-section (3) of section 585 of the aforesaid Act.

Mr. Speaker :—Paper laid.

The Minister for Industries (Sri B. V. GuruMoorthy) :— Sir, I am supposed to read a statement about licencing of the Jute Mill, I will make a statement day-after-tomorrow.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1968-69 VOTING OF DEMANDS FOR GRANTS

Demand No. XX Agriculture-Rs. 6,23,95,500.

Demand No. XXII Animal Husbandry Rs. 3,23,95,500.

Demand No. XXI Fisheries-Rs. 66 21,000.

Demand No. XXXVII Forest Department Rs 2 28,07,200.

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా, ఈ వ్యవసాయము, పశుపోషణ శాఖ తరువాత warehoussing కు సంబంధించి ఈ demand మీద సభ్యులు చాలా మంది చాలా మంచి సలహాలు చేసినారు ఎందుకంటె ఈ వ్యవసాయ శాఖకు సంబందించి ఏదో ఇన్నే దీట్లో ఉండవలసిన points అనేదానికి లేదు. ఇదిచాలా extensive department ఎన్ని చేసినా కూడా ఇంకా చేయవలసింది చాలా ఉంటుంది కాబట్టి గౌరవనీయసభ్యులు చేసిన సలహాలు చాలా మంచివి ఉన్నాయని మనవిచేస్తున్నాను మిత్రులుచేసిన observations కు కొన్నింటికి అయినా జవాబు చెప్పవలసిన అవసరం ఉన్నది కాబట్టి మనవిచేస్తున్నాను. పురుషోత్తమరావుగారు ఈ debate ను ప్రారంభంచేస్తూ ఒక ముఖ్యమైన విషయం చెప్పారు. దానినే నాగిరెడ్డిగారు, ఇంకాకొంతమంది సభ్యులుకూడా చెప్పారు. మనము average పెంచుతున్నాము. హెచ్చునీళ్లు ఇస్తున్నాము, హెచ్చు ఎరువులు వేస్తున్నాము. ఏమిచేసినా పంటకొంత తగ్గుతూ ఉన్నదే, ఎందుకు అన్నారు చాలా సబబైన ప్రశ్న. వ్యవసాయము చేసేవాళ్లకు తెలుస్తుంది. నాగిరెడ్డిగారు కూడా వ్యవసాయము చేస్తున్నారు అనుకొంటాను. అందువల్ల తెలిసిఉంటుంది. ఎందుకంటె, నేను చూస్తూఉండేది, నీళ్లువచ్చిన తరువాత ఎంత ఉపయోగం ఉన్నదో అందరికి అనుభవము ఉన్నది నాగిరెడ్డిగారికి ఇది పూర్తిగా అనుభవము అనుకొంటాను, Mid-pennar project వచ్చిన తరువాత అదంతా కూడ రాయలసీమలో కరువుఅని చెప్పి దేశములో అంతా అంటూఉండినా, అక్కడ ఒక చిన్న belt ఏర్పడింది green belt ఏర్పడింది. ఎక్కడైతే project వచ్చిందో అక్కడ, అందువల్ల నీళ్లు ప్రధానమైనటువంటిది. నీళ్లు ఉంటేనే బాగా పండుతుంది ఎరువులు అనేది, 10 ఏళ్లప్పుడు 1956-57 లో ఈ state లో ఉపయోగించిన ఎరువులు అంతాకూడ లక్ష టన్నులు అంటే 5, 6 కోట్లు రూపాయలు, ఈ దినం 8 లక్షల టన్నులకు వచ్చింది అంటె దాదాపు 30 కోట్ల రూపాయలకు వచ్చింది 6 కోట్లనుంచి 30 కోట్లదాకా ఎరువులు ఉపయోగించుకొంటున్నారంటే, ఉపయోగం లేనిదే వాడుకొంటారా ? plant protection వచ్చినది. ముందంతాకూడా ఏవరు చెప్పినాకూడ వాడేవాళ్లుకాదు. ఈదినం గవర్నమెంటు ద్వార ఖర్చు అయ్యేటటువంటిది. దాదాపు 5, 6 లక్షల రూపాయలు ఈ plant protection material ఎంతవాడుతున్నారు, ఉపయోగము లేకపోతే వాడుతారా ? మనము ఏదోమాటలు చెప్పుకొంటుంటాము గాని రైతాంగానికి మాత్రం ఏదీ ఉపయోగంకాదు అనేది మటుకు వాళ్లకు బాగా తెలుసు. ఎందుకంటే మనముమాట్లాడే మాటలలో, మనముచేసే statementsల్లో

ఇదేదో వ్యవసాయము కాకుండా agriculture లో కూడా కొంచెము politics కూడా అప్పుడప్పుడు ఇమిడిస్తూ ఉంటాము. personalities ఇమిడిస్తూ ఉంటారు కాబట్టి మాటలలో కొంచెము వ్యవసాయానికి మించిన మాటలు వస్తూఉంటాయి దీనికి సంబంధించిన చర్చలలో కూడా అ దువల్ల దేశములో ప్రొడక్షన్ తగ్గిందనేదానికి లేదు. కాని తగ్గేదానికి కొన్ని కారణాలు ఉన్నవి. శ్రీకాకుళం, విశాఖపట్నం, రాయలసీమలలో కొన్ని ప్రాంతాలలో, కోస్టల్ డిస్ట్రిక్ట్సు మెట్టప్రాంతాలలో, తెలంగాణాలో మహబూబునగర్ కొన్ని ప్రాంతాలలో చెడిపోకుండా పంట పండియుంటే యీ సంవత్సరం 10 లక్షలో 15 లక్షలో రాజుగారు చెప్పే 5, 6 లక్షలకు తోడుగా, additional surplus ఉండవలసి యున్నది. Assissed irrigation కంటె rainfall మీద ఎక్కువ ఆధారపడి ఉన్నది. That is always subject to doubt వర్షానికి భగవంతునికి intructions ఇవ్వలేరుగదా?

శ్రీ సి. వి. కె. రావు :—Theories చెబుతున్నారా మాకు.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—కాదు, మీరుచెప్పినదానికి జవాబు ; ఇర్రిగేషన్ ఉండినచోట బాగానే పండుతుంది. కాని మనవద్దభూమి నూటికి 70 వంతులు, $\frac{1}{4}$ పైన—it all depends up on rain-fed countries. అందువల్ల పంటతగ్గింది అంటె యీ చిన్న విషయాన్ని యోచనచేయలేక పోయినారు.

శ్రీ టి. నాగిరెడ్డి :— పంట తగ్గినదని చెప్పడానికి ఈ "Economic Development of Andhra Pradesh" అనే దానిలో ఇచ్చిన లెఖ్ఖలుబట్టి 61-62 లో 44 లక్షల టన్నుల ధాన్యం పండితే తరువాత అటువంటి పంట ఏ ఒక్క సంవత్సరమో తప్ప మళ్లీ పండలేదు. Irrigated sources క్రింద కూడ మనకు పండుతున్న పంట ఎందుకు తగ్గిపోతోందని నా ప్రశ్న 61-62 లో అయిన తరువాత 42, 38, 40 కు వచ్చింది తప్ప, అది తిరిగి 61-62 పంటకు ఎందుకు అందుకోలేదని నా ప్రశ్న. Dry crops సంగతిసరే. కాని rice అనేది Irrigated crop యే కదా ? Why is this fall ?

Sri P. Timma Reddy :-Rice లో కూడ we have got 30 to 32 lakhs of acres under assured irrigation, the rest of which is under tanks, wells and other lift irrigations and so on. ఇది విపరంగా చెప్పే దానికి టైము వుండాలి. అప్పుడు assured irrigation లో కూడ దెబ్బతిన్న దని చెప్పేదానికి అవకాశం వుంటుంది. Irrigated land లో కూడ పంట దెబ్బ తినే అవకాశం వున్నది. There is a tremendous lot of risk in agriculture.

శ్రీ టి. నాగిరెడ్డి:—వేరు వేరుగా సంవత్సరాలు తీసుకుంటే పంటలో తేడాలు వస్తాయి. That is why let us take the average of five years yield of each crop—అపుడు తెలుస్తుంది. If we take the average production of the five years of the Second Plan and five years of the Third Plan and then try to understand whether our production is increasing

or decreasing. If it is increasing, why is it not increased according to our expenditure? అనేది ఆలోచించకుండ చెబితే ఎట్లా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఈ లెక్కల ప్రకారం వ్యవసాయం అయ్యేట్లుంటే పక్కకు పోవాలి.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఆంధ్ర రాష్ట్రం ఎకనామిక్‌గా —it is going back, and but not forward.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—లెక్కలు వెనక్కు పోతాయిగా వ్యవసాయం ముందుకు పోతుంది.

శ్రీ టి. నాగిరెడ్డి :—గవర్నమెంటు లెక్కలు నమ్మవద్దంటే ఎట్లా?

శ్రీ పి తిమ్మారెడ్డి :—ఆఁ! చైనాలో 9 వేలు పండినట్లుంటాయి—యీ లెక్కలు mislead చేస్తుంటాయి. లెక్కలమీద ఆధారపడి వ్యవసాయం చేసి ఎవరూ బ్రతకలేరు Your figures are entirely different from the figures that have been given in the booklet. ఈ fat కు సంబంధించి 6% వుండేది 5% అయిందన్నారు. ఇది కొన్ని చోట్ల 3.5, 4% యిస్తున్నారు. Fat ను బట్టి రైతుకు వచ్చే ధరగాని, కన్స్యూమర్‌కు వచ్చే ధరగాని కొంచెం వుంటాయి కాబట్టి యిదేమీ ప్రత్యేకమైనది కాదని మనవి చేస్తున్నాను.

సూర్యనారాయణ గారు చెప్పారు. ఈ ధాన్యాలలో percentage అనేది యిబ్బందిగా వున్నది. ఈ మధ్య షా నోటీస్‌కు వచ్చింది—విత్తనాలలో గల percentage ఎక్కువగావుంది కాబట్టి పనికిరాదని చెప్పడం జరుగుతోంది. ప్రొక్యూర్‌మెంటు క్రింద పోయే దానిలో 14%, 15% వుండేదానిలో 17, 18, దాకా cents వేస్తున్నారు. రైతులకు అన్యాయం జరుగుతోందనేది కనబడుతోందని అది పరిశీలన చేయమని చెప్పాను. అన్యాయం వుంటే సర్దుబాటుచేస్తాము.

సీడ్స్ గురించి నేషనల్ కార్పొరేషన్‌ను అడిగాను, మన డిపార్టుమెంటును అడిగాను. ఇతర దేశాల నుంచి సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్సు తెచ్చి పెట్టారు. పొరపాట్లు వున్నట్లు నోటీసుకు వచ్చాయి—వరంగల్‌లో యిచ్చిన సీడ్ చెడిపోయిందని చెప్పారు. ఇప్పుడు యీ వ్యవసాయం గురించి ఆల్ ఇండియా రేడియోవారి న్యూస్ వచ్చేట్లున్నది ఎవరో వారికి వుత్తరాలు వ్రాస్తుంటారు. వీరు చెబుతూవుంటారు. ఏదైనా వుంటే నన్ను అడగండి. వీలైతే Phone మీద కూడ చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. కాని యీ total sweeping remarks మానుకోండి.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—Last year foundation seed కోసం ఏదైతే ఇచ్చారో—ఆ సీడ్‌లో male seed కు, femal seed కు gap కలవక ఒక గింజ కూడ yield రానటువంటి results ఎన్నో వున్నవి. ఆ విధంగా నష్టపడిన రైతులున్నారు, అందులో నేను కూడ ఒకడివి,

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఏమంటే—హైబ్రీడ్ సీడ్‌లో male, female—రెండూ simultanious గా ఒకే తూరి flowering కు వచ్చేట్లు తయారు చేయాలి soil ను-పట్టి, అనేక కారణాలనుబట్టి ఒకటి కొంచెం early గా, ఒకటి కొంచెం late గా flowering కు రావడం జరుగుతోంది. అందువల్ల హైబ్రీడ్ సీడ్-ప్రొడ్యూస్ చేసే దానిలో కొంత నష్టపడుతున్నారు. గత సంవత్సరం యిది నోటీసుకు వస్తే కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి నిజామాబాద్ జిల్లాలో 400 ఎకరాల మీద నష్టం వచ్చిందని, నష్టపరిహారం యివ్వాలని కోరాను. దానిమీద వారు సహాయ పడినట్లు తెలిసింది. తైచుంగ్ సీడ్, రాయలసీమ కొన్ని చోట్ల ఎడాప్ట్ అయినది-40, 45, 50 బస్తాల వరకు కూడ అవుతోందన్నారు. డ్రైనేజ్ బాగున్నచోట తెంచూగ్-1 బాగా వచ్చింది. Excess water, నీరు భూమి అయిన చోట పండటం ఇబ్బందిగా ఉన్నది. రైతులుకూడ తెలుసుకొంటున్నారు. తైచుంగ్-1 IR 8 లేకపోతే సజ్జ, జొన్న, మొక్క—యిలాంటి హైబ్రిడ్స్ కావచ్చును—దీనికి ఏ రకమైన practices adopt చేస్తే ఏది బాగా పండుతుందో వారు తెలుసుకొని అనుసరిస్తున్నారు. సీడ్ గురించిగాని, తైచుంగ్ గురించిగాని ప్రత్యేకమైన జాగ్రతలు తీసుకోనటకతాయని మనవి చేస్తున్నాను.

కరువు ప్రాంతాల పరిస్థితుల గురించి చెప్పారు—రాయలసీమలో, కోస్టల్ జిల్లాలలో కూడ మెట్ట ప్రాంతాలలో కరువును చూపిస్తున్నారు. ఇప్పుడు ground water అనేది దేశంలో బాగా ప్రశస్తికి వచ్చింది. ఇదివరకు లేదు. ఇన్నాళ్లూ flow-water తీసుకునే వారం. ఇప్పుడు ground water గురించి ఆలోచిస్తున్నారు. మనకుకూడ war-disposals నుంచి వచ్చిన బోరింగ్ సెట్స్ కొన్ని ఉన్నవి. అవి ఎప్పుడూ sick గానే ఉంటున్నాయి. Bull-dozers కూడ disposals లో కొన్నవి ఉన్నవి—ఎప్పుడూ హాస్పిటల్‌లో ఉండటం. Sick గా ఉండటం ఎక్కువ, పనిచేయడం తక్కువగా ఉంటోంది. ఈ మధ్యనే ప్రభుత్వం కొత్త రిగ్స్ తెచ్చుకొనేదానికి ఏర్పాటు చేసింది. కొత్త రిగ్స్ తెచ్చుకోటానికి ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని వస్తున్నాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద లాండ్ రిక్లమేషన్ వచ్చిన తరువాత 150, 200 బుల్‌డోజర్స్ కొన్నాము. గ్రౌండ్ వాటర్‌కుగాని, లాండ్ డెవలప్‌మెంటుకుగాని ప్రభుత్వం ప్రత్యేకమైన ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. నేను గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆఫీసర్స్‌కు, పెద్దలకు మనవి చేశాను. వారుకూడ ప్రత్యేకమైన పథకం ఏర్పాటు చేస్తున్నారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి కృష్ణాజిల్లాలలో ఆ ప్రాంతంలో ఒక బెల్ట్ తీసుకొని పి.డబ్ల్యు.డి. ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు 7,500 గొట్టపు బావులు వేయబోతున్నారు. నిన్న కొంతమంది ఆఫీసర్స్ ఢిల్లీనుండి వచ్చారు. మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడ 250 చిన్న రోటరీ డ్రిల్స్ పెట్టి ఓపెన్ వెల్స్‌తో బోర్ చేసి నీటి సౌకర్యం కలుగుజేస్తున్నారు. రాయలసీమలో మిగతా ప్రాంతంలో ఓపెన్ వెల్స్‌లో యీ చిన్న బోర్ సెట్స్ పెట్టుకోవలసిన అగత్యం చాలా ఉన్నది. బీహార్ కరువు వచ్చిన తర్వాత అక్కడ టైగర్ రిగ్స్ అని వచ్చాయి. రాతి నేలలో అవి బాగా పనిచేస్తాయి. రాతి నేలలో దినానికి 100

అడుగుల లోతు డ్రిల్ చేయగలిగిన డ్రిల్స్ కొన్ని వచ్చాయి. ఒక ఆఫీసర్ను బీహారు పంపించాము. బీహార్ నుండి 4 డ్రిల్స్ బహుశా వారం పది రోజులలో తీసుకు వచ్చి ప్రత్యేకంగా రాకీ ప్రాంతంలో, రాయలసీమలో వాటిని ఉపయోగపెట్టాలని ప్రయత్నం చేస్తాము. ఇవిగాక మెషినరీస్ కొంతమంది తీసుకువచ్చి హైదరాబాదు జిల్లాలో చిత్తూరు జిల్లాలో వారు పని చేస్తున్నారు. ఇపుడు యీ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత తర్వాత యీ మెషినరీ అంతా ఒక డిపార్టుమెంటు క్రిందకు, ఒక సెల్ క్రిందకు తీసుకువస్తున్నాము మెకానికల్ సైడ్న ఒక సూపరింటెండింగు ఇంజనీర్ కేడర్కు అతన్ని ఒకడిని పెట్టుకొని పంచాయితీరాజ్లో, పబ్లిక్ హెల్త్లో, పి. డబ్లు. డి. లో ఎగ్రికల్చర్ డిపార్టుమెంటులో ఉన్న బోరింగ్ ఎక్విప్మెంటు అంతా ఒక చోట పెట్టుకొని దానికి సరైనటువంటి వర్క్షాప్ పెట్టుకొని—సింగరేణి కాలరీస్ దగ్గర బోరింగ్ సెట్స్ ఉంటే అవికూడ పని తీసుకొంటున్నాము. వీటన్నింటిని ఉపయోగించి గ్రౌండ్ వాటరు ఎంతవరకు రైతాంగానికి ఇవ్వటానికి వీలుంటుందో అంతా ఇవ్వటానికి చేస్తున్నాము. ఇవిగాక, ప్రయివేట్ కంపినీలవారిని కొంతమందిని పిలిపించాను. వారు వచ్చినారు. మీరు రైతులతో మాట్లాడుకొండి. రాయలసీమ తెలంగాణా జిల్లాలలో బోరింగ్ 500 అడుగులు పోయినా కూడ 10. 15 ఎకరాలకు నీరు దొరకడం కష్టం. కాని కోస్టల్ జిల్లాలలో 300. 400 అడుగులు పోతే 150, 200, 300 ఎకరాలకుకూడ నీరు దొరికేదానికి అవకాశం ఉంది. అక్కడ ప్రైవేట్ సెక్టార్నుంచి ఎవరికైనా ఎక్విప్మెంట్ తెచ్చుకొని మీరు బోరింగ్ వేసుకోండి, ప్రభుత్వం పూచీగా ఉండి మీకు బాడుగ ఇచ్చేదానికి ఏర్పాటు చేస్తాము, రైతులకు యీ బోరింగ్స్ వేయండి అని చెప్పినాము. దానిని నెగోషియేట్ చేస్తున్నాము. అది కుదురుతుందని ఆశిస్తున్నాను. బుల్డోజర్స్ ఇదివరకు మనకులేవు. ఉన్నవన్నీ చెడిపోయి ఉన్నవి. ఈ మధ్య కొన్నాము. అవి బాగానే పనిచేస్తున్నవి. ఎక్కడైతే కోటాను కోట్లు ఖర్చు పెట్టి వాటర్ రిజర్వేషన్ చేసినామో ఆ ప్రాంతాన్ని ముందుగా రిక్లెయిమ్ చేయాలనే ఆలోచన ఉన్నది. ఆ పని జరుగుతున్నది. అక్కడ ఆరు నెలలు మాత్రం పని ఉంటుంది మిగతా ఆరు నెలలు ఉండదు. ఏ ఏ జిల్లాలలో ఎక్కడెక్కడైతే పని ఉంటుందో అక్కడ పనిఅంతా ముందు మార్క్ అవుట్ చేసి ఆ మిగతా ఐదారు నెలలు అక్కడ పని చేయటానికి మేము ఏర్పాటు చేసుకొంటున్నాము. ఆయా జిల్లాలవారిని అడగటం జరిగింది. ఎక్కడ పని ఉన్నదో అక్కడ పని జరుగుతుందని మనవి చేస్తున్నాను. అంతేగాని యీ డిపార్ట్మెంటు ఏమీ పని చేయటంలేదని చెప్పటం ధర్మం కాదు. యుగొస్లేవియా బుల్డోజర్స్ గురించి చెప్పినారు. యుగొస్లేవియా బుల్డోజర్స్ వచ్చినవి. మిగతా రాష్ట్రాలకు కూడ వచ్చినవి. అవి అక్కడ బాగానే పని చేస్తున్నాయి. మన రాష్ట్రానికి తెప్పించినాము. ఈ యుగొస్లేవియా బుల్డోజర్స్ సరిగా పని చేయటంలేదని చెప్పినారు. మాకు హై పవర్ కమిటీ ఉంది. ఆ కమిటీ కూడ ఇవి సరిగా పని చేయలేదని చెప్పినారు. ఆ ఆఫీసర్స్ను ఆ టెక్నీషియన్స్ను ఇవి ఎందుకు సరిగా పనిచేయటంలేదో అడగండి అని చెప్పినాను. వారు ఢిల్లీనుండి

వచ్చినారు. చూస్తే ఏమి ఉన్నది? ఇంజన్ హెడ్స్‌లో ఇసుక ఉంది. మిగతా ట్రాక్టర్స్ అమ్ముకొన్నవారు పోసినారో, లేకపోతే మా ఆపరేటర్స్ దగ్గర పోయించినారో ఏమి చేసినారో మనకు తెలియదు. ఇంజన్ హెడ్స్‌లో ఇసుక వుంది. ఏమంటావని మా ఆఫీసర్స్‌ను అడిగితే అది ఏమోనండి అని మా వాళ్లు అన్నారు. బేటరీస్‌కు డిస్టిల్డ్ వాటర్ వేయకుండా బేటరీస్ పని చేయకుండా పోయినప్పుడు బేటరీస్ పనిచేయటంలేదని అన్నారు. ఎలక్ట్రికల్ పాల్స్ సింపుల్ — ఉంటే అవి చూడకుండా ఎలక్ట్రిసిటీ కనక్షన్స్ దీనిలో సరిగా లేవు అన్నారు. వాళ్ళ మెకానిక్స్ వచ్చి చూస్తే అంతా బాగానే వుంది మా ఇంజనీర్స్ అడిగితే బాగానే ఉంది అది చెప్పి-వేలపిండి మొహం వేస్తారు. ఇవాళ యీ దినం యీ శాసనసభలో యీ లోటు ఉంది అని చూపించటానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు. మీరు ఏదో ఎడ్వొకేట్ చేస్తూవుంటారు. మీకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ కాగితాలు మా ముందర పెట్టి మమ్మల్ని విమర్శ చేసే అవసరం మీకు వుంది కాబట్టి విమర్శ చేస్తున్నారు. ఇది మీకు తెలిసివుంటే నన్ను అడగవచ్చునుకదా. అది అడగటానికి యీ అసెంబ్లి ఫోరమే కావలసివచ్చిందా? వారు నన్ను బయట అడిగినపుడు జవాబు చెప్పటలేదా? వారు అడుగుతున్నారు ఇవాళ ఏదో ఒకటి బ్రహ్మాండమైనది మీకు చేతిలో దొరికినట్లు నన్ను ఇక్కడ అడగడం పబ్లిక్ ఎబ్యూజ్ కోసమా? మీ చేతిలో దొరికేదానికి అంత సులభంగా లేము, కాని, చేతకానితనంగా ఎవరో చేసిన పాపాలకు మేము అప్పుడప్పుడు క్షమాపణ చెప్పుకోవలసివసుంది.

శ్రీ సత్నసభాపతి:- ఆ కమిటీ రిపోర్టు ఇస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- నీకెందుకయ్యా? నీవు ఏదైనా-రా; చూపిస్తా. I am not here prepared to give all the reports.

Sri B Rathnasabhapathi: –You tell me you cannot give me, that is all.

Sri P. Thimma Reddy:—These are all documents which are with me. I am not here to give all the records before.

Sri B. Rathnasabhapathi:—Are we not entitled for that document? If we are not entitled, let the Speaker say that.

Sri P. Thimma Reddy:—You are entitled for the details not the document. I am giving you the details.

Sri B. Rathnasabhapathi:—Is it a confidential document Sir, that the M L As are not entitled to look into it?

Sri P. Thimma Reddy:—We shall discuss about it later. Please sit down.

Sri B. Rathnasabhapathi :—I am prepared to discuss about it in the Assembly Hall. Why should I go outside the House?

శ్రీ తిమ్మారెడ్డి:- ఈ బుల్‌డోజర్స్ సంగతి చెప్పారు. అందులో పెద్ద ప్రమాదంలేదని మనవిచేస్తున్నాను. వెంకటేశంగారు సాయిల్ మూటబిలిటి సర్వే

అన్నారు. చాలా అగత్యం వున్నది. ఈ కొత్త మాటలు కొత్త భాషలు, కొత్త సైన్స్, కొత్త టెక్నిక్. ఏ సాయిల్‌లో ఏ పైరులు వేసినట్లయితే ఏ సాయిల్‌లో ఏ మెన్యూర్స్ వేసినట్లయితే ఎంత వేయాలి ఏమిటి అన్నది ఇపుడు మనం ఫిక్స్ చేసుకోవలసిన కాలం వచ్చింది. ఇదివరకు పెద్దవారు చెప్పిన ఎరువులు పద్ధతులు తప్పితే మిగతావి మనకు తెలియవు. కెమికల్ ఫర్టిలైజర్స్ వచ్చినవి. ఇరిగేషన్‌లో కూడ స్పెషల్ అబ్‌జర్‌వేషన్స్ చేసుకోవలసిన అగత్యం వచ్చింది. ఇది తప్పని సరిగా చేసుకోవలసినదే. దీనికి రిసర్చి స్టేషన్స్‌లో కొంత ప్రయత్నం చేస్తున్నారు. మనం కూడ ప్రయత్నం చేయాలి. దీనికి రైతాంగం యొక్క సహకారం కూడ కావాలని మనవి చేస్తున్నాను. కేటిల్ ఇన్సూరెన్స్, క్రాప్ ఇన్సూరెన్స్ గురించి వెంకటేశంగారు, శ్రేష్ఠిగారు చెప్పినారు. ఇది చేయాలని నాకు కూడ ఆదుర్దాగా వుంది. కృష్ణాజిల్లాలో గాలికుంట్లు వచ్చాయి. వేల రు.లు ఖరీదుచేసే ఎద్దులు, బర్రెలు చచ్చిపోతున్నాయి ఇదివరకు గాలికుంట్లు వచ్చినట్లయితే రెండు మూడు నెలలు బాధపడినా తిరిగి తిరిగేవి. ఇపుడు చైనాదో, నేఫాల్‌లో గాలికుంట్లు వచ్చినవి. ఇపుడు దాంతో చచ్చిపోతున్నవి. ఇదివరకు 3, 4 నెలలు జబ్బుపడి బ్రతికి బయటపడేవి. ఇపుడు ఆ గాలికుంట్లు చైనాది అయిఉండాలి; లేకపోతే గొడ్లు చావవు. వాటికి ఇన్సూరెన్స్ ఉంటే ఎంతో ఉపయోగం వుండేది. ఢిల్లీ ప్రభుత్వం వారు దీనిని గురించి ప్రత్యేకమైన పరిశోధన చేస్తున్నారు. లక్షలాది పశువులకు, లక్షలాది గ్రామాలకు సంబంధించి చేయవలసిన కార్యక్రమం కాబట్టి మేము కూడ ఢిల్లీవారిని అడుగుతున్నాము. ఢిల్లీ ప్రభుత్వం చూస్తున్నది. క్రాప్ రేట్స్ గురించి చెప్పినారు. క్రాప్ రేట్స్ గురించి ఏమి చేసేది? మెరపకాయలు ధర పడిపోయింది. అలాగ శనగకాయ, ధనియాలు, పొగాకు ధర పడిపోవటం ఆ బాధ ప్రతి సంవత్సరం వున్నది వడ్లగింజలు ధర ఏమవుతుందో చెప్పటానికి వీల్లేకుండా వుంది. ధరలు పడిపోయినకాలంలో మీకు ఏకరేజి తగ్గుతుందని మనవి చేస్తున్నాను. ప్రొడక్షన్‌మీద ఎటెన్షన్ తగ్గుతుందని మనవిచేస్తున్నాను. యీ దిక్కుమాలిన వ్యవసాయం చేసుకోవేదానికన్నా మానుకొంటే బాగుంటుంది అనే ఆలోచన మానవుడికి ఎప్పుడైతే వస్తుందో అపుడు ఎటెన్షన్ వుండదు. ఆ భూము లలో గొడ్లు అయినా మేతమేస్తే వాటి కడుపుఅయినా నిండుతుంది అని రైతులు అనుకొంటారు. అపుడు మీకు పంట రాబడి తగ్గతుంది. మీకు వున్న ఆఫీసర్స్‌తో వ్యవసాయం అవుతుందా? ఆఫీసర్స్ సైంటిస్ట్స్, టెక్నీషియన్స్. వారు ఏదైనా సలహా చెప్పేదానికి ఉన్నారు గాని, యీ దేశంలో హెచ్చుపంట పండాలన్నది వారినుండి ఏమవుతుంది? గడ్డన్నగారు వ్యవసాయదారులుగా ఉండి చదువుకొన్న వారికి ఉద్యోగాలు ఇవ్వకూడదు, అన్నారు. వ్యవసాయం తెలిసినవాడు వ్యవసాయశాస్త్రం చదువుకొని ఉద్యోగస్థుడుగా పోతే ఎక్కువ ఎటెన్షన్ వస్తుంది గాని-వ్యవసాయం అంటే ఏమీ తెలియకుండా చదువుకొని-పుస్తకాలలో వ్యవసాయం చూసి; ఆ చదువు అయిపోయిన తర్వాత ఆఫీసర్‌గా పోయిన మనిషివల్ల వ్యవసాయానికి రావలసినటువంటి సహాయం, సలహా వస్తుందని నాకు విశ్వాసం లేదు. వ్యవసాయం అన్నది మామూలు వృత్తి కాదు. మామూలు ఇండస్ట్రీ కాదు. స్వప్రీతి పృకృతితో అఫినిటీ ఉండాలి. లేకపోతే వ్యవసాయం అన్నది కుదరదు.

ఈ అగ్రికల్చర్ డిపార్టుమెంట్ ద్వారా యీ దేశంలో వ్యవసాయం అంతా ఆధార పడిఉంటే ఒక చేతతో కాదు; రెండు చేతులతో తినవలసివస్తుంది. ఈ ఫర్టిలైజర్స్ యీ మాదిరిగా వాడుకోండి, యీ ప్లాంట్ ప్రొటక్షన్ యీ విధంగా చేసుకోండి; యీ మెషినరి యీవిధంగా ఆపరేట్ చేసుకోండి బాగుంటుంది-అని ట్రయినింగ్, సలహా ఇవ్వటానికి వ్యవసాయ డిపార్టుమెంటు ఉందికాని దేశంలో పండే పంట అంతా వ్యవసాయ డిపార్టుమెంటుయే చేయాలి అంటే దానికి నేను జవాబు చెప్ప లేను. నిజంగా వ్యవసాయానికి తోడ్పడేది electricity department, Irrigation department, credit యిచ్చే co-operation department మిగతా డిపార్టు మెంటు సలహా ఉన్నకొద్దీ వ్యవసాయం బాగా జరుగుతుంది. కాని pure agriculture అనేది ప్రత్యేకంగా లేదని మనవి చేస్తున్నాను. 200 కోట్ల రూపాయలు ఈ 10. 12 ఏండ్లలో electricity కి ఖర్చుపెట్టినాము. ఇంతకంటె వ్యవసాయానికి చేయగలిగింది ఏమి వున్నది? కొన్ని వేలు లక్షలు connections బావులలోనుంచి lift irrigation కు యివ్వగలిగినాము. యింతకంటె వ్యవసాయానికి చేయగలిగింది ఏమి వున్నది? కొన్ని లక్షల ఎకరాలకు, పెద్ద పెద్ద ప్రాజెక్టులు, medium projects కట్టి నీళ్ళు యివ్వగలిగినాము. Abandoned tanks అన్నీ repair చేసి అక్కడక్కడ 10 ఎకరాలు, 5 ఎకరాలు, 2 ఎకరాలకు నీళ్ళు యివ్వగలిగినాము. ఇంతకంటె agriculture కు ఏమి చేసేది? ఇదేదో అనాలి అని నాగిరెడ్డిగారు....

శ్రీ టి. నాగిరెడ్డి -నేను చెప్పేది అంతా మీరు చెబితే ఎట్లా? నేను దీనికి కారణం ఏమిటి అని అడిగాను. మీరు చెప్పినదంతా నేను చెప్పినదే. Irrigation facilities యిస్తున్నాము. Power facilities ఎక్కువగా యిచ్చినాము. నేను కాదని చెప్పను. All these are facts, there is no doubt about it. But yet.

శ్రీ పి. తిమ్మారెడ్డి.-నీకు లెక్కలలో మటుకు సరిగా లేవు గదా!

శ్రీ టి. నాగిరెడ్డి:-అంటే నేను లెక్కలకు ఎక్కడికి పోవాలి? గవర్నమెంటు లెక్కలు కాకుండా క్రొత్తవి ఏమైనా తిమ్మారెడ్డిగారి లెక్కలకు పోవాలా? మీ దగ్గర ఉంటే చెప్పండి. నేర్చుకుంటాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి:-నేను రైతుల లెక్కల దగ్గరకు పొమ్మంటున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :-అంటే గవర్నమెంటుకు వస్తూ ఉండే agriculture statistics are not the real statistics. If it is so, can you tell me as to what is the production according to you in our state ?

శ్రీ పి. తిమ్మారెడ్డి:-Production బాగా ఉన్నది. నీవు, నేను బాగా తింటున్నాము. ఎక్కువ తింటున్నాము. మంచివి తింటున్నాము. దేశంలో 10, 15 ఏండ్ల క్రిందట.

శ్రీ టి. నాగిరెడ్డి:-అమెరికావాడు కోటి 25 లక్షల టన్నుల ధాన్యాన్ని గత సంవత్సరం దిగుమతి చేశాడు. 40 లక్షల టన్నుల ధాన్యం నుంచి కోటి 25 లక్షల టన్నుల ధాన్యం తెచ్చుకొన్నాము. That is the effect of it.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఏ రాష్ట్రంలో ఏమి అవుతోందో నాకు తెలియదు. ఈ రాష్ట్రానికిమటుకు imported grain చాల తక్కువ వస్తున్నది, except bit of wheat content. ఈ రాష్ట్రంలో, స్వరాజ్యం వచ్చిన 20 ఏళ్ళలో దాదాపు కోటి జనాభాను ఉత్పత్తి చేసినాము.

శ్రీ టి. నాగిరెడ్డి :—జనాభాలెక్కలు అయినా రైటేనా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— నేను దాదాపు అన్నాను. ఇంత జనాభాను సాకుతున్నాము. రాష్ట్రంలో ఎక్కువగా cereals నుంచి, commercial crops నుంచి ఎక్కువ acreage పోయింది. ఇంత చేస్తున్నాకూడ, we are keeping up our surplus.

Sri T. Nagi Reddy :—That is no credit to us. Because even in the days of the British Government there was surplus in the Andhra Pradesh. My point is after having spent Rs. 77 crores on agriculture, what is the percentage of increase atleast in irrigated area like rice? Let us sit down and think about it and correct mistakes if there are any.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఈ percentages, crop sampling, ఈ లెక్కలు యివన్నీ విధిలేక వ్రాసుకోవాలి. They are a set of half lies, school lies and blatent lies. (Laughter)

Sri T Nagi Reddy :—I am very glad about it. Therefore, I take it that in Andhra Pradesh the production is much more than what is put on paper.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇది ఎందుకు వస్తున్నది అంటే—ఒక పైరు తీసుకొని 10 సెంట్లు తీసి కొలత వేసేటప్పటికి ఏవరైనా చేతకాకుండా చేపులో పొరపాటు వచ్చినది అంటే ఏడకు వస్తుందో లెక్క చూసుకోండి. ఇది ఎందుకు అంటే— approximate గా to guide ourselves. ఎంతవరకు పోతున్నాము ఎట్లా పోతున్నాము అని చూచేదానికి statistics గాని ఈ statistics పట్టుకొని ఈ mathematics పట్టుకొని చూచేటట్లుగా వుంటే........

శ్రీ టి. నాగిరెడ్డి :—మీరు చెప్పినది నేను ఒప్పుకుంటాను. They are not exactly correct. There is no doubt about it. But Trend అంటిరి వారు. ఆ ట్రెండే వారికి నేను చూపించాను. The trend from 61-62 to 67-68 is a down ward trend. Down ward trend ను మీరు ఒప్పుకుంటారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నాగిరెడ్డిగారు అప్పుడు ఏదో మాట్లాడితిరి. ఇప్పుడయినా నన్ను మాట్లాడనీయరాదా ? స్పీకర్ గారి కన్ను అంతా గడియారం మీద ఉన్నది. Statistics are not final. Statistics అన్నీ ముల్లుప్రకారమే జరుగుతుంది అనుకోవడం పొరపాటు. అందుకనే నేను ఎప్పుడూ చెపుతూ వుంటాను. ఇదేదో లెక్కలప్రకారం జరిగేటట్లుగా వుంటే ఈ దేశంలో deficit ఉండకూడదు. అందువల్ల లెక్కలను ప్రత్యేకంగా చూడవద్దు అని మనవి

చేస్తున్నాను. We are trying to get up proper statistics. We have gone a good way even in collecting proper and good statistics. క్రొత్త పద్ధతులు పెట్టి crop sampling పెట్టి ఏదో చేస్తున్నాము. ఆ గ్రుడ్డి లెక్కలు ఎందుకు? ఇంకేదైనా మాట్లాడరాదా?

Sri T. Nagi Reddy :—We want production on a war footing.

శ్రీ పి తిమ్మారెడ్డి :—War footing లేదు, ఏమీ లేదు. తెచ్చిపెట్టినారు మా ప్రాణానికి war యుద్ధంతా. ఈ దేశంలో agriculture కు, property కి నాగిరెడ్డి ముప్పాతిక ముప్వీసం కారణం. ఎందుకంటె యితరదేశాలనుంచి దిక్కుమాలిన సిద్ధాంతాలు. దిక్కుమాలిన ప్రయత్నాలు లేకపోయినట్లుగా వుంటే ఈ దేశంలో యిన్నివేల కోట్ల రూపాయలు నిరర్థకమైన war effort కు ఖర్చు చేయాల్సిన అగత్యం ఉండనే వుండదు.

Sri T. Nagi Reddy :-Atleast I am not for Agricultural University of American type.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—Chinese type ఏదైన వుంటే చెప్పవచ్చు.

శ్రీ టి. నాగిరెడ్డి ·—మీరు ఒప్పుకోరుగదా, ఒప్పుకుంటే చెపుతాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—I am ready. అది ఏదైన పనికివచ్చేటట్లుగా ఉంటే చెప్పు. పనికిరానిది ఎందుకు? Agriculture University లో ప్రభాకరరావు బాగా చెప్పినారు. Young man అయినప్పటికీ Lawyer అయినప్పటికికూడ నాగిరెడ్డికంటె చాలా బాగా చెప్పినారు. ఏ University అయినా కానివ్వండి, research వద్దనే మానవులు ఎవరైనా వున్నారా? ఈ Agriculture University లో........

శ్రీ టి. నాగిరెడ్డి :—ఈ res arch ని review చేసి, దీని ద్వారా వచ్చిన ఫలితం ఏమిటి? ఒక report అయినా యివ్వలేదు ఎందుకు? we are spending crores under this Head, have you ever tried to reveal as to what is the effect of that research on agricultural production?

Sri P. Thimma Reddy :—If that is the correct way, then it is good. Research అనేది 6 నెలలు సంవత్సరానికి యిదేమీ కోడి కాము గ్రుడ్లు పెట్టే దానికి. దీనికి కొంత కాలం పడుతుంది. సంవత్సరం పట్టవచ్చు. 5 ఏళ్ళు పట్టవచ్చు. 10 ఏళ్ళు పట్టవచ్చు.

Sri T. Nagi Reddy:--Fifteen years.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—15 years, 100 years పడుతుంది. కొన్ని angles లో research చేసే దానికి. వెంకటేశంగారు చెప్పిన విషయాలు చాల బాగా ఉన్నాయి. గడ్డన్న మహారాష్ట్రలో బాగా జరిగింది. Soil conservation మనకు జరగలేదు అన్నారు. అది నిజమే. మహారాష్ట్రలో కోటి ఎకరాలకు పైన జరిగింది. మనం కొంచెం ఆలస్యంగా చేసుకోవడం జరిగింది. దీనికి కొన్ని

అడ్డాలు ఉన్నాయి. ఆ అడ్డాలనుకూడ clear చేసి soil conservation బాగా జరిగేదానికి త్వరలో ప్రయత్నం చేస్తాము అని మనవి చేస్తున్నాము. మాధవరావు గారు Agriculture Engineering, Bull Dozers Officers మొత్తం అంతా effective గా లేదు అన్నారు. Effective గా ఉన్నారు. ఇంకా కొన్ని factors కావాలి. More effective గా చేసే దానికి ప్రయత్నం చేస్తాము అని మనవి చేస్తున్నాను. అప్పులు తెచ్చుకోవాలి Piller to post అన్నారు మాధవరావుగారు. ఆఖరులో కొంచెం తగ్గించినాము. ఫారాలు details, data చాల ఉండేది Mortgage Banks లో 6 నెలలకుగాని loan దొరికేది కాదు. ఇప్పుడు నెల గడవకముందే loan దొరికే ఏర్పాటు చేసినాము. తరువాత కొంత మంది స్నేహితులు Valuation of land గురించి ప్రశ్నించినారు. నిజమే. Valuation తక్కువగా వేయడం జరుగుతోంది. యిదివరకు ఉన్న పద్ధతులలో. నిన్న నేను చీఫ్ సెక్రటరిగారిని యింకా కొంతమంది ఆఫీసర్లను కలుసుకుంటే ఒక కమిటి వేసినారు. Valuation కొంచెం వాస్తవికంగా ఉండే టట్లుగా చేసే దానికి ప్రయత్నం చేస్తున్నారు. వెంకన్న చెప్పాల్సిన పనిలేదు. ఆయన రైతులకు సంబంధించి చాల విషయాలు చెప్పినారు. Ground water, geophysics survey కావాలి. Electrical impulses కావాలి అన్నారు. అనంతపురం హైదరాబాద్ రెండు జిల్లాలలో ప్రారంభించినాము. దాని ఫలితాలు చూసిన తరువాత we may go in for more equipment. టి. సి. రాజన్ చెప్పినాడు. నాకు పాతకాలం నుంచి మిత్రుడు, స్నేహితుడు, శిష్యుడు, గురువులకు శిష్యులకు పడితే నే శ్రుతిమించి మాట్లాడుకోవడం జరుగుతూ ఉంటుంది ఏదో మాట్లాడినాడు. మాట్లాడినదానికల్లా నేను సుత్తి పట్టుకోవడం బాగా ఉంటుందా? సభాపతితో కూడ అంతే. చదివిన కొద్ది ఏది మాట్లాడాలి ఏది మాట్లాడకూడదు అనే విచక్షణ తగ్గిపోతూ ఉంటుంది. మాట్లాడిన తరువాత regret చేసుకుంటూ ఉంటారు.

శ్రీ బి. రత్నసభాపతి :— మీరు మొదట మాకు చదువు చెప్పేటప్పుడు యిది చెప్పి ఉంటే బాగా ఉండేది. మీరు మాట్లాడిన భాషే మేము యిప్పుడు మాట్లాడుతున్నాము.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— టి. సి. రాజన్, సభాపతి మాట్లాడిన దానిని గురించి నేను ఎక్కువగా పట్టించుకోను ఎందుకంటే వారు personnel గా కూడ చెప్తూ ఉంటారు. కాకపోతే వచ్చిన పెద్ద బాధ వీళ్ళంతా ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉండే వాళ్ళే. నా మీద విశ్వాసం ఉండే వాళ్ళే. అన్నీ ఉన్నాయి. ఇక్కడికి వచ్చేటప్పటికి opposition అని ఎందుకు వచ్చింది? Agriculture లో కూడ opposition ఎందుకు వచ్చింది? వ్యవసాయానికి సంబధించినంతవరకూ ఆ పార్టీ యీ పార్టీ అనేది రానివ్వడానికి వీలులేదు. ఇక్కడ అంతా ఒక్కటే వారి అబ్జర్వేషన్స్ అన్నీ చెప్పమనండి. అందరి అనుభవాలనూ తీసుకొనడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఈ ఫారమ్స్ maintain చేయడానికి అనుభవం కలిగిన రైతుల సర్వీసెస్ తీసుకుంటే కాంట్రాక్టు

బేసిస్ పై, ఎక్స్‌పెరిమెంటల్‌గా ఎలా వుంటుందనే ఆలోచన వున్నది. సబ్సిడీ వెల్స్ విషయం వున్నది. దీనివలన మనం మేలుచేయబోయి కీడు చేస్తున్నామేమో అనే భావంకూడా రాకపోలేదు. చాలా మంది కొంపలు మున్నం అయిపోయాయి. ఆ time limit అయిపోయిన వారికి యింకొంత extension యిచ్చి వారు పూర్తి చేసుకునేందుకు తోడ్పడడం కూడా జరుగుతున్నది,

అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంచి సూచనలు చేశారు. రాఘవ రెడ్డిగారు చక్కని అనుభవం వున్నవారిలాగా కనబడుతున్నారు. ఆయన మంచి సలహాలు యిచ్చారు. రైతులు తమ పంటను తక్కువ ధరకు అమ్ముకోవలసివచ్చే పరిస్థితులు ఏర్పడుతూ వుండడం నిజమే. వేర్ హౌసింగ్ సౌకర్యం విషయంలో సెంట్రల్ గవర్నమెంటుతోకూడా సంప్రదించడం జరిగింది. ఆయిల్ సీడ్స్, గ్రెయిన్ వీటికి మిగతా వాటికి కొంత సౌకర్యం కలిగించడానికి వీలుంటుంది.

రోడ్ సైడ్ సాయిల్ కన్సర్వేషన్ అన్నారు రాఘవరెడ్డిగారు. వీటి పరిస్థితులు ఎట్లా వున్నాయో తెలుసుకోవడానికి రైతులకు అది వుపయోగపడుతుంది. ఉపన్యాసాలద్వారా గాకుండా, చూస్తూనే ప్రజలు గ్రహిస్తారు. అందులో తప్పేమీ లేదు.

రాక్ బ్లాస్టింగ్ యూనిట్స్ చేయవలసినంత పని చేయలేదన్నారు, నేను ఒప్పుకుంటున్నాను. దీనికి సరిగా డైనమైట్స్ దొరకడం లేదు. కష్టంగా ఉంది. ఆ విషయమై యీ మధ్యనే డిటొనేటర్స్‌వారితో మాట్లాడడం జరిగింది. వారు supply చేయడానికి ఒప్పుకున్నారు.

శ్రేష్ఠిగారు ప్రతిగ్రామానికీ వెటరినరీ హాస్పిటల్ వుండాలన్నారు. డబ్బు లేదు. పంచాయితీలద్వారా ఏమైనా చెయ్యడానికి వీలుంటుందేమో ఆలోచిస్తాం.

వెంకట్రావుగారు యీ వసుకు కేటాయించిన మొత్తం ఏమాత్రం చాలదన్నారు. అందరూ అట్లా చెబితే బాగుండును. ఇర్రిగేషన్, పి. డబ్లు డి. కోఆపరేటివ్స్ పంచాయితీరాజ్ యివన్నీ మీవేగదయ్యా అంటూ వుంటారు ముఖ్యమంత్రిగారు. డ్రెయినేజ్ గురించి చెప్పారాయన. వారి సలహాలు చాలా చక్కగా వున్నాయి. అందుకు కృతజ్ఞత తెలియ జేస్తున్నాను.

స్ప్రేయర్స్ చాలా తక్కువగా వున్నాయి. రైతుకు కావలసినంత క్రెడిట్ దొరకడం లేదన్నారు. దానికి ఏమి చేయ్యాలో, వారి సలహా కావలసి వుంటుంది.

బుచ్చిరాయుడికి ఇంత అనుభవం వున్నదని నేను అనుకోలేదు. మిరపకాయ ధరలగూర్చి చెప్పారు. నేను ఢిల్లీ వెళ్లినప్పుడు పెద్దలతో కొంత మాట్లాడడం జరిగింది. షుగర్ కేన్ విషయం. కాబినెట్‌లో ఆలోచించాము. ఇది కొంచెం సాహసించి చేసినపని. ప్రభుత్వ యాజమాన్యం క్రిందవుండే వాటిలో 110 రూపాయలు చేశాము. అదృష్టవశాత్తూ ప్రైవేటు ఫ్యాక్టరీస్ వారు కూడా 110 రూపాయలు యివ్వగలిగారు. ఇంకా రైతుకు యివ్వించగలిగితే బాగానే వుంటుంది.

నాగిరెడ్డిగారు ఆవేశంగా మాట్లాడారు. అనంతపురంలో మిడ్ పెన్నార్ ప్రాజెక్టు వచ్చింది. తాడిపత్రి తాలూకాలో 26 వేల ఎకరాలకు నీళ్లు వస్తున్నాయి. ఈ సంవత్సరం గుంతకల్లు కెనాల్‌కు 32 లక్షల వరకూ యిచ్చాము. నిన్ననే ఒక టీమ్ వచ్చింది. అనంతపురం జిల్లాకు పంపించాము—గ్రౌండ్ వాటర్ విషయం ఆలోచించమని. అనంతపురం జిల్లాలో యీసారి 60 గ్రామాలకు ఎలక్ట్రిసిటీ యిచ్చాము, ఆయన తమ్ముళ్లకు, బావమరుదులకు ఇల్లూరు, తరిమెలలో ఎన్ని ఎకరాలకు నీళ్లు వచ్చాయో అడగండి. 20 ఎకరాలవరకు వారికి నీళ్లు వచ్చాయట. చాలా గొప్పగా పండించారని నేను మొన్ననే అనంతపురం వెళ్లినప్పుడు చెప్పారు. తింటూ తినని మాట మాట్లాడితే ఎట్లా చెప్పండి. 50 రూపాయలుండేది యిప్పుడక్కడ 5 వేల వరకూ భూమి విలువ హెచ్చింది.

శ్రీ టి. నాగిరెడ్డి :—నేను ఒక ఎకరం 500 రు.లకు అమ్మాను పదేండ్ల క్రితం.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చేతకానివారిలో చేతకాని కమ్యూనిస్టు నాగిరెడ్డి, కమ్యూనిస్టులలోకూడ తెలివితేటలుగా రష్యాతోను, చైనాతోను వ్యాపారం చేసుకునేవారు, ఇండస్ట్రి పెట్టుకునేవారు, ఇంకా సంపాదించినదంతా తెలియకుండా భద్రంగా ఎక్కడో పెట్టుకున్నవారు వున్నారు. నాగిరెడ్డి ఉన్నదంతా పోగొట్టుకున్నాడు. ఆయన పోగొట్టుకున్నాడు అనే ఉద్దేశంతో ప్రత్యేకంగా మేము నీళ్లు యిచ్చాము, ఉన్న భూమి అయినా బాగు చేసుకుంటాడని, రెండవది నాగిరెడ్డిగారు లెక్కలు అడుగుతారు. కాని వ్యవసాయం ఫ్యాక్టరీ వంటిది కాదు. ఫ్యాక్టరీలో యింత ప్రత్తి పెట్టితే ఇంత దారం బయటకు రావాలని యిన్ని వడ్లగింజలు పోస్తే యింత బియ్యం బయటకు రావాలని వుంటుంది. వ్యవసాయంలో ఇంత పంట పండాలి, ఎందుకు పండలేదు అంటే నేను ఏమి చెప్పేది? Do not depend so much upon calculations, statistics and all these things. I am telling you...అగ్రికల్చరు గురించి ఎవరు లెక్క పెట్టుతున్నారు? బుచ్చిరాయుడుగారు కాస్ట్ ఆఫ్ ప్రొడక్షను ప్రకారం రైతుకు న్యాయమైన ధర వస్తోందా అన్నారు. This question has to be repeated by every one of you. Today farmers go without proper support. మనమంతా యీ అగ్రికల్చరు డిపార్టుమెంటును ఎదిరించాలని విమర్శ చేయాలని మాట్లాడుతున్నారా, లేకపోతే వ్యవసాయం బ్రతకాలనే వుద్దేశంతో మాట్లాడుతున్నారా? కాస్ట్ ఆఫ్ ప్రొడక్షను చూచుకుంటే వ్యవసాయం గిట్టుబాటుగా వుందా? హై ప్రైసెస్ అంటున్నాముగాని, even at the high price, is agriculture paying? are not all factors present in agriculture also? అవన్నీ నాకు చెబితే చాలా బాగుంటుంది. ఫార్మర్సు ఫోరం ఎందుకు అన్నారు ఒకరు ఫార్మర్స్ ఫోరం లేకనే యీదేశం యిట్లా వుంది! ఫార్మర్సు ఫోరం వచ్చినప్పుడు రైతులు తమనుగురించి ప్రభుత్వానికీ, విమర్శకులకూ, సిద్ధాంతవాదులకు జవాబు చెప్పుకోడానికి వీలవుతుందని మనవి చేస్తున్నాను. ఆదినం మనవంటి అడ్వకేట్సు వారికి అక్కర లేదు. ఈనాడు

లేబరు ఫ్యాక్టరీలనుంచి స్ట్రయిక్ చేసి మంత్రుల దగ్గరకు, ఆఫీసరుల దగ్గరకు, ట్రిబ్యునల్సుకు, హైకోర్టుకు పోతున్నారు, వారికి న్యాయమనిపించింది చేసుకోగలుగుతున్నారు. ఆఫీసరులు, వ్యాపారస్థులు కూడ చేసుకోగలుగుతున్నారు. రైతాంగానికి యీనాడు పన్ను కావచ్చు, ఎలక్ట్రిసిటీ కావచ్చు—వారికి జరిగే అన్యాయాలగురించి చెప్పుకోడానికి ఆర్గనైజేషన్సు పెట్టుకునేటట్లయితే అందరికీ ఇంత భయం ఎందుకు? రాజకీయాలలో వుండేవారికి భయం, ఫ్యాక్టరీలలో వుండేవారికి భయం, షావుకార్లకు భయం. అసలు రైతుకు ఒక ఆర్గనైజేషను వుండకూడదనే ఆలోచన ఎందుకు వచ్చింది అని అడుగుతున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఇది రైతుల ఆర్గనైజేషను కాదు, గవర్నమెంటు స్పాన్సార్డ్ లాండ్‌లార్డ్స్ ఆర్గనైజేషను కాబట్టే భయం

శ్రీ పి తిమ్మారెడ్డి :—లాండు లార్డు అన్నట్లయితే, you are the first land lord.

శ్రీ జి. లచ్చన్న :—ఫార్మర్స్ ఫోరములో చేరితేనే రైతుల-ఆర్గనైజేషను వున్నట్లా? ఇతర ఆర్గనైజేషన్సు వుంటే ఆర్గనైజేషను కానట్లా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—లచ్చన్నగారికీ, నాకూ తెలియనది ఏమి వున్నది? ఆయనకూ, నాకూ పూర్తిగా తెలుసు. ఈ పేరుతో కిసాన్ కాంగ్రెసు వున్నది. ఇది ఫార్మర్సుకు పొలిటికల్ ఆర్గనైజేషను. ఫార్మర్స్—కిసాన్ కాంగ్రెసు, కిసాన్ సమ్మేళనం—కృష్ణారావు రైతు సంఘం ఒకటి వుంది. ప్రపంచాన్ని మోసం చేయడానికి రైతు సంఘం అంటారు. అసలు కమ్యూనిస్టు తీర్మానాలు అందులో పాస్ అవుతూ వుంటాయి.

శ్రీ జి. లచ్చన్న :—ప్రభుత్వం గుర్తించిన సంస్థలో వున్న సంఘం అయితే ఆర్గనైజేషను వున్నట్లు, ప్రభుత్వ గుర్తింపు లేని సంఘాలు ఏమి వున్నా ఆర్గనైజేషను కాదు అనే భావంతో ప్రభుత్వం నడుస్తున్నదా?

శ్రీ జి. లచ్చన్న :—ఇది వారికి, నాకు—ఇద్దరికీ సంబంధించిన విషయమే. వారిని కొంచెం ఓపిక పట్టమని కోరుతున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఈ మంత్రిగారు తప్పించుకు తిరిగేవారిలో చాల ఘనుడు. ఆయన అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా........

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చెబుతున్నాను. ఏ రైతు సంఘమైనాసరే—కమ్యూనిస్టు రైతు సంఘమైనా నేను పిలుస్తున్నాను, మాట్లాడుతున్నాను, కృష్ణారావుగారు చెప్పినవి వింటున్నాను, చేయగలిగినవన్నీ చేస్తున్నాను. ఎవరు చెప్పినాసరే రైతాంగం సమస్యలను గౌరవించడానికి నేను సిద్ధంగా వున్నాను. ఫార్మర్సు ఫోరం అని ఎందుకు అంటున్నానంటే యీ రాజకీయాలతో, విమర్శలతో నిమిత్తం లేకుండా రైతాంగం వ్యవస్థకు సంబంధించి, వారి బ్రతుకుకు సంబంధించి వారు ప్రత్యేకంగా చెప్పుకోడానికి ఉపయోగంగా వుంటుందని. బుల్‌డోజర్సుగురించి, స్ప్రేయర్సు గురించి, ఎస్సెక్టిసైడ్స్‌లో

ఎడల్టేషను గురించి, మెన్యూర్స్‌లో రాళ్లు కలపడం గురించి—వారు, మేమూ చెప్పవలసివుంటుందా ? మనం అసెంబ్లీ అగ్రికల్చరిస్టులం. అసలు అగ్రికల్చరిస్టు చెబితే ఎంత బాగా వుంటుంది. అది జరగడం లేదు. అదే వచ్చిన యిబ్బంది. వారి తరఫున మనం వచ్చి యిక్కడ పాలిటిక్స్. పొలిటికల్ అగ్రికల్చరు మాట్లాడుతున్నాము.

శ్రీ బి. రత్నసభాపతి :—ఈ బుల్‌డోజర్సు, ఇన్‌సెక్టిసైడ్స్ రైతులకు పనికివచ్చేవి కావా ?

Sri P. Thimma Reddy :—That is a minor part of it.

Sri B. Ratnasabhapathi :—Agriculture has to be mechanised otherwise there is no production at all.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అమెరికా వారు. మెకనైజ్ చేస్తున్నారు. పోతోంది అంటున్నారు.

శ్రీ బి. రత్నసభాపతి :—ఆయన చెప్పే సిద్ధాంతం కూడ మెకనైజ్ కావాలనే.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నేను చెప్పినదాంట్లో వుంది. మళ్లా చదువుకోమని కోరుతున్నాను. We believe mechanisation in a proper way. According to the necessity of the country it should be there.

Sri T. Nagi Reddy :—Our agriculture and China's agriculture are almost the same and our country's agriulture and American agriculture are quite apart.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—భూతరాజారావుగారు ఫామిన్ ఏరియాస్‌కు, డ్రై ఏరియాస్‌కూ ప్రత్యేకమైన శ్రద్ధ కావాలన్నారు. ఇంటెన్సివ్ అగ్రికల్చరు కావాలన్నారు. ఇది చాల అగత్యం. సత్యనారాయణరావుగారు అరచేతిలో వైకుంఠమన్నారు. ఆయన మంచి సరసుడు. మిల్క్ స్కీములో కూడ పాలిటిక్స్ వున్నాయని హైదరాబాదు సత్యనారాయణరావు అన్నారు. ఏమీ పాలిటిక్స్ లేవని మనవి చేస్తున్నాను. వ్యవసాయానికి ప్రధానమైనవి మూడు అని వెంగయ్యగారు చెప్పారు. నీరు, మంచి విత్తనం, ఫర్టిలైజరు కావాలన్నారు. ఈ మూడు విషయాలగురించి కూడ చేసే ప్రయత్నమంతా చేశాము. ఇంకా చేయవలసిన ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. ఎడ్యుకేషనులో అగ్రికల్చరు సబ్జక్టు కూడ వుంటే బాగుంటుంది. సిలబస్ మార్పు చేస్తే బాగుంటుంది అని వెంగయ్యగారే అన్నారు ఇది చాలా డిజైరబుల్ థింగ్. ముఖ్యమంత్రిగారు గడచిన సంవత్సరంలో ఐదారుసార్లు నాతో హెచ్చరించారు- యీ ఎడ్యుకేషనుతో, యీ అగ్రికల్చరల్ కాలేజీతో ఏమి అవుతుంది, ఎక్కడైనా స్పెషల్ ట్రెయినింగు ఏర్పాటు చేయి, రైతుల పిల్లలకు మోడరన్ అగ్రికల్చరు, యీ సైన్సు, టెక్నిక్స్ బోధించడానికి మూడు నెలలు ఆరు నెలలు పెట్టితే బాగుంటుంది అని చెప్పారు. అది త్వరలోనే ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :—అగ్రికల్చరు ప్రోగ్రాములకు ఒక లిమిట్ లేదా? ఇప్పుడు యింకొక ప్రోగ్రాం పెడతానంటున్నారు అయితే, ఇప్పుడున్న 4 ప్రోగ్రాములు కత్తిరించి వారు చెప్పింది పెట్టితే పెట్టమనండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చూద్దాము ఇవన్నీ. గణేశ్వరరావుగారు మిల్క్ సొసైటీలు ఎక్కువ కావాలన్నారు. చేయవలసివున్నది. ప్రకాశరుద్రరాజు, ప్రభాకరరావు రాట్ మెనేస్, మంకీ మెనేస్ అన్నారు. హ్యూమన్ మెనేస్ కూడ రాబోతోంది కొంచెం. కలుపుకు పోవద్దు, కోతకు పోవద్దు, జీతాలకు వుండవద్దు అనేవారు వుంటున్నారు రైతులు కనబడితే తలకాయ పగల గొట్టు అనేవారు వున్నారు. If you are thinking about rat menace and monkey menace, there is another political menace...

Sri T. Nagi Reddy :—And that starts from your end. This Political menace starts from your end.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—హైబ్రిడ్ గాస్, పౌల్ట్రీ డిసీజెస్ కు చిన్న యాంపిల్స్ అన్నారు. నేను ప్రభాకరరావుగారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. పెద్ద యాంపిల్స్ అయితే ఒక గంటో, రెండు గంటలో టైము వున్నది. అంత కంటె ఎక్కువ అయితే మెడిసిన్స్ ఇనెఫెక్టివ్ అవుతాయి. బయొలాజికల్ ఇన్‌స్టిట్యూట్స్‌లో కూర్చొని ఆలోచించి, చిన్న యాంపిల్స్ చేయాలనుకున్నాము. హైబ్రిడ్ గాస్ బాగా స్ప్రెడ్ చేస్తున్నాము. ఇంతకంటె చేయగలిగిందేమీ లేదు. కొన్ని విషయాలున్నాయి. కోపం వచ్చినప్పుడు వారు మాట్లాడవచ్చుగాని నేను కోపపడటం ఏమి బాగుంటుంది? నన్ను పర్సనల్‌గా అనేటట్లయితే I am here prepared to give a detailed explanation or answer anything to our friends or to tell anything about agriculture. నేను నాగిరెడ్డిగారికి ఒక్కటే మనవి చేస్తున్నాను. వారు కొంచెం మార్చుకోవలసిన అగత్యం వున్నది. ఈ స్కీమే కాదు. అగ్రికల్చరుకు యింకొక వేయి స్కీములు కావలసిన అవసరవుంది. There is need for many schemes. We must be able to work for them properly. మాకు చేతనైనకాడికి చేస్తున్నాము. అగ్రికల్చరులో స్కీములు వద్దు, రిసెర్చి వద్దు, యింకా ఎక్కువ ఎడ్యుకేషను వద్దు. హైస్కూల్సులో, కాలేజీలలో వద్దు అంటే ఎట్లా? Agriculture has not been given the attention that it deserves, all these centuries. Atleast let something be done now. I am very thankful to them.

Mr. Speaker : -I request the Minister for Municipal Administration to reply to the debate.

శ్రీ వి. సాలవెల్లి :—అగ్రికల్చరుకు సంబంధించినంతవరకు మంత్రిగారితో యేకీభవిస్తున్నాను. అగ్రికల్చరు డిపార్టుమెంటుకు చెందిన వారిని కలెక్టరుకు తాబేదారుగా చేసే పరిస్థితి మారాలి. బ్రిటిషువారి హయాంలో ఉన్నవిధముగా కాకుండా కలెక్టరు నుండి తప్పించి యిండిపెండెంటు డిపార్టుమెంటుగా పనిచేయ రించడానికి సెపరేటుగా ఉంచుతారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—మంచిది,

శ్రీ ఆర్. మహానంద :—ట్రాక్టర్సుకు లైసెన్సు ఒకచోట ఉంటే యింకొకచోట దున్నుకొనడానికి వెళ్లితే పోలీసువారు కేసులు వేడుతున్నారు ఆ విధముగా జరుగకుండా చూస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—పోయిన సంవత్సరం అనుకుంటాను నెల్లూరుజిల్లా రైతులు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లితే చాలా కన్సెషన్సు యిచ్చినారు. ఇంకా జరగవలసినని చాలా ఉంది. అప్పుడు పి. సి సి ప్రెసిడెంటుగా మీ అందరి తరపున వెళ్ళాను. ఇప్పుడు కన్‌సర్న్‌డ్ మినిస్టరుగా ఐ యాం రెడీ టు ఆర్గ్యూ ఫర్ మోర్ కన్సెషన్సు.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—అధ్యక్షా, ఫారెస్టు డిమాండు మీద పలువురు గౌరవసభ్యులు ఫారెస్టులో ఉండే యిబ్బందులు చెప్పి కొన్ని సూచనలు చేశారు. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఫారెస్టు యేరియాలో అన్నింటికంటె ముఖ్యంగా కొన్నిప్రాంతాలలో ఫారెస్టు యేరియాలో సక్రమంగా ఫారెస్టు లేదని ఆ యేరియాలో వ్యవసాయానికి యోగ్యంగా ఉన్నటువంటిభూమి వ్యవసాయానికి యివ్వాలని అనేక గౌరవసభ్యులు కూడా సలహాలు యిచ్చారు. ఫారెస్టుకు సంబంధించినంత వరకు కొన్ని ప్రాంతాలలో అడవి చెట్లు లేని మాట వాస్తవమే. కాని చెట్లు లేనంత మాత్రంచేత ప్రతిభూమిని ఫారెస్టు నుంచి తొలగించి సాగుకు యివ్వడానికి అంత సమంజసమైన కార్యక్రమం కాదు. కాని కొన్ని ప్రదేశాలలో వ్యవసాయం చేయడానికి యోగ్యంగా ఉండి వ్యవసాయోత్పత్తి చేయడానికి అవకాశాలు, నీటి పారువల ఉన్న ప్రదేశాలలో మాత్రం సామాన్యంగా కొంతమందికి బీదవారికి యిచ్చి యిక్కడ అధికాహారోత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది. అటువంటివి ఉన్నప్పుడు మాత్రం యోచించి చేయడం బాగుంటుందని మాత్రం నేను విన్నవిస్తున్నాను సామాన్యంగా ప్రతి వారు కూడా అడివి గుట్టలు ఉన్నచోట కావాలని కోరడం సహజం. అన్ని ప్రాంతాలు యిచ్చినందువల్ల ఆహారోత్పత్తి కాదు. ఆహారొత్పత్తి ఆయా ప్రదేశాలలో యేవయినా కొన్ని ప్రదేశాలు చూసి చూసి నీటి వనరులు ఉంటే యిచ్చి ఆహార పదార్థాలు యెక్కువ చేయడానికి అవకాశాలు యెక్కువ చేయడంకూడా మంచిది. ఈ కార్యక్రమం చేయడానికి ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తున్నదని మనవి చేస్తున్నాను అడవి ప్రదేశాలలో సామాన్యంగా గ్రామాలు ఉన్నచోట రిజర్వు ఫారెస్టు లైను వెంబడినే ఉన్నాయి. గ్రామ ప్రజానీకాన్ని ఫారెస్టు డిపార్టుమెంటు మొత్తంగా బాధిస్తున్నారని గౌరవసభ్యులు చెప్పడం జరుగుతున్నది. కాని యీ గ్రామాలకు సంబంధించినంతవరకు రిజర్వు ఫారెస్టు అయిన తదుపరి కొన్ని గ్రామాలు చేరడం కొన్ని ప్రదేశాలలో జరిగింది. అటువంటి సందర్భంలో రిజర్వు ఫారెస్టు అయిన తరువాత చేరిన గ్రామాల విషయం ఒక భాగంగా చూడాలి మొదటినుంచి రిజర్వు ఫారెస్టు చేసినప్పుడు గ్రామంగా ఉండి అధికారులు పొరపాటుగా రిజర్వు ఫారెస్టు లైన్సు యేర్పాటు చేసి ఉంటే అటువంటివి కూడా ప్రత్యేకంగా చేసి కష్టాలు ఉన్నప్పుడు నివారించడానికి ప్రయత్నాలు కూడా చేస్తాము. గౌరవసభ్యులు అటువంటివి అనేకసార్లు చెప్పారు.

కాని ఫలానా గ్రామాలలో ఉన్నాయని లిస్టులుకూడా యివ్వలేదు. గౌరవ సభ్యులు శ్రీ వెంకటేశంగారు మాత్రం కొన్ని గ్రామాల పేర్లు యిచ్చారు వాటిని డిపార్టుమెంటుకు పంపించి పరిశీలన చేసి వీలయినంతవరకు యిబ్బందులు తొలగించడానికి కూడా ప్రయత్నం చేస్తానని నేను మనవిచేస్తున్నాను. తదుపరి చిత్తూరు జిల్లాకు సంబంధించినంతవరకు రాజన్‌గారు అడవులలో ఉండే చార్‌కోల్ ఎక్కువగా యిలిసిట్ రిమూవలు జరుగుతోందని దొంగతనాలు జరిగి ఫారెస్టు నుంచి పోయినప్పుడు లారీతో తీసుకున్నప్పుడు లారీని చార్కోలును అన్నీ సీజు చేయకూడదా అని సలహా యిచ్చారు. కాని 1965 వ సంవత్సరపు ఫారెస్టు అమెండింగు ఆక్టు ప్రకారం లారీ సీజు చేయడానికి పవరు తీసుకున్నారు. తీసుకున్నప్పటికి కూడా సుప్రీం కోర్టు డెసిషను ప్రకారం కొన్ని ఉత్తర్వులు ప్రకారం అన్ని పర్యాయాలు కూడా లారీ సీజు చేయడానికి వీలు యిబ్బందులున్నాయి. అవసరమైనప్పుడు దానిలో డ్రయివరు, ఓనరు ఒకరే అయినప్పుడు చేయడానికి కోర్టు ఒప్పుకుంటున్నారు. లారీ డ్రయివరు, ఓనరు ఒకరు కానప్పుడు యిబ్బందులున్నాయి అవి కూడా పరిశీలించి లారీల ద్వారా పోకుండా అరికట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి డిపార్టుమెంటు అవసరమైన యాక్షను తీసుకుంటారు. అటువంటివి దుర్వినియోగం కాకుండా చూస్తానని మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు వెంకటేశం గారు సామాన్యంగా అనేకమైన మేకలున్నాయి, అడవులలో పర్మిషను యిచ్చినా యివ్వకపోయినా మేపుకొంటున్నారు. క్రింది అధికారులు లంచాలు తీసుకుంటున్నారు ఎలా చేస్తున్నారు. అందువల్ల కొంత యెక్కువ రేట్సు వేసి మొత్తం యెందుకు ఎలా చేయకూడదనే విషయం చెప్పారు. కాని మేకలవల్ల సామాన్యంగా అడవులు క్షీణం అవుతాయి కాబట్టి మేకలను వదలడానికి వీలు కాదు. మేకలు తప్ప మిగిలిన వాటిని ఫస్టు యేప్రిలు నుంచి యావదాంధ్రప్రదేశ్‌లో ప్రతి పశువును అడవులలో ఉచితంగా మేపుకొనడానికి ఎలా చేయటం జరిగింది మేకలు తప్ప మిగతా వన్నీ ఏప్రిలు ఫస్టు తారీఖు నుంచి అడవులలో మేయడానికి అవకాశాలున్నాయి. మేకల విషయంలో తప్ప యే పశువులకు యిబ్బందిలేదు. మేకలను వదలిపెట్టడం సాధ్యంకాదు. అవివదలినట్లయితే అడవి క్షీణం అయ్యేదానికి అవకాశాలున్నాయి. కాబట్టి అదిమాత్రం కూడదని మనవిచేస్తున్నాను. ఇంక సామాన్యంగా రిజర్వు ఫారెస్టుగా కొన్నిటిని చేస్తున్నారు. రిజర్వు ఫారెస్టు యేర్పాటు చేసేటప్పుడు సామాన్యంగా యితరగా వ్యవసాయ భూములు కూడా రిజర్వు ఫారెస్టులో కలుపుతున్నారనే విషయం గౌరవసభ్యులు చెప్పారు. కాని యీ నాడు రిజర్వు ఫారెస్టులో తీసుకున్నప్పుడు గ్రామానికి సముదాయానికి కావలసిన విస్తీర్ణాన్ని లెక్క తీసుకుని కొంత వదలిపెట్టడం జరుగుతుంది. అవన్నీ రివిన్యూ వారు, వీరు పరిశీలించిన మీదటనే రిజర్వు చేయడానికి అవకాశం ఉంటుంది. వారిని కన్సల్టు చేసి యీ కార్యక్రమం జరుగుతుంది. దానికి అనేక స్టేజెస్ ఉన్నాయి. కొన్ని సెటిల్మెంటు ఆఫీసరు స్టేజెస్ ఉన్నాయి. అటువంటప్పుడు గౌరవ సభ్యులకు యితరులకు అవకాశం యిచ్చి అందరికి అవకాశం యిచ్చి రిప్రజెంటేషన్సు తీసుకుని విషయాలను జాగ్రత్తగా పరిశీలన చేయాలని యిన్‌స్ట్రక్షన్సు యిచ్చాము.

ఏ స్టేజిలోనైనాసరే అక్రమాలు జరిగినట్లు గవర్నమెంటు దృష్టికి తీసుకు వస్తే తదుపరి ఫైనలైజు అయిన తరువాత కూడా న్యాయమైన విషయాలు ఉంటే చూడడానికి అవకాశాలుంటాయి. గవర్నమెంటు దృష్టికి తీసుకు రావచ్చునని కోరుతున్నాను. ఇంక అడవికి సంబంధించినంతవరకు ఆదాయము గడిచిన రెండు సంవత్సరాలుగా 66-67 లో 4 కోట్ల 80 లక్షలు అంచనా వేయబడినది. 5 కోట్ల 60 లక్షలు ఆదాయము యాక్ట్యువలుగా వచ్చింది. ఈ సంవత్సరం 67-68 లో 4 కోట్ల 50 లక్షలు మాత్రమే వచ్చింది. అంచనా 5 కోట్లకు తగ్గిందని కొంత మంది గౌరవ సభ్యులు అన్నారు ఆది జనవరి వరకు 4 కోట్ల 50 లక్షలు వేయబడినవి ఫిబ్రవరి, మార్చి మొత్తం అంచనా ప్రకారం వస్తుంది. వచ్చే సంవత్సరం యెక్కువ అంచనా వేసుకోబడినది. అడవి నుంచి వచ్చే ఆదాయం యెక్కువ అంచనా వేసుకోబడినది. అడవి నుంచి వచ్చే ఆదాయం యెక్కువ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందువల్ల అడవి నుంచి ఆదాయము యెక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. నంద్యాల డివిజన్‌లోని bamboo coupes అన్నీ ఆంధ్ర పేపరు మిల్లు వారికి యిచ్చారు. సామాన్య ప్రజల వాడుకకు లేకుండా పేపరు మిల్లు వారికి ఇచ్చారు అని లింగయ్యగారు శలవిచ్చారు. కాని పేపరు మిల్లుకు యిచ్చిన తరువాత కూడ కొన్ని కూపులు సామాన్య ప్రజల అవసరాలు తీర్చడానికి మిగిలి వున్నవి. ఆంధ్ర పేపరు మిల్లుకు యిచ్చిన lease 1971 లో అయిపోతుంది తరువాత అప్పటి పరిస్థితులనుబట్టి చేసుకోడానికి వీలుంటుంది. సామాన్య ప్రజలకు సప్లై చేయడానికి కావలసిన కూపులు వున్నవి. ఆ ఇబ్బంది లేదని మనవి చేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో అటవీ పరిపాలన సక్రమముగా లేదు. అడవులలో చెట్లు చాల చోట్ల కొట్టుకొని పోతున్నారు ఇది వారు స్వయముగా చూసినట్లు ప్రతాపరుద్రరాజు గారు చెప్పారు దీని విషయము వారు వ్రాసి యిస్తే పరిశీలన చేయిస్తామని మనవి చేస్తున్నాను. పోడుకల్టివేషన్‌లో కొన్ని చోట్ల చెట్లను కొట్టివేయడము జరుగుతున్నదని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా ట్రైబల్ ఏరియాలో కొంత destruction జరిగిన మాట వాస్తవమే. దానిని పరిశీలన చేస్తున్నారు. వాటిమీద action తీసుకుని ఇటువంటివి జరగకుండా చేయడానికి ప్రయత్నము చేస్తున్నామని మనవి చేస్తున్నాను. సభ్యులు ఇచ్చిన cut motions వున్నవి వాటిల్లో చెప్పిన విషయాలను పరిశీలన చేసి ఎంతవరకు చేయడానికి సాధ్యమవుతుందో అంతవరకు చేస్తాను అని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం :—Reserved forest లోకి వెళ్లకూడదు అన్నారు. Unreserved forest లోకి కూడ వెళ్లకూడదా. ప్రభుత్వము వారు యూకలిప్టస్ కొరకు 100 ఎకరాలు, 200 ఎకరాలు plots ఏర్పాటు చేస్తారు. కనీసము ఆ plots లో అయినా మేకలు మేపుకోడానికి అవకాశము కలుగచేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—ఫారెస్టు డిపార్టుమెంటు పర్మిషన్ వుంటే మేకలు మేపుకోవచ్చునా ?

శ్రీ జి. లచ్చన్న :—పర్మిషన్‌కు stamp duty, ఏమైన fees వుంటుందా ?

శ్రీ ఎన్. చెంచురామ నాయుడు :—మేకలకు సంబంధించినంత వరకు ఎక్కడా పెర్మిషన్ ఇవ్వను. మేకలు తప్ప ఇతర పశువులు ప్రైవేట free గా మేయడానికి అవకాశాలున్నవి.

One hon. member, Sri Ratnasabhapathi, has Made certain serious allegations against me. I would like to place before the House facts in each case cited by him.

(1) and (2) cases will be dealt with by the Chief Minister at the appropriate time. (3) Allotment of some beddi leaf.

Sri B. Ratnasabhapathi :—He says that the Chief Minister will deal with those cases at the appropriate time. May I know the "appropriate time" and what it means ? Will the answer be given to me for those one or two charges in the Assembly by the Chief Minister.

Sri N. Chenchurama Naidu :—It is left to him. He will give it at the approprite time. Allotment of some Beddi Leaf Unit to Maddoor Co-operative Society.

Mr. Speaker :—Mr. Naidu Garu, the point is this : He has made very serious allegations against you. I mean, it is for you to answer them or you are not bound to answer them , it is left to you. There is no question of my compelling you to answer those charges or not. But if you say that Chief Minister is going to deal with them at the appropriate time and if those charges go unanswered before this House, the public are at liberty to draw their own inference. I would leave it to you ; I am not compelling anybody to answer It is left to you. What he said was, regarding charges (1) and (2) or something–I did not hear him properly–the Chief Minister will deal with those charges at the approprite time. I do not know what he means by "appropriate time."

Sri K. Brahmananda Reddy :—He is prepared to answer, in fact. The Minister himself is prepared to answer those, but because, I was looking into one of those cases, I thought, I must complete it so that I can tell the House at a later stage after I look into them.

Mr. Speaker :—That means, it won't be today ?

Sri K Brahmananda Reddy :—No, Sir,

Mr. Speaker :—Some time hence.

Sri K. Brahmananda Reddy : - Some time hence, but I will, because it is being gone into. Now, this is not the appropriate time before we gather other material and see other things. This is not the appropriate time to say anything now that.

Mr. Speaker :—It is left to you.

Sri N. Chanchurama Naidu :—Allotment of some Beedi Leaf Unit to Maddoor Co-operative Society : The hon. Member had made allegations which in substance means that I had shown undue favour to the above Society in granting the Beedi Leaf Unit. I may

submit, at the outset, that it has been the policy of the Government to encourage co-operative society, more so, the societies to which the members are poor and belong to backward classes. Keeping in view this fact, the Leaf Units in Kamareddy Division were allotted by the Government to the society at a rental of Rs. 2,63,900. The same units fetched in the open auction last year a sum of Rs. 2,03,000 It can be seen that the Government had in fact raised last year the sale price by 30% in fixing the rentals. This was done keeping in view the rise in the market prices. I must emphatically say that only because a person had offered with or without backing so much offer, the Government cannot sacrifice a policy particularly when it is affecting adversely the interests of the poor people who formed themselves into a co-operative society for mutual benefit. I may also say that it is not as though I had granted this contract on my own account, but had obtained the concurrence of the Chief Minister also. I humbly submit that there is no selfish motive involved in this transactions and the orders were passed in good faith to help poor and deserving people.

Quashing fine levied in respect of Maddipenta coup: The hon Member has alleged that the Government had unnecessarily interfered and set aside heavy penalties totalling Rs 70,000. The hon. Member made it appear that I had interest and motive in passing an order beneficial to the contractor. I place the facts of the case before the House.

One Mr. Hussain Saheb had purchased a bamboo coup for Rs. 82,000 in open auction. He represented to the Government among other things that he was precluded from using a particular route in transporting the bamboo though he was initially made to understand that the particular route was to be allowed for transport He had also represented that the Departmental staff were not allowing him to use the route and wanted suitable orders to be given for the use of the route. After consulting the CCF and on the advice of the Department that the route requested for use by the contractor was the public right of way and that the Department should have given all the facilities to the Contractor, having got a huge sale price, I had in fact passed orders to allow the use of the particular route requested by the contractor. Orders were issued on 8 8-1966. Before the DFO received the orders on 14--8--1966, he cancelled the contract and lived a fine totalling Rs. 55,454. I must point out here that of this total fine of Rs. 49,800 was lived only on the ground that the contractor used the route he has been requesting for. The balance of five thousand and odd was levied for a variety of miscellaneous items and only Rs. 1,644 related to the damaged crops. It can be seen that a fine of Rs. 65,454 was completely out of proportion to the sale value of Rs. 82,200. The Government also felt that the D.F.O's action had overtones of mala fide intentions.

Sri B. Ratnasabhapathi :—I would like to have one clarification.

Sri N. Chenchurama Naidu :—The Government has annulled the D.F.O.'s orders and wanted the Conservator to examine the

penalties levied by the D.F.O. In the course of the enquiry, the Conservator felt that the fine of Rs. 49,800 was uncalled for in view of the fact that the Government had in fact conceded his request. The point I want to make clear is that when an irregular, inequitable and unjust order was brought to the notice of the Government, I have passed an order which I consider equitable and just in the light of the facts before me. To say that I had some ulterior motives in t ha has no substanceand is a mere fabrication.

Sri B. Ratnasabhapathi .-There are two points)One point here is this: When afine was levied by the D.F.O., the arbitrator or the appelate autho-rity is the Collector. The Collector here has been bypassed and theContractor came to the Minister.

Mr. Speaker :—Please show the provision under which an appeal lies to the Collector. What is the provision under which an appeal lies to the Collector, and not to the Government or the Chief Conservator or somebody?

Sri B. Ratnasabhapathi :—There is provision.

Mr. Speaker :--Why don't you quote the provision ?

Sri B. Ratnasabhapathi :—There is the Forest Act.

Mr. Speaker :—Please quote it.

Sri B. Ratnasabapathi :—I did not expect this sort of question but the Minister himself did not contrdict that point I raised here'

Mr. Speaker :—Why should the Minister contradict ? When you say that against the orders of the DFO, an appeal lies to the Collector, please quote the provision under which an appeal lies to the Collector.

శ్రీ బి. రత్నసభాపతి :—తమరు యాక్టు తెప్పిస్తే నేను చెప్పగలను. Another point also—

Mr. Speaker :—I would get the Forest Act in no time.

Sri B. Ratnasabapathi :—Anot er point. This is a prohibited rastha. The rastha which the contractor was allowed to use later is a prohibited one. Even at that time when the contract was given to him, it was made very clear that rastha should not be used for transporting the bamboo from that area and therefore so many people who came for placing tenders at the time of auction went back, because that rastha was not going to be given to them and they knew that they would incur losses. That is why, they did not bid in tender. It was plainly prohibited and subsequently—

Mr. Speaker :—Whatever that may be, you have heard the explanation now given by the Minister He says that this was a rastha which was being used by the public and at the time when it was auctioned also the understanding was that he would be permitted to use that rastha.

Sri B. Ratnasabapathi :— No, Sir.

Mr. Speaker :—That is the explanation which the Minister has given Now, in violation of this, after the contract was given to him, this contractor was not allowed to use that rastha and on the ground that he used that rastha the DFO, for his own very good reasons, imposed a heavy penalty of 46,000 or so.

Sri B. Ratnasabapathi :—But what is there in the report of the DFO ?

Mr. Speaker :—Action had been taken against the DFO.

Sri B. Ratnasabapathi :—This fine was imposed by the DFO.

Mr. Speaker :--He said, it is mala fide on the part of the DFO who rather harassed the contractor for his own good reasons and now naturally the Government must have taken action against him. You can certainly ask what action Government has taken against the DFO. Please inform him. Was any action taken against him? Was he departmentally dealt with or were any charges framed against him ?

Sri N. Chenchuramanaidu :—The Department might have taken against him.

Mr Speaker :—You are not very sure whether any action was taken or not.

Sri N Chenchurama Naidu :—Government have not taken. Concession granted to one, pending payment of dues on the basis of simple mortgage of property · The hon Member had alleged that some irregularity was committed in granting some time for payment of dues in respect of some timber contracts. I place the facts of the case before the House.

The contractor had taken three timber coups at a sale value of Rs. 3,47,000. He had paid at the time of making this request a sum of Rs. 2,46,500, leaving a balance of Rs. 1,00,500 as dues to the Government. As per Rules, Extraction of Timber etc., three coups is allowed only to the extent of payment made. The contractor has represented that there was a slump in the timber trade and that he was in no position to make payments due and as such requested that he may be allowed to extract the balance of timber etc., on credit basis, subject to, however, accepting the mortgage of some of his property to cover the arrears due from him. This request I found to be reasonable. In fact, a similar requests were made and granted in cases of Kagaznagar Division and also in Bhadrachalam Division. By granting the request, the Government was postponing the due dates for realisation of the arrears that too within the lease period and the contractor was required to pay the penal interest on the delayed payments. Further, the concession granted also provided for sale of mortaged property by the Government to make good the arrears due in case the contractor did not make payments even on the postponed dates. Thus, the Government interests were fully safeguarded. Further, I

feel that if such simple concessions not affecting the Government interests at all and at the same time earning the goodwill of the contractors are note xtended.it maynot be possible to attract disgruntled contractors to participate infuture auctions and to that extent the competition will be lost and the Government are likely to suffer. Further, I submit that in this simple transaction of granting a concession not affecting the Government's interests, I had no selfish interest to serve and the hon. member's allegation to that extent has no basis.

Sri N. Chenchurama Naidu :—The hon. Member has alleged that I had taken the assistance of the Forest Officers and raised the election fund. I submit before the House that this is another baseless allegation and is not a fact. The hon. member had also alleged that in respect of the Conservator of Forests I had helped them in their personal matters in return for the assistance they allegedly rendered in raising the election fund. I humbly submit that this is a distoration of facts. The hon. members may be aware that an all India Service, namely, Indian Forest Service was constitued like I. A S. and I. P. S. At the initial constitution of the above service, the State Forest Officers were considered for appointment on the basis of their personal files and confidential records, the selection to be made by a selection Committee appointed for the purpose. The Govt. of India had in fact indicated that in certain cases the adverse remarks and allegations were not brought to the notice of the Officers concerned with a view to obtain their replies and explanations and suggested that such a course of action should be taken in all cases. Keeping this in view and also on the basis of the several representations received on the adverse remarks, the Government expunged the remarks not only in the case of these two conservators referred to by the hon. member but in respect of several other Officers also, To say that I had done a written favour to these Conservators had therefore neither substance nor is it a fact. The hon. member had alleged that I had committed certain irregularities in promoting some Rangers as Assistant Conservator of Forests without obtaining the concurrence of the Public Service Commission. If the member intends to give the impression that the intention was to disregard the Service Commission, I submit he was mistaken. It so happened that certain vacancies of Asst. Conservator of Forests arose. With due regard to the time likely to be lost in correspondence with the Service Commission and the exigencies of service, it was considered proper to draw up a temporary list of Range Officers on the basis of their service record. Accordingly, panel of names was prepared and temporary promotions were given to the Rangers, pending consultation with the Service Commission in finalising the list I therefore, submit that these promotions made now are purely temporary and such temporary promotions from a temporary panel of Officers is not a new thing and many Departments do it with due regard to the exigencies of service. I also submit here that correspondence is on with the Service Commission with a view to finalise the list of Range Officers fir for promotion. I also submit that in preparing the temporary panel no motives were involved and much less any self interest. The hon. member I feel could have gathered all these particulars and examined them before

placing before the House. If only he had found out from me the details of each case, I am sure, he would not have taken recourse to place these baseless allegations before the House. I feel it is improper on his part to have raised such baseless allegations on the floor of this House.

Sri B. Ratnasabhpathi: — One submission, Sir.

Mr. Speaker: — So far as the right of appeal is concerned, there is no provision made either in the Act or under the rules under which a contractor can prefer an appeel to the Collector.

శ్రీ బి రత్నసభాపతి: — అసలు Chief Minisrte గారికి memorial submit చేశాను.

Sri N. Chenchurama Naidu:— As regards allegations (1) and (2), the Chief Minister will give details. As already stated, the allegations are baseless to that extent, Sir

శ్రీ బి. రత్నసభాపతి: — నేను memorial ఇచ్చానండి, Chief Minister గారికి, సరే వారు reply ఇచ్చారనుకోండి. I still believe that there is a lot of substance in the charges levelled. కనుక Chief Minister గారిని అడుగుతున్నాను. Judicial enquiry institute చేస్తే దాంట్లో నిజానిజాలు బయటపడతాయి. ఎందుకంటె ఇది మొత్తం రాష్ట్రంపైన administration పైన effect ఉన్నది. కనుక దాంట్లో ఏమైనా Chief Minister Institute చేస్తారా, దానిమీద ఒక statement ఇవ్వమని అడుగుతున్నాను.

Sri K Brahmananda Reddy:— If this is the attiude which Mr. Ratnasabhapathi wants to adopt, I would think twice again, Sir, before looking in the complaints by members. When hon. Members make some complaints and want me to see them, I place some trust in them and then try to look into them. If we have earred in judgment, certainly we will own it, either the Minist r concerned or I, if I am also involved The point is, Sir, this seems to be pol tically motivated. If that is so, I request you, and I am also saying.

Sri B Ratnasabhapathi:— I did not — you know me.

Sri K Brahmananda Reddy: — Let me answer. If Mr. Ratnasabhapathi for plitical reasons wants a judicial inquiry, there is no question of a judicial inquiry, Sir I am prepared, so far as those one or two allegations are concerced, certainly to look into the files and see and then later submit to the House at an appropiate stage after the necessary data is collected, but I want to stell him point blank here that his raising a question of judicial inquiry into this matter does not arise and there is no question of a judicial inquiry.

శ్రీ బి. రత్నసభాపతి :—నా మాటలలోగాని, ఉపన్యాసాలలో political గా ఎప్పుడు తీసుకువచ్చాను. అని అడుగుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—ముఖ్యమంత్రిగారు ఇప్పుడు చెప్పింది. పద్ధతికి సంబంధించి నంతవరకు సబబైంది. నేను ఏకీభవిస్తున్నాను. కాని, ఎవరైనా political motive తో చెప్పుతూ ఉంటె, మేము చెయ్యము. Political motive లేక

Government is not in a position to supply the book required for the classes by nationalisation and though the students are in disadvantage-us.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

By abolishing the Seventh form course, the teachers, who passed M. A. examination in IIIrd class and who are conducting the classes of Seventh Form will have to be depromoted ?

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

Because of incapacity to pay the teachers salaries regularly.

Mr. Speaker :—The cut motions moved.

Sri B Ratnasabhapathy :—I beg to move :

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

To criticise the Government for not introducing the Telugu language in Universities.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

To criticis the Government for its failure to give adequate financial assistance to the Osmania University and Andhra University.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs 100

To criticise the Government for not evolving a system of education and curriculam suitable to our conditions.

Cancelled.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

To criticise the Government for its failure to assure employment to those who get qualified in the Engineering, Medical and Technological colleges.

Mr. Speaker :—Cut motions moved.

Sri T. Purushotham Rao :—I beg to move :

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs 100

వేలాది ఉపాధ్యాయులకు జీతములు సకాలంలో యివ్వనందుకుగాను ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

Mr. Speaker :—Cut motion moved.

Sri K. Govinda Rao :—I beg to move :

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

For not implementing the Kothari Commission Report with respect to the pay scales of teachers.

Mr Speaker :—Cut motion moved.

Sri P. Seshavataram :—I beg to move :

To reduce the allotment of Rs. 34,23 94,000 for Education by Rs. 100

ఉపాధ్యాయులకు ప్రతినెల జీతములు అందజేయక పోవుటచే నిరసనగా

Mr. Speaker :—Cut motion moved.

Sri G. Siviah : –I beg to move :

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

For not providing necessary funds to complete the main building and science building of the Zilla Parishad Higher Secondary School at Puttur in Chittoor Dist.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

As the Government closed the admissions into Teachers training school at Karvetinagaram in Chittoor district.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

For not providing necessary funds for the Zilla Parishad High School buildings at Nagolapuram, Venglattur, Nivdra, Ponnur and Zambada in Pechatur Samithi area in Chittoor district.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

For not providing the budget for the (construction of buildings) scientific equipment and furniture for the Z. P. High Schools at Puttur, Karvetinagaram. Kottirapalli, Veduru Kuppam, Kottapalli, Kuppambadur, K. Venkatapuram, Vadamalapet, Taduku, Sorakayalapalem, Narayanavaram, Vepagvuta, Nagari and Ekamtrakuppam in Puttur Taluk, Chittoor district.

Mr. Speaker :—Cut Motions moved.

Sri P. Venkatesan :—I beg to move :

To reduce the allotment of Rs 34,23,94,000 for Education by Rs. 100

To criticise the Government that no allotments were made for construction of Girls' High School building, in Dharmavaram, Anantapur district.

Mr. Speaker :—Cut motion moved.

Sri C. V. K. Rao : I beg to move :

To reduce the allotment of Rs. 34.23,94,000 for Education by Rs. 100

To criticise the policy of the Government in frequent changes in education system putting the teachers and pupils into choas.

To reducc the allotment of Rs. 34,23 94,00 for Education by Rs. 100

Demand the Government to provide employment to all the waived and qualified secondary grade teachers in the State.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

For the failure of the Government in not taking action against the Principal of Kakinada Govt. Polytechnic for boys for public complaints of factional activities in efficient administration abuse of power,lack of integrity and moral standards.

To reduce the allotment of Ks. 34,23,94,000 for Education by Rs. 100

For instituting post-graduate courses in Kakinada colleges.

Mr. Speaker :—Cut motions moved.

Sri K. Eswara Reddy :—I beg to move :

To reduce the allotment of Rs 34,23,94,000 for Education by Rs. 100

కాలేజీలలో విద్యా విధానం ప్రాంతీయ భాషలో యింకనూ ప్రవేశ పెట్టనందులకు నిరసనగా:—

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లోను నిర్బంధముగా హిందీ నేర్చుకోవాలనే పద్ధతికి వ్యతిరేకముగా :—

Mr. Speaker :—Cut motions moved.

Sri B. Niranjana Rao :—I beg to move :-

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

మచిలీపట్నంలో బి. యి. డి., కాలేజీతో కలిసి నాలుగు కాలేజీలు వున్నప్పటికి పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సు ప్రారంభించుటకు యత్నించనందుకు గాను ప్రభుత్వమును విమర్శించుటకుగాను :—

Mr. Speaker :—Cut motion moved

Sri Vavilala Gopalakrishnayya ;—I beg to move :

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

To criticise the Government for not supplying text books in time and to allow private publishers who are getting abnormal profits.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

To criticise the Government for creating Educated unemployment and multiplying unemployment without any education and employment assessments.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

To criticise the Governmrnt for not introducing Telugu as the media of instructions in all the institutions upto Doctorate Degree course in Elementary, High School and Colleges and University in Andhra Pradesh.

Mr. Speaker :—Cut motions moved.

Sri S. Venkata Rao :—I beg to move :

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

For not granting U. G. C. scales to Lecturers appointed from 1966.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

For not supplying adequate text books to students in time.

Mr. Speaker :—Cut motions moved.

Sri C. Vengaiah :—I beg to move :

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

For not providing employment to all qualified persons and for not constructing pucca buildings for Girls High Schools in the States.

Mr. Speaker :—Cut motions moved.

Sri R. Mahananda :—I beg to move.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

Govt. did not provide adequate funds to the Local Library Authorities to open Branch Libraries and to give financial assistance to private Libraries.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

Government did not provide sufficient funds to Grant Merit Scholarships and Scholarships to economically backward boys and girls.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 103

Government failed to provide ample funds to the Samithis to open and run upper primary schools in all the needy centres and failed to provide adequate funds to the Zilla Parishads to up-grade the prevent middle Schools and to provide necessary equipment of Science articles, Maps and furniture to all the existing Secondary Schools.

Mr. Speaker :—Cut motions moved.

Sri N. Ramulu :—I beg to move :

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

To criticise the Government for running the schools without teachers in some classes.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

To criticise the Government to fail to supply mid-day meal in the school.

To reduce the allotment of Rs. 34,23,94,000 for Education by Rs. 100

To criticise the Government for not providing laboratories in all High Schools.

Mr. Speaker :—Cut motions moved.

The House then adjourned till Half-past-Eight of the Clock on Wednesday the 20th March, 1968.

# APPENDIX

## SPEECH

ON

## THE DEMANDS FOR GRANTS FOR EDUCATION 1968-69

DEMAND NO. XVII-EDUCATION MINISTER'S SPEECH WHILE MOVING DEMAND NO. XVII (EDUCATION) IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY 1968-69.

Mr. Speaker, Sir,

I rise to present the budget demand under Education for the year 1968-69.

The total demand for Education is Rs. 34,23,94,000 which includes a sum of Rs. 2, 5,66,000 for the Fourth Plan Schemes. This amount covers the requirements of General Education, Public Libraries, Technical Education and Director, N.C C.

### ADMINISTRATION

The offices of Director of Higher Education, and Director of Public Instruction have been merged, abolishing the post of Director of Public Instruction, in I.A S. cadre and the post of Director of Higher Education has been converted into Director of Public Instruction of the combined Directorate with effect from 5-10-1967.

### GENERAL EDUCATION

The plan outlay has been drasitically cut down due to low ceiling. The new schemes aimed at qualitative improvement could not be included in the plan programme for the year 1968-69. How ever the schemes which have been already put on ground in the preceding year have been adjusted within the plan outlay by reducing the provisions in order to conform to the ceiling. A provision of Rs. 30,30,89,80) has been provided under non-plan Budget for 1968-69. Due to economy measures 100 training sections were abolished during the year 1967-6ˣ and 4: posts of Gazetted Head-masters were downgraded to non-Gazetted posts. As such the increase in the provision for 1968-69 compared to the year 1967-68 is low.

The State Government is implementing the Fourth Plan U.G.C. scales of pay in all affiliated colleges for General Education and teacher-training and Oriental Colleges with effect from 1-4-1'66. Arrears due in respect of 1966-67 amounting to Rs. 46 96 lakhs are being paid before the end of the financial year 1967-68 and arrears in respect of 1967-68 amounting to Rs. 58.36 lakhs will be paid early in the financial year 1 68-69.

### SECTORWISE FEATURES OF 1967-68 IN GENERAL EDUCATION

1. Elementary Education.—As a matter of policy trained Graduate Headmasters, Secondary Grade Teachers, Language Pandits

and other Specialist Teachers have to be provided to the schools having classes VI and VII. In view of the financial stringency the scheme has been implemented in a phased manner. An additional enrolment of 50,000 pupils is anticipated in classes I to V and 40,000 in classes VI to VII.

2. Secondary Education:—Only the following two new schemes have been taken up during the year 1967-68.

1. Maintenance of staff employed in additional sections opened in incomplete high schools during 1967-68 at a cost of Rs. 14.19 lakhs.
2. Admitting such of the middle schools to aid during 1967-68 which were upgraded into high schools in 1965-66. This scheme involves a financial commitment of Rs. 13.80 lakhs.

Under the scheme No. 1 cited above additional sections have been opened in 83 Government Secondary Schools and 143 teachers have been appointed. Similarly the number of teachers appointed in Local Body and Aided Schools was 559 and 66 respectively in addition to the appointment of ministerial staff.

Under the scheme second cited, 525 teachers in Local Body schools and 57 teachers in Aided schools were maintained in addition to certain clerical staff and menials.

### UNIVERSITY EDUCATION

1. Establishment of New University Centers:—Three Post-Graduate centres at (i) Guntur, (ii) Anantapur and (iii) Warangal have been started with the Post-Graduate courses during this year itself. Provision of Rs. 1.00 lakh was made in the plan budget towards this scheme. Subsequently this has been raised to Rs. 10.00 lakhs to be met by reappropriation.

2. Additional Enrolment and Expansion facilities:—During the current year nine (5 Day and 4 Evening) Colleges for General Education under aided management, two Day and three Evening Colleges under Government management have been permitted to be opened. Two Colleges under Oriental Education have also been permitted to be opened during the year.

Besides these next higher classes have also been started in colleges that were established in the year 1966-67 and a few new courses have also been started in some of the existings for General Education.

### PLAN PROGRAMMES FOR 1968-69

Elementary Education:—A provision of Rs. 49.60 lakhs has been made for the maintenance of continuing schemes.

Secondary Education:—An amount of Rs 106.85 lakhs (including Rs. 8.37 lakhs under Capital outlay) has been provided in the plan budget for the year 1968-69 for the maintence of the continuing schemes. As announced already by the Chief Minister in the House, education for boys also would be made free at the High School stage, with effect from 1968-69.

University Education :—For the maintenance of continuing schemes provision of Rs. 75.93 lakhs (including Rs. 31 03 lakhs under Capital account) has been made in the budget for the year 1968-69.

Teachers' Training :—The provision made for the continuing schemes in the next year's programme is Rs. 21.38 lakhs (including Rs. 7.29 lakhs under Capital account).

Social Education :—A provision of Rs. 1 91 lakhs has been made for the following two continuing schemes.

| | | |
|---|---|---|
| 1. | Maintenance of Adult Literacy Centres sanctioned in 1966-67 .. .. | 1.52 |
| 2. | Production of books, reading material and literature for neoliterates .. .. | 0.39 |

Other Pragrammes :—Maintenance of Educational Survey Unit (Rs. 0 25 lakh) strengthening of Statistical Unit (Rs 0 27 lakh) and development of Modern Indian Languages (Rs. 1.75 lakhs) are the continuing schemes under this Head of Account. The Survey Unit at present is engaged in preparing the District Development Plans.

The following two new schemes are proposed to be implemented during the year 1968-69 :—

1. A token provision of Rs. 0.50 lakh is made as matching fund towards the UNICEF Programme for improvement of Science Education.
2. A provision of Rs. 0 06 lakh has been made towards meeting the expenditure on vocabulary Committee

## TECHNICAL EDUCATION

The year 1967-68 is mainly confined to consolidation of the institutions already started during the earlier plans and in the year 1966-67. The accent was more on providing the deficit equipment, staff and buildings for the existing institutions. No expansion programme was taken up and no new institutions were started. The outlay for the year 1967-68 was originally fixed at Rs. 53.25 lakhs and was reduced at the end of the year to Rs. 47.92 lakhs.

The annual intake at Degree and Deploma levels as at the end of 1966-67, viz., 1855 and 3743 respectively was maintained. The annual intake in the Junior Technical Schools was however limited to 360.

The total outlay of the Fourth Plan for Technical Education has been fixed at Rs. 4 25 crores. The outlay for the year 1968-69 is fixed at Rs. 45.00 lakhs tentatively Provision has been made in this outlay for committed expenditure of all the continuing schemes of the Fourth Plan as also for completion of development of the institutions spilled over from the earlier plans. About 50 of this outlay is earmarked for essential buildings for these institutions and for providing deficit equipment. Besides, provision was made for the development of the Nagarjunasagar Engineering College at Hyderabad started in 1965–66. A few schemes for improvement of standards like practical training of technical teachers and intensive practical

training for students are also included. No other expansion programme is contemplated Provision is, however, made for starting the new Government Polytechnic for Women at Guntur, which could not be actually opened in 1967-68 for want of Buildings.

Though the working group on Technical Education which met at New Delhi on 30-11-1967 recommended an outlay of Rs. 55.25 lakhs for 1968-69 this amount could not be provided due to the limited resources position

Due to the above reason and also the present unsatisfactory employment position of engineers, no expansion of physical facilities is contemplated in the year 1968-69.

### PUBLIC LIBRARIES

The provision for the Department under non-plan for 1968-69 is Rs. 23,50,700 out of which Rs. 13.00 lakhs is towards the charges on account of Andhra Pradesh Public Libraries Act, 1960. A sum of Rs. 1.71 lakhs is provided for the payment of special grants to 9 Local Library Authorities in Telangana area for the purchase of books, equipment and for the maintenance of existing libraries A sum of Rs. 1.80 lakhs is set apart for the payment of grants in-aid to the aided libraries and the rest for the maintenance and improve ment of Government Libraries.

The plan outlay for the year 1968-69 is Rs 3 00 lakhs which is just sufficient for the continuance of schemes already commenced, such as construction of buildings for District Central Libraries, Maintenance of the Branch Libraries opened during the previous years of the plans, etc. As soon as the finances of the State improve, the various schemes incorporated and approved in Fourth Plan, with an outlay of Rs. 70.00 lakhs will be taken up for implementation.

*Progress made during 1967-68* :— Schedules for classifying books in the Urdu language under Dewey Decimal system were prepared by the Department, similar to the classification schedules prepared for classification of books in Telugu. This ensures not only uniformity in classification but also the latest addition to book stock being made available to the public with the least delay. During the year, about 1,60,000 books were classified. To give a further fillip to the develpoment of reading habit, the system of "Home Delivery of Books" was introduced in Krishna, Cuddapah, Karimnagar and Chittoor Districts to be eventually extended to other districts when finances permit. "Ticket Method" of issue of books was introduced in more number of Branch Libraries. "Open Access" system was extended to other Branch Libraries and some more aided libraries, where the closed system was still in vogue. The inter-library loan system has now been put on an even keel and has become very popular, more so in the present economic difficulty, rendering increase in the provision for purchase of new books difficult.

Despite the unfavourable budgetory position, the number of libraries increased from 2,750 at the end of March, 1966 to 3,565 at the end of March, 1967 which figures include the libraries declared eligible for aid under rule 10 (1) of the Andhra Pradesh Public Libraries Rules 1961. Apart from this there are about 3,000 unaided libraries in the State.

The book stock in all the Public Libraries in the State was 2,232,900 at the end of March, 1967 as against 2,196,000 at the end of March, 1966. The average number of readers per day was about 1 9,200 the number of books consulted in the premises per day was 149,900 and the average number of books lent for home reading per day was 117,800 The corresponding figures for the previous years were 110,000, 127,000 and 115,000 respectively.

Under the pilot project launched during 1965-56, for the expansion of Library facilities in rural areas, a special grant of Rs. 48,100 was sanctioned to the Local Library Authorities, Hyderabad District, Cuddapah, etc., for the improvement of the Branch Libraries opened during the previous years under the scheme. Besides a special grant of Rs 1.71 lakhs was sanctioned to the Local Library Authorities in Telangana area for the purchase of books, equipment, etc., and for the maintenance of existing libraries.

At present 82 diploma holders and 304 certificate holders are working in the Public Libraries under the control of the Government and the Local Library Authorities in the State.

Government have recently sanctioned the establishmet of an Oriental Manuscripts Library, under the control of the Department of Archives, with the larger number of manuscripts available in the Manuscripts section of the State Central Library and those transferred from Madras now under the custody o Venkateswara University, Tirupati.

### National Cadet Corps

A provision of Rs. 4,75,000 and Rs 46,58,600 has been made in plan and non-plan budget estimates for 1968-69.

Compulsory training has been reduced from 3 years to 2 years. This resulted in fall of cadet strength. In spite of this all efforts have been made to enrol all eligible students to N, C C. and the enrolment figure is 105,939 as against the target of 108,387.

The N. C. C. activities during the year have been very satisfactory in spite of the various difficulties experienced due to cut in budgetory expenses and student strikes.

### Physical Education

The XIII National Championship of the Schools Games Federation of India (Winter Meet) was conducted at Hyderabad in the Lal Bahadur Stadium in the 1st week of February, 1968 The Scheme of National Physical Efficiency Drive was conducted in about 500 Testing

Centres throughout the State this year on a vigorous and large scale in the last week of January, 1968.

CULTURAL AFFAIRS

. The Government have sanctioned grants to a tune of Rupees 1,80,000 during 1967-68 to private institutions and individuals, etc., towards the cultural activities, publication of books, for conducting centenary celebrations to great men, to poor students for undergoing training in Music, Dance, etc., and to reputed sportsmen who are in indigent circumstances, etc. Grants are also sanctioned towards Inter-State Exchange of Cultural Troupes.

FINANCIAL ASSISTANCE TO MEN OF LETTERS AND ART

An amount of Rs. 1,34,000 was sanctioned as financial assis. tance to men of Letters and Arts who are in indigent circumstances during the year 1967-68.

CLASSICAL LANGUAGFS DEVELOPMENT COMMITTEE

The Committee constituted with late Dr B. Ramakrishna Rao as Chairman to suggest ways and means for the development of the three classical languages, i. e , Sans' rit, Arabic and Parsian in the State has submitted its report during October 1967. The report is under examination of Government.

TRANSLATION INTO TELUGU FROM OTHER INDIAN LANGUACES

Under this scheme a Special Committee with Sri P. V. Narasimha Rao, Minister for Health, as Chairman was constituted. The 1st, 2nd and 3rd prizee competitions were conducted.

AKADEMIES

The following Akademies and the Revindra Bharathi were sanctioned annual grants during 1967-68 to meet the expenditure connected with the day to day administration.

1. A. P. Sahitya Akademi.
2. A. P. Sangeeta Nataka Akadem .
3. A. P. Lalit Kal Akademi.
4. A. P. Akademi of Science.
5. Ravindra Bharathi.

The Department has also sanctioned grants under 71 Misc. as grants-in-aid to Charitable Institutions, Social Organisations, etc.

All the above schemes under Cultural Affairs will continue during 1968—69 also.

## BAL BHAVAN

A provision of Rs. 1,56,665 has been provided for the working of Bal Bhavan.

The following new features were introduced during 1967-68 :—

1 *School Visits* :—Local schools can make appointment with the office Bal Bhavan for a scheduled casual visit to the institution. A school visit includes work in Art, Dance, Music Studios, Science Club, Library and Literary sections and Play field.

2 Besides children between 5 and 15 years enrolling as individual members, schools that do not have facilities or resources for extra curricular activities to break up the monotony of the same surroundings can enrol the School as member school of Bal Bhavan to take up programmes offered by this centre.

3. Consulation and guidance for establishing extra curricular activities.

4. The member school can depute their staff to work as apprentices in sections so as to gain experience in establishing such activities in their respective schools.

### ACTIVITIES AND PROGRAMMES CONDUCTED DURING 1967-68

Besides library section, It conducted inter-school literary activities and weekly activities for members in Telugu, English and Urdu languages. Under literary activities story telling, recitation, general knowledge quiz, geography project, advertisement guess, Book titles' observation and memory test, intelligence games, preparation of scrap books, dealing with dance, children and dolls and stamp collection have been undertaken.

Scientific experiments are explained to the students and models are prepared under the guidance of the teachers.

Basic area Electricity and Electronics with practicals, soldering and rigging up of simple transistor circles are taught under electronics n English, Hindi and Telugu. The other schemes contempleted during 1965-67, viz., Photography, Clay modelling, Painting and College work, Music, Dance, Sitar and Tabla, Toy making, Dramatics Carpentry, Aquarium and Audiovisual club have also made headway during 1967-68.

All the above activities will continue during 1968-69 also.

JAI HIND

అనుబంధం

## డిమాండు నెం. XVII – ఆంధ్ర ప్రదేశ శాసనసభలో XVII నెం విద్యాశాఖ డిమాండును ప్రతిపాదిస్తూ విద్యామంత్రి చేసిన ప్రసంగం.

సభాపతి మహాశయా!

విద్యాశాఖ క్రింద 1968-69 సంవత్సరానికి బడ్జెటు డిమాండును సమర్పిస్తున్నాను.

విద్యాశాఖకు సంబంధించిన మొత్తం డిమాండు రు. 34,28,94,000 లు. ఈ మొత్తంలో నాల్గవ ప్రణాళికా పథకాల కోసం రు 2,55,66,000 లు చేరి ఉన్నాయి. సాధారణ విద్య, పౌర గ్రంథాలయాలు, సాంకేతిక విద్య, ఎన్. సి. సి.—వీటికి సంబంధించి అయ్యే వ్యయం దీనిక్రిందికి వస్తుంది.

పరిపాలన :—5-10-67 నుండి ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయం, విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయం విలీనం చేయబడ్డాయి. ఐ.ఏ.ఎస్. కేడరులోని విద్యాశాఖ డైరెక్టరు పదవి రద్దు చేయబడింది. ఆ తేదీ లగాయతు ఉన్నతవిద్యాశాఖ డైరెక్టరు పదవి విద్యాశాఖ డైరెక్టరు పదవిగా మార్చబడింది. వీరిక్రింద విద్యాశాఖ ఉమ్మడి డైరెక్టరేటు పనిచేస్తుంది.

సాధారణవిద్య :—ప్రణాళికా వినియోగం ఎక్కువగా తగ్గించబడింది. ప్రణాళికా గరిష్ఠ పరిమితి తక్కువగా నిర్ణయించడమే ఇందుకు కారణం. అందుచేత విద్యాప్రమాణాలను పెంపొందింప జేయడానికి ఉద్దేశించిన క్రొత్త పథకాలను 1968-69 సంవత్సరపు ప్రణాళికా కార్యక్రమంలో చేర్చడానికి వీలు కాలేదు. అయినప్పటికీ, గరిష్ఠ పరిమితికి అనుగుణంగా కేటాయింపులను తగ్గించడం ద్వారా క్రిందటి సంవత్సరం ప్రారంభించిన పథకాలకు ఈ ప్రణాళికా వినియోగంలోనే సర్దుబాటు చేయడం జరిగింది. 1968-69 సంవత్సరానికి ప్రణాళికేతర బడ్జెటు క్రింద రు. 20,30,89,800 లు కేటాయింపు చేయబడింది. అయితే పొదుపు చర్యల దృష్ట్యా 1967-68 లో 100 శిక్షణ విభాగాలు రద్దు చేయబడ్డాయి. 48 గెజిటెడ ప్రధానోపాధ్యాయుల పదవుల స్థాయి నాన్-గెజిటెడ్ పదవులస్థాయికి తగ్గించబడింది. ఆ విధంగా 1967-68 సంవత్సరంతో పోల్చిచూస్తే 1968-69 సంవత్సరపు కేటాయింపులో ఏర్పడిన పెరుగుదల తక్కువగా ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం 1-4-1966 లగాయతు సాధారణ విద్యకు చెందిన అన్ని అనుబంధ కళాశాలలలోను, ఉపాధ్యాయ శిక్షణ, ప్రాచ్యవిద్యా కళాశాలలలోను విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం వారి నాలుగవ ప్రణాళికా వేతనపు స్కేళ్లను

అమలుపరుస్తున్నది. 1966-67 కు సంబంధించిన రు. 46.96 లక్షల బకాయిలు 1967-68 ఆర్థిక సంవత్సరాంతంలోగా చెల్లించబడుతున్నాయి. 1967-68 కి సంబంధించిన రు. 65.36 లక్షల బకాయిలు 1968-69 ఆర్థిక సంవత్సరారంభంలో చెల్లించబడతాయి.

సాధారణవిద్యకు సంబంధించి 1967-68 సంవత్సరంలో ఆయా విద్యారంగాల విశేషాలు :

1. ఎలిమెంటరీ విద్య :—6, 7 తరగతులు గల పాఠశాలలకు శిక్షణ పొందిన గ్రాడ్యుయేటు ప్రధానోపాధ్యాయులను, సెకండరీగ్రేడు ఉపాధ్యాయులను, భాషా పండితులను, ప్రత్యేక నైపుణ్యం పొందిన ఇతర ఉపాధ్యాయులను నియమించడం విధానబద్ధమై వున్నది. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండడంచేత ఈ పథకం దశలవారీగా అమలుపరచబడింది 1 నుండి 5 తరగతులలో 50,000 మంది విద్యార్థులు, 6 నుండి 7 తరగతులలో 40,000 మంది విద్యార్థులు అదనంగా చేరగలరని ఆశించబడుతున్నది.

2. సెకండరీ విద్య

1967-68 లో ఈ క్రింది రెండు క్రొత్త పథకాలు మాత్రమే చేపట్టబడ్డాయి:-

1. రు. 14.19 లక్షల ఖర్చుతో 1967-68 లో అసంపూర్ణ ఉన్నత పాఠశాలలందు ప్రారంభించిన అదనపు విభాగాలకు నియమింపబడిన సిబ్బంది యొక్క నిర్వహణ.

2. 1965-66 లో ఉన్నత పాఠశాలల స్థాయికి పెంచబడిన మాధ్యమిక పాఠశాలలకు 1967-68 లో సహాయం అందజేయడం ఈ పథకానికి రు 13.60 లక్షలు ఖర్చవుతుంది.

పై తెలిపిన 1వ పథకం క్రింద, 83 ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో అదనపు విభాగాలు ప్రారంభించబడినాయి. 128 మంది ఉపాధ్యాయులు నియమితులైనారు. అదే విధంగా, స్థానిక సంస్థల పాఠశాలలో 559 మంది. ఎయిడెడు పాఠశాలలలో 66 మంది ఉపాధ్యాయులు నియమించబడ్డారు. అంతేకాక మినిస్టీరియలు సిబ్బంది కూడ నియమించబడ్డారు.

పై తెలిపిన రెండో పథకం క్రింద, స్థానిక సంస్థల పాఠశాలలలో 525 మంది ఉపాధ్యాయులను, ఎయిడెడు పాఠశాలలో 57 మంది ఉపాధ్యాయులను నిర్వహించడం జరిగింది. వీరు గుమాస్తా సిబ్బందికి, నౌకర్లకు అదనంగా వుంటారు.

3. విశ్వవిద్యాలయ విద్య

(1) క్రొత్త విశ్వవిద్యాలయ కేంద్రాల ఏర్పాటు.—1. గుంటూరు, 2. అనంతపురం, 3. వరంగల్లులలో మూడు పోస్టు గ్రాడ్యుయేటు కేంద్రాలు పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులతో ఈ సంవత్సరమే ప్రారంభించబడ్డాయి. ఈ పథకం కోసం ప్రణాళికా బడ్జెటులో రు. 1.00 లక్ష కేటాయించ

బడింది. దరిమిలా ఈ మొత్తం రు. 10.00 లక్షలకు పెంచబడింది. ఇది పునర్వినియోగం ద్వారా భరించబడుతుంది.

(2) అదనపు ప్రవేశం, విస్తరణ అవకాశాలు.—ఈ సంవత్సరం, ఎయిడెడ్ యాజమాన్యం క్రింద తొమ్మిది సాధారణ విద్యాకళాశాలలు, (5 పగటి కళాశాలలు, 4 సాయం కళాశాలలు,) ప్రభుత్వ యాజమాన్యం క్రింద రెండు పగటి కళాశాలలు, మూడు సాయం కళాశాలలు ప్రారంభించడానికి అనుమతించబడింది. ఈ సంవత్సరం రెండు ప్రాచ్యవిద్యా కళాశాలలను ప్రారంభించడానికి కూడ అనుమతి ఈయబడింది.

అంతేకాక, 1966—67 లో ప్రారంభించిన కళాశాలలో ఆపై ఉన్నత తరగతులు సయితం ప్రారంభించబడినాయి. ప్రస్తుతమున్న కొన్ని సాధారణ విద్యా కళాశాలలో కొన్ని క్రొత్త కోర్సులు కూడ ప్రారంభించబడినాయి.

1968—69 ప్రణాళికా కార్యక్రమాలు

ఎలిమెంటరీ విద్య.—కొనసాగుతున్న పథకాల నిర్వహణకోసం రు. 49.60 లక్షలు సమకూర్చబడింది.

సెకండరీ విద్య.—కొనసాగుతున్న పథకాల నిర్వహణ కోసం 1968—69 సంవత్సరపు ప్రణాళికా బడ్జెట్‌లో రు. 106.85 లక్షలు (పెట్టుబడి వినియోగం క్రింద రూ. 8.37 లక్షలతో సహా) సమకూర్చబడింది. ముఖ్యమంత్రిగారు ఇదివరకే సభలో ప్రకటించిన విధంగా 1968—69 లగాయతు ఉన్నత పాఠశాల దశలో బాలురకు కూడా విద్యాబోధన ఉచితంగా జరుగగలదు.

విశ్వ విద్యాలయ విద్య:—కొనసాగుతున్న పథకాల నిర్వహణకోసం 1968—69 సంవత్సరపు బడ్జెట్టులో రూ. 75.93 లక్షలు (పెట్టుబడి వినియోగం క్రింద రు. 31.03 లక్షలతో సహా) కేటాయించబడింది.

ఉపాధ్యాయ శిక్షణ :—కొనసాగుతున్న పథకాల కోసం వచ్చే సంవత్సరపు కార్యక్రమంలో రూ. 21.38 లక్షలు (పెట్టుబడి వినియోగం క్రింద రు.7.29 లక్షలతో సహా) కేటాయించబడింది.

సాంఘిక విద్య :—కొనసాగుతున్న ఈ క్రింది రెండు పథకాల కోసం రు. 1.91 లక్షల మొత్తం సమకూర్చబడింది .—

1. 1966—67 లో మంజూరుచేయబడిన వయోజన విద్యా కేంద్రాలను నిర్వహించడం. ... రు.1.52 లక్షలు
2. క్రొత్తగా విద్యాభ్యాసం చేసేవారికి పుస్తకాలు పఠనసామాగ్రి సాహిత్యం అందజేయడం ... రు.0.39 లక్షలు

ఇతర కార్యక్రమాలు :—ఈ శాఖ పద్దుక్రింద కొనసాగుతున్న పథకాలు—విద్యావిషయక సర్వేయూనిటును నిర్వహించడం (రు. 0.25 లక్షలు), గణాంక విభాగాన్ని పటిష్టం చేయడం (రు. 0.27 లక్షలు), ఆధునిక భారతీయ భాషలను

అభివృద్ధిచేయడం (రు. 1.75 లక్షలు) సర్వేయూనిటు ప్రస్తుతం జిల్లా అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయడంలో నిమగ్నమై ఉన్నవి.

1968-69 లో ఈ క్రింది రెండు క్రొత్త పథకాలను అమలు పరచడానికి సంకల్పించబడింది :—

1. వైజ్ఞానిక విద్యాభివృద్ధి కోసం 'యూనిసెఫ్' కార్యక్రమానికి మ్యాచింగు నిధిగా రు. 0.50 లక్షల నామ మాత్రపు కేటాయింపు చేయబడింది.

2. పదజాలాన్ని రూపొందించే సంఘం ఖర్చు భరించడంకోసం రు. 0 06 లక్షలు సమకూర్చబడింది.

## సాంకేతిక విద్య

వెనుకటి ప్రణాళికలలోను, 1966-67 సంవత్సరంలోను ప్రారంభించిన సంస్థలను పటిష్టటం చేయడానికే 19.7-68 సంవత్సరపు కార్యక్రమం ఉద్దేశించబడింది. ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థలకు కొరతగా వున్న సరంజామా, సిబ్బంది, భవనాలను సమకూర్చే విషయానికి ఎక్కువ ప్రాధాన్యం ఈయబడింది. ఏ విస్తరణ కార్యక్రమంగాని చేపట్టడంలేదు. క్రొత్త సంస్థ లేవీ ప్రారంభించబడలేదు. 1967-68 వంవత్సరానికి ప్రథమంలో నిర్ణయించిన వినియోగం రు. 53.25 లక్షలు కాగా సంవత్సరం ఆఖరున ఇది రు. 47.92 లక్షలకు తగ్గించబడింది.

1966-67 సంవత్సరాంతానికి డిగ్రీస్థాయిలో 1855 మంది. డిప్లొమా స్థాయిలో 3,743 మంది చేర్చుకోబడినారు. సాలీనా చేర్చుకొనే ఈ విద్యార్థుల సంఖ్యల స్థాయి కొనసాగించబడింది. అయితే జూనియర్ సాంకేతిక పాఠశాలలలో ఏటా చేర్చుకోబడే వారిసంఖ్య 360 కి పరిమితం చేయబడింది.

సాంకేతిక విద్యకోసం నాల్గవ ప్రణాళిక మొత్తం వినియోగం రు.4.25 కోట్లుగా నిర్ణయించ బడింది. 1968-69 సంవత్సరానికి తాత్కాలికంగా నిర్ణయించిన వినియోగం రు. 45,00 లక్షలు. నాల్గవ ప్రణాళికలో కొనసాగుతున్న పథకాలన్నింటిపై నిర్ణయించిన ఖర్చుకు. వెనుకటి ప్రణాళికలలో పూర్తికాని సంస్థల అభివృద్ధి పనిని కూడ పూర్తిచేయడానికిగాను ఈ వినియోగంలో కేటాయింపు చేయబడింది. ఈ సంస్థలకు అవశ్యకమైన భవనాలకు కొరతగా ఉన్న సరంజామా అందజేయడానికి గాను ఈ వినియోగంలో సుమారు 50 శాతం ప్రత్యేకించబడింది. అంతేగాక 1965-66లో ప్రారంభించిన హైదరాబాదులోని నాగార్జునసాగరు ఇంజనీరింగు కళాశాల అభివృద్ధికి కూడ కేటాయింపు చేయబడింది సాంకేతిక ఉపాధ్యాయులకు ప్రయోగాత్మక శిక్షణ, విద్యార్థులకు తీవ్రమైన ప్రయోగాత్మక శిక్షణ మున్నగు విద్యా ప్రమాణాలను పెంపొందించే కొన్ని పథకాలు సయితం ఇందులో చేర్చబడ్డాయి. మరే యితర విస్తరణ కార్యక్రమంగాని తలపెట్టబడలేదు. అయితే గుంటూరులో క్రొత్తగా ప్రభుత్వ స్త్రీల పాలిటెక్నిక్‌ను ప్రారంభించడంకోసం కేటాయింపు చేయబడింది. భవనాల కొరత కారణంగా దీనిని 1967-68 లో ప్రారంభించడానికి సాధ్యం కాలేదు.

30-11-1967 వ తేదీన క్రొత్త ఢిల్లీలో సమావేశమైనట్టి సాంకేతిక విద్యకు సంబంధించిన నిర్వహణ బృందం 1968-69 సంవత్సరానికి రు 55.55 లక్షల వినియోగాన్ని సిఫార్సు చేసినప్పటికీ ఆదాయవనరులు పరిమితంగా వున్నందువల్ల ఈ మొత్తాన్ని సమకూర్చడానికి సాధ్యంకాలేదు.

పై కారణం దృష్ట్యానూ ఇంజనీర్లకు సంబంధించి ప్రస్తుతం అసంతృప్తికర మైన ఉద్యోగ పరిస్థితి ఏర్పడినందువల్లనూ 1968-69 లో ఎట్టి భౌతిక సదుపాయా లను విస్తరింపచేయడానికిగాని సంకల్పించబడలేదు.

## పౌర గ్రంథాలయాలు

1968-69 కి ప్రణాళికేతర పథకాలక్రింద శాఖకు సమకూర్చిన మొత్తం రు. 23,50,700 లు కాగా ఇందులో రు 13.00 లక్షలు 1960, ఆంధ్రప్రదేశ పౌర గ్రంథాలయాల చట్టంక్రింద అయ్యే ఖర్చులకు వినియోగించబడుతుంది. పుస్తకాలు, సరంజామా కొనుగోలుకు, ప్రస్తుతం ఉన్న గ్రంథాలయాల నిర్వహ ణకు గాను, తెలంగాణా ప్రాంతంలోని 9 స్థానిక గ్రంథాలయాధికార వర్గాలకు ప్రత్యేక గ్రాంట్లు చెల్లించడంకోసం రు. 1.71 లక్షల మొత్తం సమకూర్చబడింది. ఎయిడెడ్ గ్రంథాలయాలకు సహాయక గ్రాంటును చెల్లించడంకోసం రు. 1.80 లక్షలు ప్రత్యేకించబడింది. మిగతా మొత్తం ప్రభుత్వ గ్రంథాలయాల నిర్వహణ, అభివృద్ధికోసం వినియోగించబడుతుంది.

1968-69 సంవత్సరానికి ప్రణాళికా వినియోగం రు. 3.00 లక్షలు. జిల్లా కేంద్ర గ్రంథాలయాలకోసం భవనాల నిర్మాణం, గత ప్రణాళికలకాలంలో ప్రారంభించిన బ్రాంచి గ్రంథాలయాల నిర్వహణ, మొదలైనటువంటి లోగడ ప్రారంభించబడి కొనసాగుతున్న పథకాలకోసం ఇది ఉంచుమించు సరిపోగలదు. రాష్ట్ర ఆర్థికపరిస్థితి మెరుగైనవెంటనే, నాల్గవ ప్రణాళికలో చేర్చబడి ఆమోదించ బడిన వివిధ పథకాలను రు. 70.00 లక్షల వినియోగంతో అమలుపరచడం జరుగు తుంది.

## 1967-68 లో జరిగిన అభివృద్ధి

తెలుగులో పుస్తకాల వర్గీకరణకోసం రూపొందించిన వర్గీకరణ అను సూచీల మాదిరిగానే "దివే దశాంశ పద్ధతి" క్రింద ఉర్దూ భాషలో కూడా పుస్తకాల వర్గీకరణ నిమిత్తం అనుసూచిలను ఈ శాఖ తయారు చేసింది. దీని ద్వారా వర్గీకరణలో సమరూపత ఉండడమేకాకుండా ఎట్టి జాప్యం జరగకుండా క్రొత్తగా చేర్చబడిన పుస్తకాలను గురించి ప్రజలకు తెలియజేయడానికి వీలవు తుంది. ఈ సంవత్సరం సుమారు 160,000 పుస్తకాలు వర్గీకరించబడ్డాయి. పుస్తకాలు చదివే అలవాటును మరింత పెంపొందింప జేసేందుకుగాను కృష్ణా, కడప, కరీంనగర్, చిత్తూరు జిల్లాలలో పుస్తకాలను ఇంటివద్ద అందజేసే పద్ధతి ప్రవేశపెట్టబడింది. ఇది నిధులు లభించినప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరింప జేయబడుతుంది.

మరికొన్ని బ్రాంచి గ్రంథాలయాల్లో టిక్కెట్టు పద్ధతిపై పుస్తకాలను ఇవ్వడం ప్రవేశపెట్టబడింది. 'క్లోజ్డు' పద్ధతి అమల్లో ఉన్న బ్రాంచి గ్రంథాలయాలకు, మరికొన్ని ఎయిడెడ్ గ్రంథాలయాలకు "ఓపెన్ యాక్సెస్" పద్ధతి విస్తరింప జేయబడింది. ఒక గ్రంథాలయంనుంచి మరొక గ్రంథాలయం పుస్తకాలు ఎరువు తీసుకొనే పద్ధతి ఇప్పుడు సక్రంగా వ్యవస్థీకరించబడింది. క్రొత్త పుస్తకాలు కొనడానికి ఎట్టి కేటాయింపుగాని చేసేందుకు వీలులేని ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితి దృష్ట్యా ఈ పద్ధతి బాగా ఆదరణపొందింది.

బడ్జెటు పరిస్థితి అనుకూలంగా లేనప్పటికీ 1966 మార్చి ఆఖరుకు ఉన్న 2.769 గ్రంథాలయాలు 1967 మార్చి ఆఖరుకు 3,565 కు పెరిగాయి. ఇందులో 1961 ఆంధ్ర ప్రదేశ పౌర గ్రంథాలయాల నియమావళి 10 (1) నియమం క్రింద సహాయం పొందడానికి అర్హమైనవిగా ప్రకటింపబడిన గ్రంథాలయాలు చేరిఉన్నాయి, ఇవి కాకుండా రాష్ట్రంలో ప్రభుత్వసహాయం పొందని గ్రంథాలయాలు దాదాపు 3,000 ఉన్నాయి.

రాష్ట్రంలోని పౌర గ్రంథాలయాలన్నింటిలోను కలిపి 1966 మార్చి అంతానికి 2,196,000 పుస్తకాలు ఉండగా 1967 మార్చి అంతానికి 22,32 900 పుస్తకాలు ఉన్నాయి. గ్రంథాలయాలకు రోజు ఒక్కంటికి వచ్చే పాఠకుల సగటు సఖ్య సుమారు 119,200. గ్రంథాలయ ఆవరణలో రోజు ఒక్కంటికి 149,900 పుస్తకాలను పఠించారు. రోజు ఒక్కంటికి సగటున 117,800 పుస్తకాలు ఇండ్లకు ఇవ్వబడ్డాయి. గతపడాది ఇందుకు సంబంధించిన అంకెలు వరుసగా 110,0C0; 127,0.0; 115,00`.

గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయ సదుపాయాలను విస్తరింపజేయడం కోసం 1965-66 లో ప్రారంభించిన పైలెటు ప్రాజెక్టు క్రింద హైదరాబాదు, కడప మున్నగు జిల్లాల స్థానిక గ్రంథాలయ అధికార వర్గాలకు, ఆ పథకం క్రింద వెనుకటి సంవత్సరాలలో ప్రారంభించిన బ్రాంచి గ్రంథాలయాల అభివృద్ధికోసం రు. 58,100 ల ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయబడింది. ఇంతే కాకుండా పుస్తకాలు, పరికరాలు వగైరా కొనడానికి ప్రస్తుతమున్న గ్రంథాలయాల నిర్వహణకుగాను తెలంగాణా ప్రాంతంలోని స్థానిక గ్రంథాలయ అధికార వర్గాలకు రు. 1.71 లక్షల ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయబడింది.

రాష్ట్రంలో ప్రభుత్వనియంత్రణ క్రింద స్థానికగ్రంథాలయ అధికార వర్గాల క్రింద ఉన్న పౌర గ్రంథాలయాలలో ప్రస్తుతం 62 మంది డిప్లొమా పొందినవారు, 304 మంది సర్టిఫికెటు పొందినవారు పనిచేస్తున్నారు.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ వ్రాత ప్రతుల విభాగంలో అధిక సంఖ్యలో లభ్యమయ్యే వ్రాత ప్రతులలోను, మద్రాసు నుండి బదిలీ చేయబడి ప్రస్తుతం తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధీనంలో ఉన్న వ్రాత ప్రతులతోను ప్రాచీన పత్రాల శాఖనియంత్రణ క్రింద ప్రాచ్య వ్రాతప్రతుల గ్రంథాలయా నొకదాన్ని స్థాపించడానికి ప్రభుత్వం ఇటీవలనే మంజూరు చేసింది,

## నేషనల్ కేడెట్ కోర్

1968–69 బడ్జెట్ అంచనాలలో ప్రణాళిక క్రింద రు. 4,75,000, ప్రణాళికేతరంగా రు. 46,53,600 కేటాయించ బడ్డాయి.

నిర్బంధ శిక్షణ మూడేళ్ళనుండి రెండేళ్ళకు తగ్గించబడింది. దీనిఫలితంగా కేడెట్ల సంఖ్య తగ్గిపోయింది. అయినప్పటికీ అర్హులైన విద్యార్థులందరిని ఎన్.సి సి. లో చేర్చుకోవాలని అన్ని విధాలా కృషి చేయబడింది 108,897. మందిని ఎన్ సి. సి. లో చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకోగా 105,999 మందిని చేర్చుకోవడం జరిగింది.

బడ్జెటు వ్యయాల్లో కోత, విద్యార్థుల సమ్మెల కారణంగా పెక్కు చిక్కులు ఎదురైనప్పటికి ఎన్. సి. సి. కార్యకలాపాలు ఈ ఏడాది చాలా సంతృప్తికరంగా ఉన్నాయి.

## వ్యాయామ విద్య :

భారత పాఠశాల క్రీడల సమాఖ్యకు చెందిన 13 వ జాతీయ ఛాంపియన్‌షిప్పు (శీతాకాలం) క్రీడోత్సవాలు హైదరాబాదు లాల్ బహదూర్ స్టేడియంలో 1968 ఫిబ్రవరి మొదటి వారంలో జరుపబడ్డాయి. శారీరక దార్ఢ్యత పెంపొందించడానికి సంబంధించిన జాతీయ కార్యక్రమ పథకం 1968 జనవరి ఆఖరు వారంలో రాష్ట్రమంతటా తీవ్రంగాను, పెద్ద ఎత్తున దాదాపు 500 ల పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడింది

## సాంస్కృతిక వ్యవహారాలు

1967–68 లో ప్రభుత్వం ప్రైవేటు సంస్థలు, వ్యక్తులు మున్నగువారికి రు. 1,80,000 ల మేరకు గ్రాంట్లు మంజూరు చేసింది. సాంస్కృతిక కార్యకలాపాలు, పుస్తకాల ప్రచురణ, మహాపురుషుల శతజయంత్యుత్సవాల నిర్వహణ; సంగీతం, నృత్యం మున్నగు వాటిలో శిక్షణ పొందే నిమిత్తం పేద విద్యార్థులకు, సిరు పేద స్థితిలో నున్న ప్రఖ్యాత క్రీడాకారులకు సహాయం మొదలైన వాటి కోసం ఈ గ్రాంట్లు ఇవ్వబడ్డాయి

మన రాష్ట్రంనుంచి సాంస్కృతిక బృందాలను ఇతర రాష్ట్రాలకు పంపడానికి ఇతర రాష్ట్రాలనుండి మనరాష్ట్రానికి ఆహ్వానించడానికి కూడా గ్రాంట్లు మంజూరు చేయబడ్డాయి.

సాహితీ వేత్తలకు, కళాకారులకు ఆర్థిక సహాయం :— పేదస్థితిలో నున్న సాహితీ వేత్తలకు కళాకారులకు ఆర్థిక సహాయం నిమిత్తం 1967–68 లో రు. 1.34,000 ల మొత్తం మంజూరు చేయబడింది.

ప్రాచీన భాషల అభివృద్ధి సంఘం :— రాష్ట్రంలో సంస్కృతం, అరబ్బీ పర్షియన్-ఈ మూడు ప్రాచీన భాషల అభివృద్ధికి సూచనలు చేయడానికి గాను స్వర్గీయ డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారి అధ్యక్షతన ఒక సంఘం ఏర్పాటు చేయబడింది. ఆ సంఘం 1967 అక్టోబరులో నివేదికను సమర్పించింది. ఆ నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

ఇతర భారతీయ భాషలనుండి తెలుగులోనికి అనువాదం :— ఈ పథకం క్రింద ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి నరసింహారావుగారి అధ్యక్షతన ప్రత్యేక సంఘం ఒకటి ఏర్పాటు చేయబడింది. మొదటి, రెండవ, మూడవ బహుమతి పోటీలు నిర్వహించబడ్డాయి.

అకాడమీలు :—ఈ క్రింది తెలిపిన అకాడమీలు, రవీంద్రభారతి తాలూకు దైనందిన పరిపాలనకు సంబంధించి అయ్యే ఖర్చుకోసం వాటికి 1967-68 లో వార్షిక గ్రాంట్లు మంజూరు చేయబడినాయి.

1. ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ.
2 ఆంధ్రప్రదేశ సంగీత నాటక అకాడమీ.
3. ఆంధ్రప్రదేశ లలితకళా అకాడమీ.
4 ఆంధ్రప్రదేశ సైన్సు అకాడమీ.
5. రవీంద్ర భారతి.

ధర్మ సంస్థలు, సాంఘికసంస్థలు మొదలైనవాటికి సహాయక గ్రాంట్లుగా "71-వివిధాలు" అనే పద్దుక్రింద ఈ శాఖ గ్రాంట్లు కూడా మంజూరు చేసింది

సాంస్కృతిక వ్యవహారాలకు సంబంధించిన పై పథకాలన్నీ 1968-69 లో కూడా కొనసాగుతాయి.

బాలభవన్ :— బాలభవన్ నిర్వహణార్థం రు 1,66 666 లు కేటాయించ బడింది.

1967-68 లో ఈ క్రింది క్రొత్త కార్యక్రమాలు ప్రవేశపెట్ట బడ్డాయి

1 బడిపిల్లలు బాలభవనాన్ని సందర్శించడం :— స్థానిక పాఠశాలల పిల్లలు బాలభవనాన్ని సందర్శించ దలచినట్లయితే ఎప్పుడు సందర్శించనున్నదీ బాలభవన్ కార్యాలయాన్ని సంప్రదించి నిర్ణయించుకోవచ్చును. ఈ సందర్శనలో కళలు, నృత్యం, సంగీతవిభాగాలు, సైన్సు క్లబ్ గ్రంథాలయ, సాహిత్య విభాగాలు ఆటస్థలం మున్నగు వాటిలో పిల్లలు పాల్గొన వచ్చును.

2. 5 సంవత్సరాలు, 15 సంవత్సరాల మధ్యవయస్సు గల పిల్లలు వ్యక్తి గత సభ్యులుగా బాలభవన్ లో చేరుతారు వీరేకాక, అటపాటలకు సంబంధించిన సౌకర్యాలు లేని పాఠశాలలు, ఎప్పుడూ ఒకే పరిసరాలలో వుండడంవల్ల ఏర్పడె విసుగుదలను పోగొట్టే నిమిత్తం ఆటపాటలకు క్రొత్త వాతావరణం కావాలని కోరుకునే పాఠశాలలు కూడా ఈ కేంద్రంలో గల కార్యక్రమాలలో పాల్గొన డానికి పాఠశాల సభ్యులుగా చేరవచ్చును.

3. ఇంకా అదనంగా ఆటపాటల కార్యక్రమాలను ఏర్పాటు చేయడంలో సలహాలు, సూచనలు ఇవ్వడం.

4. సభ్యులుగా చేరిన పాఠశాలలు ఆయా విభాగాలలో అప్రెంటీసులుగా పని చేయడానికి తమసిబ్బందిని పంపడానికి వీలున్నది. దీనివల్ల వారు తమ తమ

పాఠశాలల్లో ఇదే విధమైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి తగు అనుభవం పొందగలుగుతారు.

## 1967-68 లో నిర్వహించిన కార్యక్రమాలు

గ్రంథాలయ విభాగాన్ని నడపడమే కాకుండా బాలభవన్ సభ్యులకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో అంతర్ పాఠశాలా సాహిత్య కార్యక్రమాలు, సాప్తాహిక కార్యక్రమాలు నిర్వహించింది. సాహిత్య కార్యక్రమం క్రింద చేపట్ట బడినవి—కథలు చెప్పడం, రెసిటేషను, లోకవిజ్ఞానానికి సంబంధించిన ప్రశ్నావళి, భూగోళానికి సంబంధించిన ప్రాజెక్టు, అడ్వర్‌టైజ్మెంట్ గెస్సు, పుస్తకాల శీర్షికలు, పరిశీలన, ధారణ పరీక్ష, బుద్ధి కుశలతతో కూడిన ఆటలు, స్క్రాప్ పుస్తకాలు తయారుచేయడం, నృత్యం, పిల్లలు, ఆటబొమ్మలకు సంబంధించిన విషయాలు, స్టాంపుల సేకరణ

విద్యార్థులకు విజ్ఞానశాస్త్ర ప్రయోగాలను గురించి వివరించబడుతుంది. ఉపాధ్యాయుల సూచనల ననుసరించి నమూనాలు తయారు చేయబడతాయి.

ఎలక్ట్రానిక్స్ విభాగం క్రింద ఇంగ్లీషు, హిందీ, తెలుగు భాషలలో బేసిక్ పరియా ఎలక్ట్రిసిటీ, ఎలక్ట్రానిక్స్ గురించి బోధించబడుతుంది. సామాన్య ట్రాన్సిస్టరు సర్క్యూట్లకు సంబంధించిన ప్రయోగాలు. సోల్డరింగు, రిగ్గింగు కూడా ఈ సందర్భంగా ఏర్పాటవుతాయి. 1968-69 లో తలపెట్టిన ఇతర పథకాల విషయంలో కూడా 1967-68 లో తగు ప్రగతి సాధించబడింది. ఆ పథకాలేవంటే ఫోటోగ్రఫీ, క్లేమోడలింగ్, పెయింటింగు, కొల్లేజి వర్క్, సంగీతం, నృత్యం, సితారు, తబలా, నాటకాలు, ఆటవస్తువుల తయారీ, వద్రంగం, అక్వేరియం, దృశ్య శ్రవణాల క్లబ్బు

పై తెల్పిన కార్యక్రమాలన్నీ 1968-69 లో కూడా కొనసాగుతున్నాయి.

జై హింద్

— —